# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

తెలుగు దినపత్రిక


ASN NEWS

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 92 సోమవారం , మే 04 , 2026 , పేజీలు - 12 వెల : 1 /-


## కక్ష్యలోకి భారత్ దృష్టి

- ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ ఉపగ్రహం
- భారత్‌లోని ప్రయివేటు సంస్థ నిర్మించిన అతిపెద్ద శాటిలైట్



2లో

## ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం...

9 మంది మృతి.. నలుగురికి గాయాలు

ఏసీ పేలుడే కారణమని అనుమానం



2లో

## నేడే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు..



2లో

## ఒప్పందం చేసుకోండి..లేకుంటే విపత్తే... - ట్రంప్ బెదిరింపులు

- దౌత్యమా..యుద్ధమా.. నిర్ణయించుకోవాల్సింది అమెరికానే : ఇరాన్
- కాల్పుల విరమణ ఉన్నప్పటికీ, యుద్ధం ముంచుకొచ్చే ప్రమాదం



**అమెరికా, మే 03:**అమెరికా, ఇరాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఉన్నప్పటికీ, ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గడం లేదు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే, ఇరాన్‌పై మళ్లీ దాడి చేయవచ్చని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. దీంతో పాటు మూడు కీలక అంశాలైన అణు కార్యక్రమం, హార్ముజ్ దిగ్బంధనం, భద్రతా హామీలు వంటి అంశాలపై ఇప్పటికీ ప్రతిష్టంభన కొనసాగుతోంది. మరోవైపు ట్రంప్ ను ఏమాత్రం నమ్మలేమని ఇరాన్ అంటోంది. సముద్రపు దొంగల్లాంటి వాళ్లమంటూ ప్రకటనతో కూడా ఇరాన్ మరింత అప్రమత్తమైంది. అందుకే మా వ్యూహాల్లో మేం ఉన్నామంటూ ప్రతిస్పందిస్తోంది. దీంతో యుద్ధం జరగవచ్చనే భయాన్ని రేకెత్తిస్తోంది.

మిగతా2లో...

## నగల దుకాణంలో కాల్పులు





**కరీంనగర్ క్రైం, మే 03:** ప్రశాంతంగా ఉండే కరీంనగర్ నగరం ఆదివారం ఉదయం తుపాకీ మోతలతో ఉలిక్కిపడింది. కరీంనగర్‌లోని టూ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ షాపును టార్గెట్ చేసిన ఐదుగురు దొంగల ముఠా తుపాకులతో దాడిచేసి బంగారు నగలను దోచుకెళ్లారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఉద్యోగులపై కాల్పులు జరిపి సంచలనం సృష్టించింది. అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో, అదికూడా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న పిఎంజె జ్యువెలరీ షోరూమ్‌లో దుండగులు జరిపిన భారీ దోపిడీ

మిగతా2లో...

## రాష్ట్రంపై అల్పపీడన ద్రోణి ప్రభావం

రెండ్రోజులపాటు పలు జిల్లాల్లో వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



**హైదరాబాద్, మే 03:** గత కొన్ని రోజులుగా భానుడి భగభగలతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ చల్లని కబురు అందించింది. వాతావరణంలో సంభవిస్తున్న మార్పులతో ఎండల నుంచి తాత్కాలిక ఉపశమనం కలిగే అవకాశాలు న్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 48 గంటలపాటు రాష్ట్రంలో అల్పపీడన ద్రోణి ప్రభావం

మిగతా2లో...

## ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు కుట్ర

- జీవో 7 అందుకోసమే.. ● 14 లక్షల మంది విద్యార్థులకు వెన్నుపోటు ● వైఎస్ పథకాలకూ పాతరేస్తున్న సర్కారు ● విద్యార్థిలోకం గర్జిస్తే మంత్రులు రోడ్లపై తిరగరు ● రూ.10 వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలి : సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ



**హైదరాబాద్, మే 03:** రేండున్నరేండ్ల కాంగ్రెస్ అసమర్థ పాలనలో ఇప్పటికే విద్యావ్యవస్థను కుప్పకూలిందని బీఆర్ఎస్ వర్కింగ్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఇప్పుడు ఏకంగా ఉన్నత చదువులకు నిరుపేదలను పూర్తిగా దూరం చేసేలా విద్యార్థులకు వెన్నుపోటు పొడుస్తారా?అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు కొండంత అండగా నిలిచే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రద్దు చేసే కుట్ర భయంకరమైనదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ ఏడును తెచ్చిందని విమర్శించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ఆదివారం లేఖ రాశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పాతరేసేందుకు చేస్తున్న కుటిల ఎత్తుగడ అని తెలంగాణ సమాజానికి అర్థమైపోయిందని పేర్కొన్నారు. ఈ జీఓ వచ్చిన క్షణం నుంచి విద్యార్థులకే కాదు, లక్షలాది మంది నిరుపేద తల్లిదండ్రులకు కూడా కంటి మీద కునుకు కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖను విధ్వంసం చేసేందుకే ఆ శాఖను పర్యవేక్షిస్తున్నారా?అని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కేసీఆర్ స్కీంలనే కాకుండా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన

మిగతా2లో...

## ప్రశాంతంగా నీట్



- జూన్ మొదటి వారంలో ఫలితాలు?
- దేశవ్యాప్తంగా 22.7 లక్షల మంది హాజరు

**హైదరాబాద్, మే 03:** దేశంలోని ప్రభుత్వ, ప్రయివేటు మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్‌తోపాటు ఇతర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) యూజీ-2026

మిగతా2లో...


## అర్హతే కొలమానం.. రాజకీయాలకు తావులేదు

త్వరలోనే రెండో విడత 'ఇందిరమ్మ' ఇండ్ల మంజూరు : ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి భరోసా



2లో

## పోలీసులు నిందితులను పట్టుకుంటారనే నమ్మకం నాకు ఉంది: బండి



2లో

# ఒప్పందం చేసుకోండి..లేకుంటే విపత్తే...

(మొదటి పేజీ తరువాయి)

**ఇరాన్ బలహీనం, ఒప్పందం తప్పనిసరి** ప్రతి వారం కొత్త సవరణలతో ప్రతిపాదనలు వస్తున్నా, ఏవీ ఆమోదం పొందడం లేదు. ఇరాన్ ఒకప్పుడు ఉన్నంత బలంగా ఇప్పుడు లేదని ట్రంప్ అంటున్నారు. ఆయన ప్రకారం, వారికి ఒప్పందం కావాలి. వారు పూర్తిగా బలహీనపడ్డారు. తమ నాయకుడు ఎవరో కూడా వారికి అర్థం కావడం లేదు. వారు నిస్సహాయులు. అని యూఎస్ అధ్యక్షుడు పేర్కొంటున్నారు. ఒప్పందం కుదరకపోతే ఏమి జరుగుతుందనేదే అతిపెద్ద ప్రశ్న. సైనిక చర్య ఒక ప్రత్యామ్నాయం అని ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. "నేను ఇప్పుడే చెప్పలేను, కానీ వారు తప్పుడు నిర్ణయం తీసుకుంటే, అది సాధ్యమే" అని ఆయన అన్నారు. అమెరికా దాడి చేసే అవకాశాన్ని తెరిచి ఉంచుకుంటోందని ఇది స్పష్టంగా సూచిస్తోంది. ఇదిలా ఉండగా, హార్ముజ్ జలసంధిపై ఉద్రిక్తతలు తీవ్రమవుతూనే ఉన్నాయి. అమెరికా దిగ్బంధనం ఇరాన్ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం చూపింది. **సైనిక చర్యకు అవకాశం ఉంది : ట్రంప్** ఇరాన్‌పై సైనిక చర్యకు అవకాశం ఉన్నదని ట్రంప్ సూచనప్రాయంగా చెప్పారు. 'వారి ప్రవర్తన సరిగా లేకపోతే, వారు చెడ్డ పని చేస్తే ఏం చేయాలో చేస్తాం.

సైనిక చర్యకు అవకాశం ఉంది కచ్చితంగా' అని ఆయన ఫ్లోరిడాలో తెలిపారు. కాగా ఇరాన్‌పై యుద్ధం చేయడానికి తనకు కాంగ్రెస్ అనుమతి అవసరం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా చట్టం ప్రకారం సైనిక చర్య చేపట్టాలంటే దేశాధ్యక్షుడికి ప్రతినిధిసభ అనుమతి తప్పనిసరి. అయితే ట్రంప్ తాజాగా కాంగ్రెస్ సభ్యులకు లేఖ రాస్తూ యుద్ధ అధికారాల చట్టానికి తాను కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. ఇరాన్‌తో కుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందం ఏప్రిల్ 7వ తేదీ నుంచి కొనసాగుతోందని, కాబట్టి ఫిబ్రవరి 28న ప్రారంభమైన శత్రుత్వం ముగిసిందని గుర్తు చేశారు. ఇదిలావుండగా హార్ముజ్ జలసంధి మీదుగా ప్రయాణించేందుకు ఇరాన్‌కు వ్యక్తులు కానీ, కంపెనీలు కానీ టోల్ చెల్లిస్తే తమ ఆంక్షలను ఉల్లంఘించినట్లు అవుతుందని అమెరికా ఆర్థిక శాఖ ఓ నోటీసులో హెచ్చరించింది. **అమెరికా దిగ్బంధాన్ని తప్పించుకున్న ఇరాన్ సూపర్ ట్యాంకర్** జాతీయ ఇరాన్ ట్యాంకర్ కంపెనీ (ఎన్ఐటీసీ)కి చెందిన అతి పెద్ద ముడి చమురు రవాణా నౌక సూపర్‌ట్యాంకర్ అమెరికా దిగ్బంధాన్ని దాటుకొని ఆసియా -- పసిఫిక్ ప్రాంతంలోకి విజయవంతంగా ప్రవేశించింది. ఈ నౌకలో 1.9 మిలియన్ బ్యారల్స్ ముడి చమురు ఉంది. ఈ ట్యాంకర్ ప్రస్తుతం ఇండొనేషియాలోని లాంబక్ జలసంధి మీదుగా రియావూ ద్వీపసమూహం వైపు ప్రయాణిస్తోంది. ఈ నౌక వారం రోజుల క్రితం శ్రీలంక తీరంలో కన్పించిందని ట్యాంకర్ ట్రాకర్స్.కామ్ తెలిపింది. కనీసం 52 నౌకలు అమెరికా దిగ్బంధాన్ని విజయవంతంగా ఉల్లంఘించాయని ఇరాన్ ప్రభుత్వ మీడియా గత నెల 29న తెలియజేసింది. **నేర స్వభావాన్ని అంగీకరించారు : ట్రంప్ 'సముద్ర దొంగతనం' వ్యాఖ్యపై ఇరాన్** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన నేర స్వభావాన్ని నేరుగానే అంగీకరించారని ఇరాన్ తెలిపింది. ఇరాన్ నౌకలపై అమెరికా నౌకాదళ చర్యలను ట్రంప్ 'సముద్ర దొంగతనం'తో పోల్చారు. దీనిపై ఇరాన్ ఘాటుగా స్పందిస్తూ ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని కోరింది. సముద్రంలో చట్టవిరుద్ధ ప్రవర్తనను ట్రంప్ బహిరంగంగానే సమర్థిస్తున్నారని ఆయన వ్యాఖ్యలు సూచిస్తున్నాయని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘై విమర్శించారు. 'ఇరాన్ నౌకలను చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకోవడాన్ని సముద్ర దొంగతనంగా ట్రంప్ బహిరంగంగానే అభివర్ణించారు. అంటే తాము సముద్ర దొంగల మాదిరిగా ప్రవర్తిస్తున్నామని ఆయన చెబుతున్నారు. ఇక్క మాట తూలడమంటూ ఏమీ లేదు. వారి చర్యలు అంతర్జాతీయ సముద్రయాన నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయి. ఇది వారి నేర స్వభావాన్ని బాహాటంగానే బయటపెడుతోంది. అంతర్జాతీయ సమాజం, ఐరాస సభ్య దేశాలు, ఐరాస సెక్రటరీ జనరల్ జోక్యం చేసుకొని ట్రంప్ చర్యలను ఖండించాలి' అని ఆయన అన్నారు. అంతకుముందు ట్రంప్ మాట్లాడుతూ 'మేము నౌకలను స్వాధీనం చేసుకున్నాం. సరకు రవాణా నౌకలను స్వాధీనం చేసుకున్నాం. ఇది చాలా లాభదాయకమైన వ్యాపారం. మేము సముద్రపు దొంగల వంటివారం. కానీ మేము ఆటలు ఆడం' అని చెప్పారు. **ఇరాన్ తాజా ప్రతిపాదనలో ఏముంది?** అమెరికాకు పాకిస్తాన్ ద్వారా ఇరాన్ 14 సూత్రాల శాంతి ప్రతిపాదనను పంపిందని టెహ్రాన్ వార్తా సంస్థలు తస్నిమ్, ఫార్స్ అంతకుముందు తెలియజేశాయి. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేసే వరకూ ఒప్పందం కుదుర్చుకునే ప్రశ్నే లేదని ట్రంప్ ఇప్పటికే అనేక సందర్భాలలో స్పష్టం చేశారు. ఇరాన్ తాజా ప్రతిపాదన ప్రకారం...ఇరాన్ పరిసర ప్రాంతాల నుంచి అమెరికా దళాలు వైదొలగాలి. హార్ముజ్ జలసంధి దిగ్బంధాన్ని తొలగించాలి. ఇరాన్ ఆస్తులపై ఫ్రీజింగ్‌ను తొలగించాలి. యుద్ధంలో జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలి.హార్ముజ్ జలసంధిపై నియంత్రణకు సంబంధించి కొత్తగా ఓ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.రెండు నెలల పాటు కాల్పుల విరమణను కొనసాగించాలని అమెరికా ప్రతిపాదించగా అందుకు ఇరాన్ ఇష్టపడడం లేదు. అన్ని కీలక అంశాలను 30 రోజుల్లో పరిష్కరించుకోవాలని పట్టుబడుతోంది. ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో భద్రత, ఆర్థిక అంశాలపై ఇరాన్ దృష్టి పెట్టింది. అమెరికా -- ఇజ్రాయిల్ దాడుల కారణంగా జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని ఇరాన్ మొదటి నుంచీ కోరుతూనే ఉంది.

# నగల దుకాణంలో కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

స్థానికంగా కలకలం రేపుతోంది.దోపిడీ సమయంలో అడ్డుకోబోయిన కమల్, ముస్తాక్, రాజేష్, మధుకర్ అనే నలుగురు ఉద్యోగులపై దుండగులు కాల్పులు జరిపారు. తుపాకీ గాయాలకు గురైన బాధితులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీమ్ వేలిముద్రలు, బుల్లెట్లు, మ్యాగ్జిన్ స్వాధీనం చేసుకున్నారు. సీసీ టీవీ పు టేజీ ఆధారంగా నిందితుల ఫొటోలను విడుదల చేసి ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.నిందితులు తెలుగు, హిందీ మాట్లాడినట్లు తెలిసి నార్త్ ఇండియా ముఠా కోణంలో దర్యాప్తు సాగుతోంది. ఈ ఘటనతో పోలీసులు ఉమ్మడి జిల్లాలో హై అలెర్ట్ ప్రకటించి ప్రధాన రహదారులపై చెక్‌పోస్టులు ఏర్పాటుచేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌లు సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటన గతంలో చొప్పదండి ఎస్బీఐ బ్యాంకులో జరిగిన సంచలన దోపిడీని గుర్తుకుతెస్తున్నది. ఈ దోపిడీలో నిందితులు కనీసం ముఖాలకు మాస్కులు కూడా ధరించకుండా బహిరంగంగానే ఆయుధాలతో షోరూమ్‌లోకి ప్రవేశించారు. ఉదయం 11 గంటల సమయంలో జనం రద్దీ ఉన్నా భయం లే కుండా వ్యవహరించడం వారి తెగింపునకు నిదర్శనంగా కనిపిస్తోం ది. దుండగులు కేవలం సాధారణ దొంగల్లా కాకుండా, శిక్షణ పొం దిన నేరస్థుల్లా వ్యవహరించారు. తుపాకులు చూపి సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేసి నగదు, బంగారంతో పరారయ్యారు. **రంగంలోకి ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి** తీవ్రత దృష్ట్యా మల్టీజోన్- 1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్ కరీంనగర్‌లో స్వయంగా పర్యటించారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఐజీపీ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఫోరెన్సిక్ ఆధారాలు, సీసీ టీవీ ఫుటేజీని విశ్లేషించి, దర్యాప్తు పురోగతిపై అధికారులకు కీలక ఆదేశాలు జారీచేశారు. అనంతరం ఆసుపత్రికి వెళ్లిన ఐజీపీ, చికిత్స పొందుతున్న ఉద్యోగులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశిస్తూనే, నేరస్థులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని బాధితులకు భరోసా ఇచ్చారు. **నిఘా వైఫల్యమా? ఉగ్రవాద కోణమా?** నగరం నడిబొడ్డున, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆఫీస్ దగ్గరగా ఉండగా వీవీఐపీల కదలికలు ఎక్కువగా ఉండేచోట ఇంతటి సాహసానికి నేరస్థులు ఒడిగట్టడం భద్రతా వ్యవస్థలోని లోపాలను వేలెత్తి చూపుతోంది. గతంలో చొప్పదండి ఎస్బీఐ బ్యాంకులో జరిగిన రూ.40 లక్షల దోపిడీ కేసులో నిందితులు పశ్చిమబెంగాల్‌లో జరిగిన బాంబుబ్లాస్ట్‌లో మరణించగా వారి దగ్గర ఉన్న నగదు చొప్పదండి ఎస్బీఐ బ్యాంకులో దోపిడీ చేసిన నగదుగా నిర్ధారించారు, కాగా సదరు నేరస్థులకు ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. ఇప్పుడు జరిగిన పీఎంజే దోపిడీ శైలి కూడా దానికి దగ్గరగా ఉండటంతో, మళ్లీ అంతర్రాష్ట్ర 'టెర్రర్ మాడ్యూల్స్' జిల్లాలోకి ప్రవేశించాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. **ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్?** నిందితులు ఆయుధాలతో బైక్‌లపై నగరం నడిబొడ్డున తిరుగుతున్నా ఇంటెలిజెన్స్ పసిగట్టలేకపోవడం గమనార్హం. నిందితులు మారణాయుధాలతో ఉన్నందు న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సీసీ టీవీ ఫుటేజీలో కనిపిస్తున్న ముఖాలను బట్టి ఎవరైనా గుర్తిస్తే వెంటనే సమాచారం కోసం డయల్ 100, 8712670744, 8712670745 నెంబర్లకు ఫోన్‌చేసి పోలీసులకు

# అర్హతే కొలమానం.. రాజకీయాలకు తావులేదు

- త్వరలోనే రెండో విడత 'ఇందిరమ్మ' ఇండ్ల మంజూరు :
- ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి భరోసా

**కూసుమంచి, మే 03:** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, అధికారులే నేరుగా ప్రజల వద్దకు వచ్చి అర్జీలు స్వీకరించి పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కూసుమంచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన 'ప్రజా దర్బార్'లో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పారదర్శక పాలనను ప్రజల గడప వద్దకే తీసుకెళ్తున్నామని, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా తక్షణ చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని క్లస్టర్లుగా విభజించి నిర్వహిస్తున్న ఈ ప్రజా దర్బార్లలో అందిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును రాజకీయ పార్టీలకు అతీతంగా పరిష్కరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

సాదా బైనామా, నిషేధిత జాబితా , భూమి రికార్డుల వంటి దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే తమ ప్రభుత్వ బాధ్యతని, ఇందులో ఎలాంటి జాప్యానికి తావులేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ప్రతి సోమవారం ఇళ్ల నిర్మాణ నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తోందని, మే నెలాఖరు నాటికి రెండో దశ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ప్రకటించారు. వడ్లు, మొక్కజొన్న పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నామని, వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నా మని తెలిపారు. మే 5 నుంచి 7 వరకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు నిందితులను పట్టుకుంటారనే నమ్మకం నాకు ఉంది: బండి



**హైదరాబాద్, మే 03:** పథకం ప్రకారమే ఈ దొంగతనం జరిగిందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. సమాచారం తెలియగానే తాను ఇక్కడికు వచ్చానని అన్నారు. కరీంనగర్ పిఎంజె షాపులో కాల్పుల కలకలం రేపిన ఘటనపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చోరీ ఘటనపై సిపి గౌస్ ఆలంను అడిగి తెలుసుకుంటున్నామని, పోలీసులు విచారణ ప్రారంభించారని తెలియజేశారు. గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారని, కొందరిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తున్నారని అన్నారు. నిందితులు తెలుగు, హిందీ మాట్లాడుతున్నట్టు తెలిసిందని, మొత్తం ఐదుగురు వచ్చినట్టు తెలుస్తోందని అన్నారు. క్లూస్ టీమ్ వివరాలు తీసుకుంటున్నారని, నిందితులను తప్పకుండా పట్టుకుంటారన్న నమ్మకం తనకు ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.

# కక్ష్యలోకి భారత్ దృష్టి

**కాలిఫోర్నియా మే 03:** బెంగళూరుకు చెందిన అంతరిక్ష అంకుర సంస్థ గెలాక్సీఐ పంపించిన 'దృష్టి' ఉపగ్రహం నింగిలోకి దూసుకెళ్లింది. కాలిఫోర్నియాలోని ప్రయోగ కేంద్రం నుంచి ఫాల్కన్-9 రాకెట్ సాయంతో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్టు గెలాక్సీఐ వెల్లడించింది. ఇది ప్రపంచంలో ఆప్టో-సార్ సాంకేతిక కలిగిన మొట్టమొదటి ఉపగ్రహమని పేర్కొంది. భూ పరిశీలన సాంకేతికత పరిజ్ఞానంలో ఇది కీలక మైలురాయి అని తెలిపింది. "190 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం.. భారత్‌లోని ప్రయివేటు సంస్థ కక్ష్యలోకి భారత్ దృష్టి నిర్మించిన శాటిలైట్లలో అతిపెద్దది. 1.5 మీటర్ల రిజల్యూషన్‌తో చిత్రాలను అందిస్తుంది. ఆప్టో-సార్ టెక్నాలజీతో ఇది పనిచేస్తుంది. ఎలక్ట్రో ఆప్టికల్ (ఈఓ), సింథటిక్ ఎపెర్చర్ రాడార్ (ఎస్ఏఆర్) సెన్సర్లతో కలిపి పరిశీలనలు సాగిస్తుంది. అన్నిరకాల వాతావరణ పరిస్థితుల్లో.. పగలు, రాత్రి తేడా లేకుండా భూమిని నిరంతరం పరిశీలించే సామర్థ్యం దీని సొంతం" అని గెలాక్సీఐ పేర్కొంది. గెలాక్సీఐ చేపట్టిన దృష్టి ఉపగ్రహం విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టడం పట్ల ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. భారత అంతరిక్ష పరిశోధనల్లో ఇదో కీలక విజయంగా నిలుస్తుందన్నారు. దేశ పురోగతి, ఆవిష్కరణల పట్ల యువత అభిరుచికి ఇదో నిదర్శనమన్నారు.

# ఢిల్లీలో ఘోర అగ్ని ప్రమాదం..

**న్యూఢిల్లీ, మే 03:** ఢిల్లీలోని వివేక్ విహార్‌లో ఆదివారం తెల్లవారుజామున ఒక నాలుగు అంతస్తుల భవనంలో మంటలు చెలరేగి తొమ్మిది మంది మరణించగా మరో నలుగురు గాయపడ్డారు. ఏసీ పేలుడు కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని ప్రాథమిక ఆధారాలను బట్టి తెలుస్తున్నది. అగ్నిప్రమాదం గురించి తెలిసిన వెంటనే 12 అగ్నిమాపక శకటాలు అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశాయి. మరణించిన తొమ్మిది మందిలో ఐదు మృతదేహాలు భవనంలోని రెండవ అంతస్తులో లభించాయి. మరో మూడు మృతదేహాలు మెట్ల పైన లభించాయి. మరో వ్యక్తి మృతదేహం మొదటి అంతస్తులో లభించింది.మృతులలో ఏడాది వయసున్న బాలుడు కూడా ఉన్నాడు. నలుగురు పురుషులు, నలుగురు మహిళలు, ఒక చిన్నారి మరణించినట్లు పోలీసులు తెలిపారు. డజను మందికిపైగా భవన నివాసితులను రక్షించినట్లు సహాయక సిబ్బంది చెప్పారు. భవనంలోని రెండు, మూడు, నాలుగవ అంతస్తులకు మంటలు వ్యాపించినట్లు పోలీసులు చెప్పారు.

# నేడే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు..

**హైదరాబాద్ మే 03:** దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రక్రియకు రంగం సిద్ధమైంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లోని మొత్తం 824 నియోజకవర్గాల్లో నమోదైన ఓట్ల లెక్కింపు మే 4వ తేదీ సోమవారం రోజు ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కానుంది. సాయంత్రం 4 గంటల కల్లా ఏ రాష్ట్రంలో ఎవరిది గెలుపనేది పూర్తిగా తెలిసిపోతుంది. తొలి గంటలో పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. ఆ తర్వాత ఈవీఎంల లెక్కింపు మొదలవుతుంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు రాష్ట్రాల వారీగా భిన్నంగా ఉన్నాయి.

# రాష్ట్రంపై అల్పపీడన ద్రోణి ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగే వీలున్నదని అధికారులు స్పష్టంచేశారు. రాష్ట్రంలోని తూర్పు జిల్లాల్లో కొనసాగుతున్న వడగాడ్పుల తీవ్రత నేటితో ముగియనుండగా, పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని చెప్పారు.ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ సహా పలు జిల్లాలకు ఉరుములతో కూడిన వర్షం కురువనున్నట్టు హెచ్చరికలు జారీచేశారు. హైదరాబాద్‌లో మే 6 నుంచి వర్షాల తీవ్రత పెరుగనున్నదని వెల్లడించారు. ఆదివారం దాదాపు 12 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేశారు. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 46 డిగ్రీలు, నల్లగొండ జిల్లా అనుముల, నిర్మల్ జిల్లా ఖానాపూర్, సిద్దిపేట జిల్లా తొగుటలో 45.9 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 45.8, పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌లో 45.8, ఖమ్మంలో 45.6, కరీంనగర్, మెదక్‌లో 44.6, మహబూబ్‌నగర్‌లో 44.2 డిగ్రీల చొప్పున నమోదయ్యాయి. ఆదివారం సాయంత్రం నల్లగొండ, యాదాద్రి భువనగిరి, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం, సూర్యాపేట, భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిశాయి. సోమ, మంగళవారాల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని అధికారులు అంచనావేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

పథకాలనూ పాతరేస్తారా?అని అడిగారు. ఓవైపు గురుకులాలను దెబ్బతీసి ఉన్నత విద్యకూ ఉరివేస్తారా?అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా దుర్మార్గమైన జీవో నెంబర్ ఏడును వెంటనే వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో ఉన్న 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ పేద విద్యార్థులతో దండుకట్టి కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరిస్తామని తెలిపారు. ఇప్పటికే అన్నదాతల ఆందోళనలతో అట్టుడుకుతున్న రాష్ట్రంలో దగాపడ్డ విద్యార్థులు గర్జిస్తే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మంత్రులు రోడ్లపై తిరగలేని పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

# ప్రశాంతంగా నీట్

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. జూన్ మొదటి వారంలో ఫలితాలు విడుదలయ్యే అవకాశ ముందని తెలిసింది. దేశవ్యాప్తంగా 552 నగరాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. దేశవ్యాప్తంగా 22,79,743 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారు. వారిలో 13,32,928 మంది అమ్మాయిలు, 9,46,815 మంది అబ్బాయిలున్నారు. దరఖాస్తు చేసిన వారిలో 22.7 లక్షల మంది పరీక్షకు హాజరైనట్టు సమాచారం. దేశవ్యాప్తంగా 13 భాషల్లో నీట్ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహించింది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయా ళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, తమిళంతో పాటు ఉర్దూ భాషలోనూ నిర్వహించారు. నీట్ పరీక్షను తెలంగాణలో 24 పట్టణాల్లో 199 కేంద్రాల్లో జరిపారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, గద్వాల, జగిత్యాల, జనగామ, కొత్తగూడెం, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్, నల్లగొండ, నిజామాబాద్, సిద్ధిపేట, సూర్యాపేట, వికారాబాద్, హైదరాబా ద్, సికింద్రాబా ద్, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లో ఈ పరీక్షను నిర్వహిం చారు. రాష్ట్రం నుంచి సుమారు 73 వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేస్తే 71,500 మంది పరీక్షకు హాజరైనట్టు తెలిసింది. అయితే నీట్ పరీక్షలో ఫిజిక్స్ ప్రశ్నలు కొంత కఠినంగా వచ్చినట్టు నిపుణులు, విద్యార్థులు అభిప్రాయపడ్డారు. మిగిలిన బయాలజీ, కెమిస్ట్రీ ప్రశ్నలు సాధారణంగానే వచ్చినట్టు సమాచా రం. నీట్ ప్రశ్నాపత్రంలో ఎక్కువ ప్రశ్నలు ఎన్‌సీఈఆర్టీ సిలబస్ నుంచే వచ్చాయన్న అభిప్రాయం వచ్చింది. **నీట్ విద్యార్థులకు కేటీఆర్ శుభాకాంక్షలు...** నీట్ పరీక్షకు హాజరైన్న విద్యార్థులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఆదివారం స్పందిస్తూ విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపారు. నీట్ విద్యార్థులు ఏండ్ల తరబడి కష్టపడి, అంకితభావం వారిని ఈ స్థాయికి తీసుకొచ్చాయని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో ఆందోళన చెందకుండా, ప్రశాంతంగా ఉండాలని సూచించారు.

## శాస్త్రోక్తంగా శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో అక్షరాభ్యాసాలు, చిన్నారులకు అన్నప్రసాలు

**--ఆలయ ప్రధాన అర్చకులు పి. నవీన్ కుమార్**





**నాగర్ కర్నూల్ జిల్లా: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఆదివారం నాడు దేవతా నక్షత్రం అనురాధ నక్షత్రం ఉండటంతో శుభ కార్యాలయంలో భాగంగా నాగర్ కర్నూల్,వనపర్తి జిల్లాల నుండి వచ్చిన శాస్త్రోక్తంగా 4కి అక్షరాభ్యాసాలు,ఇద్దరికి చిన్నారులకు అన్నప్రాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు పి. నవీన్ కుమార్ తెలిపారు.అనంతరం ఆలయంలో భక్తులు అమ్మవారికి సామూహిక అర్చనలు,కుంకుమార్చన నిర్వహించారు.ఈ సరస్వతి దేవాలయంలో ప్రతిరోజు అక్షరాభ్యాసాలు 3 సంవత్సరాల లేదా 5 సంవత్సరాల నుండి చిన్నారులకు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిరోజ అన్నప్రాస కార్యక్రమాన్ని 5 నెలలు పూర్తిగా నిండి 6వ రోజు పడిన వారికి అన్న ప్రాస కార్యక్రమం వేద మంత్రోచరణనల మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అమ్మవారిని దర్శించిన భక్తులందరికీ ఆలయ ఆవరణలో ప్రతిరోజు అన్నప్రసాద వితరణ ఉందని తెలిపారు.అనంతరం భక్తులందరికీ వేద ఆశీర్వచనం తీర్థప్రదల పంపిణీ చేశారు. పూజా వివరాలకు 9441303182 లో సంప్రదించ లన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం,నరహరి బాలస్వామి,శివకుమార్ నవీన్,భార్గవి,భక్తులు, మహిళలుపాల్గొన్నారు.

## మరిపడిగ గ్రామంలో పదో తరగతి విద్యార్థులకు ఘన సన్మానం

**- ప్రతిభావంతులకు నగదు బహుమతులు అందజేసిన కొండబోయిన కుమారస్వామి యాదవ్**

**- గ్రామ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్ష**







**గుండాల, మే 03 ( భవిషత్ ప్రజాపాలన )** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు కొండబోయిన కుమారస్వామి యాదవ్ తనవంతుగా నగదు బహుమతులను అందజేశారు.పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన రుద్రోజు వైష్ణవ్ కు 5,000 రూపాయలు,తెరలా అపర్ణకు 3,000 రూపాయల నగదు పారితోషకాన్ని కుమారస్వామి యాదవ్ అందజేసి, వారిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కొండబోయిన కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ.. “నేడు మన మరిపడిగ గ్రామానికి ఇది ఎంతో గర్వకారణమైన రోజు. విద్యార్థులు సాధించిన ఈ విజయం వారి నిరంతర కృషి, పట్టుదలకు నిదర్శనం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శనంలో విద్యార్థులు మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధించాలి. ఇది మీ విద్యా ప్రయాణంలో మొదటి మెట్టు మాత్రమే, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి” అని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్, ఉపసర్పంచ్ సోప్పరి సోమయ్య, మాజీ ఎంపీపీ తాండ్ర శోభన్బాబు, ప్రముఖులు అనంత్ల చంద్రశేఖర్, కొండబోయిన సోమయ్య, గోల్కొండ రవి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. గ్రామం నుండి మరిన్ని ప్రతిభావంతులు వెలుగులోకి రావాలని వారు కోరారు.

## అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కుమారుడు పెళ్లికి హాజరైన యాట నరసింహ



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన** అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ కుమారుని వివాహ వేడుకలు ఘనంగా, వైభవంగా నిర్వహించబడ్డాయి. రంగారెడ్డి జిల్లా మన్నెగూడలోని బిఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ శుభకార్యానికి రాజకీయ, సామాజిక వర్గాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందించారు.ఈ వివాహ వేడుకకు ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ ముదిరాజ్ ప్రత్యేకంగా హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో కలిసి వేదికపైకి చేరుకున్న ఆయన, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి జీవిత ప్రయాణం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ బంధాలు, సంప్రదాయాల విలువలను ఇలాంటి శుభసందర్భాలు మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ఇలాంటి వేడుకలు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిషన్ సభ్యుడు చారగొండ వెంకటేష్ కూడా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమం మొత్తం ఆనందోత్సాహాల మధ్య కొనసాగగా, హాజరైన అతిథులు వధూవరులతో ఫోటోలు దిగుతూ తమ మధుర స్మృతులను నమోదు చేసుకున్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి మంగళం పాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ◆కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడుస్తున్న రూ. 10,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు -ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు కోర్సు పూర్తయినా సర్టిఫికెట్లు లేక 14 లక్షల మంది విద్యార్థుల పడిగాపులు
- ◆గతంలో మాదిరిగానే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేయాలి
- ◆నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా దెబ్బతీసేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర
- ◆విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ. 10వేల కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- ◆విద్యావ్యవస్థను సర్వనాశనం చేస్తున్న అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం
- ◆రెండున్నర ఏండ్లుగా యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే ఈ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదు
- ◆జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని
- ◆ఖాళీగా ఉన్న , స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు మెగా డీఎస్సీ విడుదల చేయాలి
- ◆బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు బొడ్డుపల్లి కృష్ణ



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య** ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పడుతుంది అని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు గడుస్తున్న రూ. 10,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు అని ఆయన అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు కోర్సు పూర్తయినా సర్టిఫికెట్లు లేక 14 లక్షల మంది విద్యార్థుల పడిగాపులు గస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు.గతంలో మాదిరిగానే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేయాలి ఆయన ప్రభుత్వాన్ని కోరారు.నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా దెబ్బతీసేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తుంది అని ఆయన అన్నారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ. 10వేల కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.విద్యావ్యవస్థను సర్వనాశనం చేస్తున్న అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు.రెండున్నర ఏండ్లుగా యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే ఈ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదు అని ఆయన తెలిపారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని అని ఆయన డిమాండ్ చేశారు.మెగా డీఎస్సీ అంటూ ఊరించి ఊరించి దగా డీఎస్సీ అయ్యింది అని ఆయన తెలిపారు.ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు మెగా డీఎస్సీ విడుదల చేయాలి అని ఆయన కోరారు.

## నాగర్ కర్నూల్ : ముఖ్యమంత్రి సొంత జిల్లాలో మొక్కజొన్న రైతుల పరిస్థితి... దారుణం

**-- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆవుల శివ కుమార్**





**నాగర్ కర్నూల్ జిల్లా : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** కమ్మారెడ్డిపల్లి బీఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ శివకుమార్ మాట్లాడుతూ తెల్కపల్లి మండల కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా పంట అమ్మకానికి అరిగోసలు పడుతున్నారని రైతులు వాపోతున్నారు. తెల్కపల్లి పాక్స్ వద్ద మొక్కజొన్న పంట కొనుగోలు కోసం 2 కిలో మీటర్ల మేర వందల ట్రాక్టర్ లు వారం 10 రోజుల నుంచి క్యూలైన్లో ఉన్నారని, ప్రాణాలు అరచేతులో పెట్టుకొని ఇక్కడే నేలపై నిద్రపోతున్నారని రైతులు చెబుతున్నారు. ట్రాక్టర్ కి రోజుకు 1000 రూపాయల చొప్పున చెల్లిస్తున్నామన్నారు,క్యూలైన్లో పేపర్లు పెట్టి, వేచి చూస్తున్నామంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, కనీసం గన్నీ బ్యాగుల సరఫరా కూడా సరిగా లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రైతులు బ్యాగులు 22 రూపాయలకు ఒకటి కొని తెచ్చుకోవాలంటే వచ్చే డబ్బులు ట్రాక్టర్ కి, పెట్టుబడికే వచ్చే డబ్బులు సరిపోతాయాని ఇక మా కుటుంబాలు ఎలా బ్రతకాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని మార్చుకొని రైతులకు అండగా నిలవాలన్నారు.. మా ప్రభుత్వం లో రైతులు రోడ్ల మీద ఉన్న రోజులు లేవన్నారు... రైతుల కష్టం తెలిసిన నాయకులు మా కెసిఆర్ అని గుర్తు చేశాడు..

## జగన్ డ్యాన్స్ స్టూడియోలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం - ఎక్సైజ్ ఎస్ఐ నరసింహా చేతుల మీదుగా ప్రారంభోత్సవం






**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య** దేవరకొండ పట్టణంలో పిల్లల్లోని కళాత్మక నైపుణ్యాలను వెలికితీసే లక్ష్యంతో దేవరకొండలో నూతనంగా ఏర్పాటు చేసిన 'జగన్ డ్యాన్స్ స్టూడియో'లో సమ్మర్ క్యాంప్ క్లాసులు ఘనం గా ప్రారంభమైంది. శుక్రవారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి దేవరకొండ ఎక్సైజ్ ఎస్ఐ నరసింహా హాజరై సమ్మర్ క్యాంప్ క్లాస్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహా మాట్లాడుతూ, “వేసవి సెలవుల్లో పిల్లలు టీవీ, ఫోన్లకు పరిమితం కాకుండా డ్యాన్స్ వంటి కళల్లో శిక్షణ తీసుకోవడం వారి శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడుతుంది. జగన్ డ్యాన్స్ స్టూడియో ద్వారా పిల్లల్లోని ప్రతిభను వెలికి తీసి, వారికి మంచి భవిష్యత్తు అందించే ప్రయత్నం చేయడం అభినందనీయం” అని అన్నారు.

సమ్మర్ క్యాంప్ 2026 వివరాలు:

స్టూడియో నిర్వాహకులు మాట్లాడుతూ, మే 1, 2026 నుండి ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

- ప్రత్యేకతలు:
  - సంపూర్ణ శిక్షణ: ప్రతి విద్యార్థిని డ్యాన్స్‌లో నిష్ణాతుడిగా తీర్చిదిద్దడం.
  - స్టేజ్ ఫియర్ నివారణ: వేదికపై ధైర్యంగా ప్రదర్శన ఇచ్చేలా కాన్ఫిడెన్స్ బిల్డింగ్ సెషన్స్.
  - వీడియో అప్‌డేట్స్: విద్యార్థుల ప్రోగ్రెస్ వీడియోలను తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు పంపడం.
  - కెరీర్ అవకాశం: ప్రతిభ కలిగిన వారికి సంస్థలోనే 'డ్యాన్స్ మాస్టర్'గా పని చేసే అవకాశం.
  - నేర్పించే అంశాలు: ఫోక్, దాండియా, స్కేటింగ్, వేవ్‌బోర్డ్, అడ్వాన్స్‌డ్ ట్రెండింగ్ డ్యాన్స్ స్టైల్స్.
  - చిరునామా: ఓల్డ్ సత్యసాయి కాలేజీ దగ్గర, ఫ్రెండ్స్ జిమ్ పైన, దేవరకొండ.

ఈ కార్యక్రమంలో స్టూడియో నిర్వాహకులు, డ్యాన్స్ మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, ఆసక్తి గల వారు స్టూడియోలో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన, పెనుకొండ రమేష్ ను నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది.

**భవిష్యత్ ప్రజాపాలన మే 03 జనగాం జిల్లా:** ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన రమేష్. ఈ సందర్భంగా పెనుకొండ రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి, ఝూన్సీ రాజేందర్ రెడ్డి గారికి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు



## ఆకివీడులో రామాలయం పునర్నిర్మాణం - శంకుస్థాపన చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు

**పశ్చిమగోదావరి జిల్లా :** ఉండి నియోజకవర్గం ఆకివీడు పెద్దపేటలో వివాదాస్పద స్థలంలో రామాలయం నిర్మాణానికి రఘురా మకృష్ణంరాజు దంపతులు అట్టహాసంగా శంకుస్థాపన నిర్వహించారు. ఉండి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు దంపతులు భూమి పూజ జరిపారు. ఈ స్థలంలో గొంతెన మ్మ గుడి ఉందని, రామాలయం నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ స్థానికులు హైకోర్టుకు వెళ్లారు. ఇరు వాదనలు విన్న హైకోర్టు రామాల య నిర్మాణానికి అనుమతి ఇవ్వడంతో భూమి పూజ నిర్వహించారు.రూ. కోటితో రామాల యం: ఈ సందర్భంగా దళిత సంఘాలు సైతం చలో ఆకివీడుకు పిలుపునివ్వడంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ స్థలంలో ప్రజా



విరాళాలతో సుమారు కోటి రూపాయల వ్యయంతో రామాలయం నిర్మాణానికి రఘురా మరాజు పూనుకున్నారు'దశాబ్దాల పాటు నిలిచి ఉండేలా దేవాలయ రూపకల్పన చేస్తాం. ఆల య నిర్మాణం కోసం కొందరు, ప్రత్యక్షంగానూ మరికొందరు పరోక్షంగానూ సహాయం చేశారు. వారంతా లేకపోతే నేడు ఇదంతా జరిగేది కాదు.' -రఘురామకృష్ణంరాజుగతంలో: శ్రీరా మ నవమి నాడు సైతం పశ్చిమగోదావరి జిల్లా లోని ఆకివీడులో ఉద్రిక్తత నెలకొన్న సంగతి తెలి సింది. ఆకివీడు పెద్దపేటలో శిథిలావస్థకు చేరిన రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా పూజలు నిర్వహించేందుకు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు రావడంతో స్థానిక దళిత సంఘాలు ఆందోళనకు దిగిన సంగతి తెలిసిం దే. శిథిలమైన ఆలయం స్థానంలో కొత్త ఆల యం నిర్మిస్తానని గతంలో రఘురామ ప్రకటి ంచగా, అప్పటి నుంచి ఇక్కడ దళితులు ఆందో ళనలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా మరో వైపు గుడి స్థానంలో గుంతెనమ్మ ఆలయం నిర్మించాలని దళితులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించేందుకు రఘురామ రావడంతో ఒక్కసారిగా దళిత సంఘాలు నిరసనకు దిగారు. ఆయన కాన్వా య్‌కి అడ్డుగా రోడ్డు మీద బైఠాయించారు. మళ్లీ నేడు రామాలయ నిర్మాణం కోసం శంకుస్థాపన దళితులు ఆందోళన చేపట్టారు.

## జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎండీ మధార్ నియామకం



**భవిష్యత్ ప్రజాపాలన మే 03 జనగాం**జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పాలకుర్తి మండలం చెందిన జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎండీ మధార్ ను నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. పాలకుర్తి శాసనసభ్యురాలు లిమామిడాల యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎండీ మధార్ మాట్లాడుతూ. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝూన్సీ రాజేందర్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆయన నియామకం పట్ల పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు మరియు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## సున్నపురాయి లీజులో ఎలాంటి ఉల్లంఘనలు లేవు

వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పొందిన సున్నపు రాయి లీజులో ఎలాంటి ఉల్లంఘనలు లేవంటూ భారతి సిమెంట్స్ పాతపాటే పాడింది. గనుల శాఖ కమిటీ ముందు హాజరైన భారతి సిమెంట్స్ ప్రతినిధులు తమకు సక్రమంగానే సున్న పురాయి లీజులు వచ్చాయని చెబుతున్నారు. మొదట వైఎస్ తర్వాత జగన్ హయాంలో లీజు లు పొందినా తాము చట్టప్రకారమే వ్యవహరిం చామంటున్నారు. అధికారులు మాత్రం నిబంధనలకు విరుద్ధంగానే లీజులు మంజూరైనట్లు తుది నిర్ణయానికి వచ్చారని సమాచారం.లీజులు మంజూరు: వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ సతీమణి భారతి డైరెక్టర్‌గా ఉన్న భారతి సిమెంట్ కార్పొరేషన్ వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పొందిన సున్నపురాయి లీజులో ఎలాంటి ఉల్లంఘనలు లేవంటూ పాతపాటే పాడింది. ఇటీవల గనులశాఖ అధికారుల కమిటీ ముందు వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇచ్చేందుకు వీలు కల్పించగా అక్కడ కూడా గత వాదననే వినిపించింది. ప్రభుత్వం, గనులశాఖ నుంచి మరిన్ని వివరాలు కావాలంటూ పట్టుబట్టింది. అధికారులు మాత్రం నిబంధనలకు విరు ద్ధంగానే లీజులు మంజూరైనట్లు తుదినిర్ణయానికి వచ్చారని తెలిసింది.ఈ-వేలం ద్వారానే కేటాయి: కడప




జిల్లా కమలాపురం మండంలోని 509.18 ఎకరాలు, ఎర్రగుంట్ల మండలంలోని 235.56 ఎకరాల్లో రెండు సిమెంట్ గ్రేడ్ సున్నపురాయి లీజులకు రఘురామ్ సిమెంట్స్ లిమిటెడ్ దరఖాస్తు చేసుకోగా 2008లో వైఎస్ ప్రభుత్వం ప్రాథమిక అనుమతి ఇచ్చింది. అనంతరం ఇది భారతి సిమెంట్ చేతుల్లోకి వెళ్లింది. ప్రాథమిక అనుమతి తర్వాత మైనింగ్ ప్లాన్, పర్యావరణ అనుమతులు పొందితేనే పూర్తిస్థాయి లీజులు మంజూరు చేస్తారు. గడువులోపు భారతి సిమెంట్ ఆ అనుమతులు తెచ్చుకోలేకపోయిం ది. కేంద్ర గనులశాఖ 2015, 2021ల్లో చేసిన సవరణల ప్రకారం ప్రధాన ఖనిజాల లీజులను ఈ-వేలం ద్వారానే కేటాయించాలి.అయితే జగన్ ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో భారతి సిమెంట్‌కు 2008 నాటి దరఖాస్తులు, ప్రాథమిక అనుమతి ఆధారంగా లీజులు మంజూరు చేసేస్తూ ఉతర్వులిచ్చింది. భారతి అసోసియేట్ సిమెంట్ కంపెనీగా ఉన్న అదానీ సిమెంట్స్‌కీ కడప జిల్లా మైలవరం మండలంలోని 2 వేల 463 ఎకరాల్లో లీజును, రామ్‌కో సిమెంట్స్‌కు ఎన్టీఆర్? జిల్లా జగ్గయ్యపేట మండలం జయంతిపురంలోని 267.30 ఎకరాల్లో లీజును కూడా వైసీపీ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇవి నిబంధనలకు విరుద్ధమని కేంద్ర గనులశాఖ, ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఏడాదిన్నర కిందట గుర్తించాయి. చతీసుకోవాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించాయి.కేంద్ర ఆదేశాలతో భారతి సిమెంట్ రెండు లీజులు, ఏసీసీ, రామ్‌కో సిమెంట్‌కు చెందిన ఒక్కో సున్నపురాయి లీజులను ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వం తొలుత తాఖీదులు ఇచ్చింది. తాము చట్టప్రకారమే లీజులు పొందామని, గతంలోనే లీజుకు దరఖాస్తు చేసుకున్నందున కేంద్ర గనులశాఖ సవరణ నిబంధన వర్తించదని భారతి సిమెంట్ వాదించింది. అధికారుల ముందు హాజరై తగిన వాదన వినిపిస్తామని తెలిపింది. రామ్‌కో సిమెంట్ కూడా ఇదే విధంగా పేర్కొంది. ఏసీసీ లిఖితపూర్వక వివరణతోనే సరిపెట్టుకుంది. ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకున్నా ఫర్వాలేదని తెలిపింది.మళ్లీ పాత కథే: గత నెలలో భారతి, రామ్‌కో సిమెంట్స్ యాజమాన్యాలు గనులశాఖ అధికారులతో కూడిన కమిటీ ముందు హాజరై మళ్లీ పాత కథే చెప్పాయి. గతంలో తామిచ్చిన వివరణపై న్యాయశాఖ ప్రభుత్వానికి ఏమని సూచించిందో సిమెంట్ కోరినట్లు తెలిసింది. తర్వాత లిఖితపూర్వకంగా కూడా వివరణ ఇస్తామని తాజాగా అది కూడా అందజేసింది. భారతి సిమెంట్స్ వివరణలోని అంశాలను గనులశాఖ అధికారులు పరిశీలిస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. ఏసీసీ సిమెంట్ లీజు రద్దుకు దాదాపు నిర్ణయం తీసుకున్నారు. సిమెంట్‌కు చెందిన రెండు లీజులు, రామ్‌కో సిమెంట్స్‌కు చెందిన లీజు రద్దుకు కూడా నిర్ణయం తీసుకొని వారంలో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిసింది.

## వైసీపీని 'గొడ్డలి పార్టీ' అనకుంటే మరేమంటారు?

**అమరావతి, మే 03:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై గుంటూరు తూర్పు ఎమ్మె ల్యే, టీడీపీ నేత మహమ్మద్ నసీర్ అహ్మద్ సం చలన వ్యాఖ్యలు చేశారు. ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి గొడ్డలి సంస్కృతిని పెంచి పోషించినందుకే జగన్ రెడ్డి పార్టీని 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారని వ్యంగ్యంగా అన్నా రు. ఆదివారం రాజధాని అమరావతిలో ఎమ్మె ల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ విలేకర్లతో మాటా ్లడుతూ.. వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజనీ తమది గొడ్డలి పార్టీ కాదనడం హాస్యా స్పదంగా ఉందన్నారు. సొంత బాబాయ్‌ని గొడ్డలితో నరికి చంపిన చరిత్ర కలిగిన వైసీపీని 'గొడ్డలి పార్టీ' అనకుంటే మరేమంటారు? అని జగన్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. అధికారం కోసం కన్నవాళ్లను బజారుకీడ్చి.. అడ్డువచ్చిన వారిని అంత మొందించే మనస్తత్వం వైఎస్ జగన్‌ది అన్నా రు.పరిటాల రవి హత్య నుంచి నేటి వివేకా హత్య వరకు రక్త చరిత్రను కొనసాగిస్తున్న ఘనత కూడా వైఎస్ జగన్‌దేనని టీడీపీ



ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీసీ వర్గానికి చెందిన పారిశ్రామికవేత్తలు, జాలయ్య యాదవ్ వంటి సామాన్య కార్యకర్తలను పొట్టన బెట్టుకున్నది వైసీపీ కాదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి.. ఆతడి శవాన్ని ఇంటికే పంపిన అమానవీయ సంస్కృతి కూడా వైసీపీదేనంటూ ఆ పార్టీనేతలకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే చురకలంటించా రు. మాస్కు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధించి, ఆయన ప్రాణాలు పోయేలా చేసింది గొడ్డలి కాదా? అని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు.

## మహానాడును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తాం


**నెల్లూరు, మే 3:** తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది నిర్వహించే మహానాడును ఈసారి నెల్లూరు జిల్లాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాల ని నిర్ణయించామని ఏపీ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. మహానాడు నిర్వహణకు పలుచోట్ల స్థలాలను చూశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో డెలిగేట్స్ వస్తారని తెలిపారు. ఈ స్థలాలకు సంబంధించిన నివేదికలను జాతీయ పార్టీకి పంపించామని చెప్పుకొచ్చారు. ఒకటి, రెండు రోజుల్లో ఈ పనులు ప్రారంభమవు తాయని వెల్లడించారు. (ఆదివారం) నెల్లూరు జిల్లాలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర ్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 44 ఏళ్ల క్రితం దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు టీడీపీ స్థాపించినప్పటి నుంచి మహానాడు జరుగుతుందని తెలిపారు. ఈసారి మహానాడును నెల్లూరులో నిర్వహిం చాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నిర్ణయించారని అన్నారు.ఉత్తరాంధ్రలో ప్రపంచ ప్రఖ్యాత పరిశ్రమలకు శంకుస్థాపనలు చేశామని వివరించారు. భోగాపురం విమానా శ్రయం ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి



నరేంద్రమోదీ, పలువురు కేంద్రమంత్రులు హాజరుకానున్నారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థల్లో రెండవది అయిన గుగూల్ సంస్థకి విశాఖపట్నంలో శంకుస్థాపన జరిగిం దని ప్రస్తావించారు. అందుకే శ్రీకాకుళంలో నిర్వహించాలని తలపెట్టిన మహానాడును నెల్లూరుకి మార్చినట్లు వివరించారు. నెల్లూరులో మొట్టమొదటిసారి మహానాడు జరగబోతుందని చెప్పుకొచ్చారు. ప్రాంతీయ పార్టీగా పుట్టిన టీడీపీ, ఇవాళ జాతీయ పార్టీల్లో నాల్గొవదిగా ఎదిగిందని ఉద్ఘాటించారు. మొదటి రెండు రోజులు కనీసం 25వేల మంది డెలిగేట్స్ పా ల్గొంటా రని వెల్లడించారు. మూడవ రోజు ఎనిమిది లక్షల మం దితో బహిరంగ సభ జరు గుతుందని అన్నారు. నెల్లూ రు జిల్లాలో అనేక జాతీయ రహదారులకు గతంలో నాంది పలికామని ప్రస్తావిం చారు. చెన్నై - కలకత్తా, చెన్నై - ఢిల్లీ జాతీయ రహ దారులు ఉండేవని తెలి పారు. చంద్రబాబు నాటి ప్రధాని వాజ్‌పా యితో చర్చించి పెద్దఎత్తున జాతీయ రహదా రులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. మొదట నెల్లూరు - చెన్నై నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మించినట్లు చెప్పారు. దేశంలో ఆ తర్వాత పెద్దఎత్తున జాతీయ రహదారులు నిర్మాణం అయ్యాయని అన్నారు. కృష్ణపట్నం పోర్టు నుంచి ముంబాయి కాండ్లా పోర్టుకు జాతీ య రహదారి మంజూరైందని .. ఇందుకోసం భూ సేకరణ పూర్తైందని తెలిపారు.రూ.3653 కోట్లతో అంచనాలు రూపొందించామని.. ఇందుకు అవసరమైన నిధులు మంజూరయ్యా యని చెప్పారు. త్వరలోనే టెండర్లు పిలిచి, పనులు ప్రారంభిస్తామరని తెలిపారు. దీని వల్ల ఆత్మకూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలకు మేలు జరుగుతుందన్నారు. నెల్లూ రుపాళెం - సోమశిల రోడ్డును స్టేట్ హైవేగా తీసుకోవాలని ప్రతిపాదన చేశామని.. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయిస్తుందని అన్నారు. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైను కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో మంజూరైందని చెప్పారు. భూసేకరణకు రూ.400కోట్లు అవసం మైతే తామే ఒప్పించామని ప్రస్తావించారు. చంద్రబాబు, కూటమి ప్రభుత్వం ఆ పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. వైసీపీ నేతలు కొందరు ఆ రైల్వేలైను తామే తెచ్చినట్లుగా, రైల్వేలైను వేసేసినట్లుగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ అండ్ కో చరిత్ర తెలుసుకుని మాట్లాడా లని హితవు పలికారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లు కనీసం రోడ్ల గుంతలు పూడ్చిన పరిస్థితి లేదని ఆగ్రహించారు.. కూటమి ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## ఇక జనాభా నియంత్రణ కాదు నిర్వహణ - పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ అమలుకు ప్రభుత్వం కసరత్తు

**విశాఖ జిల్లా:** ఇన్నాళ్లూ కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను ప్రోత్సహించిన ప్రభుత్వం, రాష్ట్రంలో జనాభా పరంగా గతి తప్పుతున్న పరిస్థితులతో అప్రమత్తమైంది. నానాటికీ యువ త సంఖ్య తగ్గి వృద్ధుల జనాభా పెరుగుతు ండటంతో క్షేత్రస్థాయి పరిస్థితులను చక్కదిద్దేం దుకు సమాయత్తమవుతోంది. జనాభా సంఖ్యను నియంత్రించడం కంటే ప్రజల ఆరోగ్యం, కుటుంబ భద్రత, జీవన ప్రమాణాల మెరుగుపై దృష్టి పెడితే ఆరోగ్యాంధ్ర సాకారమవుతుందని భావిస్తోంది. ఈ దిశగా ఈనెల (మే) నుంచి కీలక ప్రణాళికలతో ఆరోగ్యాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ అమలుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం రూ.782.25 కోట్ల నిధులతో ప్రణాళికలను పట్టాలెక్కించనుం ది.అట్టడుగు స్థానంలో విశాఖ జిల్లా : మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) 2.1 ఉండాలి. కానీ,



రాష్ట్రంలో అది 1.5కి పడిపోయింది. టీఎఫ్ఆ ర్‌లో మొదటి స్థానంలో కర్నూలు జిల్లా (1.89) ఉంటే, అట్టడుగు స్థానంలో విశాఖ జిల్లా (1.32) ఉంది. వృద్ధుల సంఖ్య పెరగడంతో పాటు మధ్య వయసు వారి సంఖ్య పెరుగుతూ సమాజం వృద్ధాప్య దశలోకి వెళ్తోంది. ప్రస్తుతం మధ్యస్థ వయసు 32.5 ఏళ్లు. 60 ఏళ్లు పైపడిన వృద్ధ జనాభా 2036 నాటికి 19% అవుతుందని అంచనా. రాష్ట్రంలో మహిళల ఉపాధి భాగస్వామ్యం 31% మాత్రమే. దీంతో జీఎస్‌డీపీ నష్టం 15% వరకు ఉంటుందని అంచనా.నియంత్రణకు స్వస్తి : జనాభా నియంత్రణ విధానాలకు స్వస్తి పలికి, జనాభా సంరక్షణ దిశగా దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పీ4 మోడల్‌లో హక్కుల ఆధారిత విధానం తెచ్చి, కుటుంబాల హక్కులను గౌరవిస్తూ సమగ్ర జనాభా సంక్షేమాన్ని ప్రోత్సహించనుంది. పిల్లల పెంపకానికి ఎక్కువ ఖర్చవుతుందని భావించే 53.7% ప్రజల సమస్యలను తగ్గించడంపై దృష్టి సారించనుంది.సంక్షేమం, అభివృద్ధి ప్రణాళికలివీ :రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో సమన్వయానికి వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ఆరోగ్యాంధ్ర జనాభా నిర్వహణ మిషన్ కార్యకలాపాలు చేపడుతుంది. ఐటీ శాఖ పరిధిలో డేటా విశ్లేషణ, డ్యాష్ బోర్డు నిర్వహణ, విధానపరమైన సూచనల రూపకల్పన ఉంటాయి. కలెక్టర్లు ప్రతినెలా జిల్లా స్థాయిలో, తహసీల్దార్లు ప్రతివారం మండల స్థాయిలో సమన్వయ కమిటీ సమావేశాలతో ప్రాజెక్టు సమర్థ అమలుకు చర్యలు తీసుకుంటారు. కీలక శాఖల పర్యవేక్షణలో లక్ష్యాలు చేరుకునేలా ప్రణాళిక అమలు చేస్తారు. పనితీరు ఆధారంగా సచివాలయాలకు ప్రోత్సాహకాలు, ఆరోగ్యాంధ్ర పురస్కారాలు అందజేస్తారు.

## ప్రకాశ్‌రాజ్ పొలిటికల్ జోకర్




**తిరుపతి, మే 3 :** ప్రముఖ సినీనటుడు ప్రకాశ్ రాజ్‌పై జనసేన నేత కిరణ్ రాయల్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రకాశ్‌రాజ్ ఓ పొలిటికల్ జోకర్ అని ఎద్దేవా చేశారు. ప్రకాశ్‌రాజ్ ఒక అపరిచితుడని. ఉత్తమమైన మనిషి కాదని... ఆయన ఉత్తమ నటుడు మాత్రమేనని చెప్పుకొ చ్చారు. (ఆదివారం) తిరుపతి వేదికగా కిరణ్ రాయల్ మీడియాతో మాట్లాడారు. ప్రకాశ్ రాజ్.. ఫిల్మ్‌ఛాంబర్ ఎన్నికల్లో మెగా ఫ్యామిలీ కాళ్లు పట్టుకున్నారని సెటైర్లు గుప్పించారు. వైసీపీ హయాంలో జరిగిన అవినీతి, అక్రమా లపై చర్యలు తీసుకోవాలని ప్రకాశ్‌రాజ్ ఒక మాటనైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. అలా ఆయన మాట్లాడితే దైవభక్తి ఉందని.. తాము అప్పుడు ఆయన మాటలను ఒప్పుకు ంటామని పేర్కొన్నారు.వైసీపీ హయాంలో జరిగిన పాపాలపై మాట్లాడే పరిస్థితి తమకు మళ్లీ మళ్లీ వస్తోందని అన్నారు. టీటీడీ నెయ్యి కల్తీ విషయం ప్రపంచాన్ని కుదిపేస్తోందని చెప్పుకొచ్చారు. కల్తీకి పాల్పడిన దొంగలు దొరల్లా తిరుగుతున్నారని విమర్శించారు. రసాయనాలతో చేసిన నెయ్యి అని సీబీఐ సిట్ తేల్చిందని చెప్పుకొచ్చారు. అసలు దొంగ ధర్మరెడ్డినేనని... ఈవో సింఘాల్, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిని మేనేజ్ చేశారని విమర్శించారు. ఈ దొంగలను వెంటనే ప్రభుత్వం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చీటింగ్, కల్తీ ఆహారం, భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు.. వారి వ్యవహార శైలిపై కేసు నమోదు చేయాలని కోరారు. ధర్మారెడ్డి చేసిన తప్పులకు శిక్ష అనుభవించారని.

# బంగాల్ ఎన్నికల్లో అక్రమాలు ఆ నియోజకవర్గంలోని 285 బూత్‌ల్లో రీ పోలింగ్




**బంగాల్:** బంగాల్‌లో మరోసారి రీ పోలింగ్ జరగనుంది. దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఉన్న ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గంలోని మొత్తం 285 పోలింగ్ కేంద్రాల్లో మే 21న రీపోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం శనివారం ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 29న రెండో ఫేజ్ పోలింగ్‌లో అక్కడ అక్రమాలు జరిగాయని నిర్ధరించిన ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో 285 పోలింగ్ బూత్?లలో మే 21వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అలాగే మే 24వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎన్నికల సంఘం తెలిపింది. బంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశలో భాగంగా ఏప్రిల్ 29న ఫాల్తాలో పోలింగ్ జరిగిన సమయంలో, 'తీవ్రమైన ఎన్నికల ఉల్లంఘనలు, ప్రజాస్వామ్య ప్రక్రియను దెబ్బతీసే చర్యలు' చోటుచేసుకున్న కారణంగా ఈ రీపోలింగ్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు సంబంధిత అధికారి ఒకరు పేర్కొన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గతనెల 29న జరిగిన రెండో విడతలోనే ఫాల్తా నియోజకవర్గంలోనూ పోలింగ్ నిర్వహించారు. అయితే ఈ పోలింగ్ ప్రక్రియలో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయని ఈసీకి ఫిర్యాదులు అందాయి. ఈ ఆరోపణలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, ఇదే ఫేజ్‌లో అక్రమాలు జరిగాయన్న కారణంగానే ఇవాళ (శనివారం) అదే జిల్లాలోని మగ్రాహాట్ పశ్చిమ్ (11 బూత్‌లు), డైమండ్ హార్బర్ (4 బూత్‌లు) అసెంబ్లీ స్థానాల్లోని పలు బూత్?ల్లో రీ పోలింగ్ జరిగింది. అంతకుముందు బంగాల్‌లోని 152 స్థానాలకు ఏప్రిల్ 23న తొలి విడత పోలింగ్ జరిగింది. అయితే ఈ ఫేజ్?కు సంబంధించి ఎక్కడా రీ పోలింగ్ నిర్వహించే అవసరం రాలేదు. ఇక ఏప్రిల్ 29న మిగిలిన 142 స్థానాలకు రెండో ఫేజ్ పోలింగ్ జరిగింది. అయితే ఈ విడతలో ముఖ్యంగా దక్షిణ 24 పరగణాల జిల్లాలోని పలు నియోజకవర్గాలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల్లో అనేక అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈ పరిణామాల మధ్య రాజకీయ వాదోపవాదాలు ముదిరాయి. బీజేపీ ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి పలు అంశాలను ప్రస్తావించింది. కౌంటింగ్ హాల్?లో జాతీయ, రాష్ట్ర పార్టీల ప్రతినిధుల కూర్చోవడానికి సంబంధించిన నియమాలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేసింది. అలాగే కొన్ని ప్రాంతాల్లో భద్రతా లోపా లపై కూడా ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు, తృణమూల్ కాంగ్రెస్ నేత కునాల్ ఘోష్ కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలోని స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించి పర్యవేక్షణ ఏర్పాట్లపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ వద్ద సీసీటీవీ లేకపోవడంపై ఫిర్యాదు చేయగా, ఎన్నికల సంఘం వెంటనే కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై అన్ని చర్యలు పారదర్శకంగా జరుగుతాయని అధికారులు హామీ ఇచ్చారు. మాజీ ప్రధాన ఎన్నికల అధికారి దేబాశిష్ సేన్ ఎన్నికల నిర్వహణను ప్రశంసిస్తూ హింస లేకుండా, ఫిర్యాదులు లేకుండా ఎన్నికలు జరగడం సంతోషకరమని పేర్కొన్నారు. అయితే సుమారు 2.7 లక్షల మంది ఓటర్లు ఓటు వేయలేకపోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. ఇక 294 స్థానాలకు రెండు విడతల్లో జరిగిన పోలింగ్?కు సంబంధించి ఫలితాలు మే 4న వెల్లడి కానున్నాయి. అయితే తాజాగా ఫాల్తా స్థానానికి రీ పోలింగ్ ఉండడంతో సోమవారం 293 స్థానాల ఫలితాలే రానున్నాయి.

## తమిళనాడులో మొదలైన రిసార్ట్ రాజకీయాలు.. విజయ్ ముందు జాగ్రత్త..



**మహాబలిపురం:** తమిళనాడులో ఎన్నికల ఫలితాలకు ముందు రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. హంగ్ వస్తుందనే అంచనాలు వెలు వడుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు అప్ర మత్తమయ్యాయి. నటుడు, రాజకీయ నాయ కుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే కీలక వ్యూహం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. టీవీకే అభ్యర్థులు చేజారకుండా విజయ్ అప్రమత్తమై నట్టు వార్తలు వస్తున్నాయి ఇప్పటికే విజయ్ మహాబలిపురంలో ఓ రిసార్ట్ బుక్ చేసినట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో విజయం సాధించిన టీవీకే అభ్యర్థులు నేరుగా ఆ రిసార్ట్‌కు రావాలని విజయ్ ఆదేశించినట్టు సమాచారం. తమిళనాడు వ్యాప్తంగా ఉన్న మొత్తం 234 స్థానాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరిగింది. మే 4వ తేధించిన టీవీకే అభ్యర్థులు నేరుగా ఆ రిసార్ట్‌కు రావాలని విజయ్ ఆదేశించినట్టు సమాచారం. దీన ఎన్నికల ఫలితాలు వెల్లడి కాబోతున్నాయి. ఈ నేపథ్యంలో పలు పార్టీలు తమ అభ్యర్థులను కాపాడుకునే ప్రయత్నాలను ప్రారంభించాయకా గా, తాజా ఎన్నికల్లో టీవీకే 98-120 సీట్లు గెలుచుకుంటుందని 'యాక్సిస్ మై ఇండియా' అంచనా వేసింది . అలాగే, డీఎంకే నేతృత్వం లోని కూటమి 92-100 సీట్లు, ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఐదు పార్టీల కూటమి 22-32 సీట్లు దక్కించుకుంటాయని జోస్యం చెప్పింది. ఇక, మెజారిటీ ఎగ్జిట్ పోల్స్.. డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (స్రూూ) రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వస్తుందని అభిప్రాయపడ్డాయి. టీవీకే పది సీట్లు కూడా సాధించలేదని అంచనా వేశాయి.

## ఫాల్తాలో రీపోలింగ్.. వెలుగులోకి సంచలన విషయాలు.



**కోల్‌కతా, మే 3:** పశ్చిమ బెంగాల్‌లో రెండో విడత ఎన్నికల్లో భాగంగా ఏప్రిల్ 29వ తేదీన 142 నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. అయితే, రెండో విడత ఎన్నికల్లో పలు బూత్‌లలో అక్రమాలు చోటు చేసుకున్నట్టు ఈసీ నిర్ధారించింది. ఈ నేపథ్యంలోనే మగ్రహాట్ పశ్చిమ నియోజవర్గంలోని 11 బూత్‌లు, డైమండ్ హార్బర్‌లోని నాలుగు బూత్‌లలో రీపోలింగ్ జరిపింది. ఫాల్తా నియోజకవర్గంలోని 285 పోలింగ్ బూత్‌లలోనూ అక్రమాలు జరిగినట్లు ఈసీ గుర్తించింది. ఆ పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్‌కు ఆదేశించింది. మార్చి 21వ తేదీన రీపోలింగ్ జరగనుంది. మే 24వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఈసీ రిపోర్టులో సంచలన విషయాలు. ఎన్నికల కమిషన్.. బెంగాల్ ప్రధాన ఎన్నికల అధికారికి పంపిన లేఖలో పలు అక్రమాలను ప్రస్తావించింది. ఓటర్లను ఓటు వేయకుండా అడ్డుకోవడం వంటి ఘటనలు జరిగినట్లు పేర్కొంది. ప్రత్యర్థి పార్టీకి ఓటు వేయకుండా అడ్డుకోవడానికి బ్యాలెట్ యూనిట్ల బటన్లపై నల్లటి టేపులు వేసినట్లు తెలిపింది. ఓ నిర్దిష్ట అభ్యర్థికి ఎవరు ఓటు వేశారో గుర్తించడానికి బ్యాలెట్ యూనిట్ల బటన్లపై నిందితులు సెంట్ కొట్టడంతో పాటు సిరాను పూసినట్లు లేఖలో వెల్లడించింది. 285 పోలింగ్ బూత్‌లలో అక్రమాలు చోటు చేసుకున్నట్టు రిటర్నింగ్ అధికారులు, పరిశీలకులు ధ్రువీకరించారని తెలిపింది.

## ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారత్ 157 స్థానం- దాడికి గురవుతోందని కాంగ్రెస్ ఫైర్

**న్యూ ఢిల్లీ :** భారత్‌లో పత్రికా స్వేచ్ఛపై ఆందోళన వ్యక్తం చేసింది కాంగ్రెస్. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక 2026లో భారత్ 157వ స్థానంలో ఉం దని, ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొంది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా భారత్ పత్రికా స్వేచ్ఛ పరిస్థితిపై కాంగ్రెస్ తీవ్ర ంగా మండిపడింది. స్వేచ్ఛాయుత పత్రిక ప్రజా స్వామ్యానికి గొంతుక అని, అయితే అది దాడికి గురవుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. అలాగే అధికారానికి నిజాన్ని చెప్పే, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడాని కి కృషి చేసే పాత్రికేయులకు, గొంతుకలకు సం ఘీభావం తెలిపింది."స్వేచ్ఛాయుత పత్రికా వ్యవ స్థ ప్రజాస్వామ్యానికి గొంతుక. కానీ నేడు ఆ గొంతుకపై దాడి జరుగుతోంది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచిక 2026లో భారత్ 157వ స్థానంలో నిలిచింది. ఇది 'అత్యంత తీవ్రమైన' వర్గంలోకి వస్తుంది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా, అధికారానికి నిజాన్ని చెబుతూ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి పోరాడే ప్రతి నిర్భయ గొంతుకకు కాంగ్రెస్ పార్టీ దృఢంగా అండగా నిలుస్తుంది."-- కాంగ్రెస్‌మరోవైపు మీడియా స్వేచ్ఛ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు



మల్లికార్జున ఖర్గే బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. స్వతంత్ర మీడియాను శిక్షిస్తామని, విధేయతకు ప్రతిఫలం దక్కుతుందని స్పష్టమైన సందేశం ఇస్తున్నాయని ధ్వజమెత్తారు. మీడియాలోని కొన్నివర్గాలు అధికార పార్టీకి వత్తాసు పలకటానికే పరిమితం అయ్యాయని, ఎవరైనా ప్రశ్నిస్తే వారిని టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రపంచ మీడియా స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖర్గే ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ప్రపంచ మీడియా స్వేచ్ఛ సూచిలో భారత్ స్థానం 2014 నుంచి తగ్గుతూ వస్తోందన్నారు. బీజేపీ హయాంలో ప్రపంచ మీడియా స్వేచ్ఛ సూచీలో భారత్ స్థానం స్థిరంగా తగ్గుతూ 157కు పడిపోయిందన్నారు. ఈ కఠోర సత్యాన్ని ఎదుర్కొనాల్సి ఉందన్నారు. మీడియా గొంతు నొక్కేందుకు రాజ్యాంగ సంస్థలను ఆయుధాలుగా వాడుకోవటం పెరిగిందని ఖర్గే విమర్శించారు. మీడియా స్వేచ్ఛ అంటే ప్రభుత్వ వాదనను ఎక్కువగా వినిపించి, దాని వైఫల్యాలను కప్పిపుచ్చటం కాదన్నారు. పాలకవర్గాన్ని ప్రశ్నించటం, వారు చేసే పనులను పరిశీలించి, జవాబుదారీగా చేయటమే నిజమైన మీడియా స్వేచ్ఛ అని ఎక్స్ పోస్టులో ఖర్గే పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 180 దేశాల్లో చేపట్టిన సర్వేలో భారత్ 157వ స్థానంలో నిలిచింది. కాగా గతేడాది విడుదల చేసిన జాబితాలో భారత్ 151 స్థానంలో నిలవగా, ఈ ఏడాది మరో ఆరు స్థానాలు దిగజారింది. ఈ ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో జర్నలిస్టులు, మీడియాకు ఉన్న భావ ప్రకటన స్వేచ్ఛ ఆధారంగా ఫ్రాన్స్ కేంద్రంగా పనిచేసే రిపోర్టర్స్ విత్‌అవుట్ బోర్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) అనే సంస్థ ఏటా వరల్డ్ ప్రెస్ ఫ్రీడం ఇండెక్స్‌ను విడుదల చేస్తోంది. పత్రికా స్వేచ్ఛ పట్ల తమ నిబద్ధతను గౌరవించాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలకు గుర్తు చేస్తూ మే 3న వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డేను నిర్వహిస్తున్నారు. ఇది పత్రికా స్వేచ్ఛ, వృత్తిపరమైన నైతిక విలువలకు సంబంధించిన అంశాలపై మీడియా నిపుణులు ఆత్మపరిశీలన చేసుకునేలా చేస్తోంది. పత్రికా స్వేచ్ఛ ప్రాథమిక సూత్రాలు అమలు, ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ స్థితిని అంచనా వేయడానికి, మీడియా స్వాతంత్ర్యంపై జరుగుతున్న దాడుల నుంచి రక్షించడానికి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పాత్రికేయులకు నివాళులు అర్పిస్తారు. 1991 ఏప్రిల్ 29 నుంచి మే 3 వరకు నమీబియా రాజధాని విండ్‌హోక్‌లో ఆఫ్రికాలో పత్రికా సెమినార్ నిర్వహించింది. మే 3న పత్రికల ప్రతిపాదించగా, దాన్నే విండ్‌హోక్ డిక్లరేషన్‌గా పేర్కొంటారు. దీనికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ఏటా మే 3న 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం'గా జరుపుకోవాలని 1993, డిసెంబరులో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానించింది. 1994 నుంచి ఏటా దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ విండ్‌హోక్ ప్రకటన ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛను నిర్ధారించడానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఇది ఆఫ్రికన్ పాత్రికేయులు, మీడియా నిపుణుల మధ్య జరిగిన భావాల మార్పిడి, ఆఫ్రికాతో పాటు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో పత్రికా స్వేచ్ఛ, స్వతంత్రత, బహుళత్వాలను పెంపొందించడానికి కృషి చేసింది.


## ఏసీ పేలి నాలుగు అంతస్తుల భవనంలో మంటలు- 9మంది సజీవ దహనం



**దిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో ఆదివారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. తూర్పు దిల్లీలోని వివేక్ విహార్ ప్రాంతంలో ఉన్న నాలుగు అంతస్తుల నివాస భవనంలో చెలరేగిన మంటల్లో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు నిర్వహణ బృందాలు సమన్వయంతో పనిచేసి పలువురిని కాపాడగలిగాయి. ఇంట్లో ఏసీ పేలి మంటలు చెలరేగాయని భావిస్తున్నాయిఅధికారుల వివరాల ప్రకారం, ఈ ఘటన ఉదయం సుమారు 3.48 గంటల సమయంలో వెలుగులోకి వచ్చింది. వివేక్ విహార్ పోలీస్ స్టేషన్‌కు ఫోన్ కాల్ అందగానే పోలీస్ బృందాలు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నాయి. ఆ సమయంలో భవనంలోని రెండో, మూడో, నాలుగో అంతస్తుల్లో మంటలు తీవ్రంగా వ్యాపించి ఉండటం గమనించారు. మంటల తీవ్రత కారణంగా భవనంలో చిక్కుకున్నవారిని బయటకు తీసుకురావడం కష్టసాధ్యంగా మారింది. ఈ ప్రమాదాన్ని అదుపులోకి తీసుకురావడానికి మొత్తం 12 అగ్నిమాపక వాహనాలు రంగంలోకి దిగాయి. అగ్నిమాపక సిబ్బంది గంటలపాటు శ్రమించి చివరకు ఉదయం 8 గంటల ప్రాంతంలో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సమయంలో భవనంలో చిక్కుకున్న 10 నుంచి 15 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. వీరిలో స్వల్ప గాయాలు పొందిన ఇద్దరిని సమీపంలోని గురు తేగ్ బహదూర్ ఆసుపత్రికి తరలించారు. అయితే మంటల తీవ్రత కారణంగా తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు నిర్ధరించారు. మృతదేహాలు భవనంలోని వివిధ అంతస్తుల నుంచి వెలికితీశ్శు. మొదటి అంతస్తు నుంచి ఒక మృతదేహం, రెండో అంతస్తు నుంచి ఐదు మృతదేహాలు, మెట్ల ప్రాంతంలో మూడు మృతదేహాలు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. మృతుల గుర్తింపు ఇంకా సాధ్యంకాలేదని, దీనికి డీఎన్ఏ పరీక్షలు అవసరమని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ పంకజ్ లూత్రా మాట్లాడుతూ, ఘటనాస్థలానికి చేరుకున్న వెంటనే పై అంతస్తులకు వెళ్లి పరిస్థితిని పరిశీలించినట్లు చెప్పారు. మృతుల పరిస్థితి చాలా దారుణంగా ఉండటంతో వారి లింగాన్ని కూడా గుర్తించడం కష్టంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మరిన్ని బాధితులు ఉన్నారా అనే కోణంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. దిల్లీ పోలీస్ ఉన్నతాధికారి రాజేంద్ర ప్రసాద్ మీనా మాట్లాడుతూ, అగ్ని ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక దళాలు, పోలీసులు వేగంగా స్పందించారని చెప్పారు. మొదట్లో 3 నుంచి 4 మృతదేహాలు మాత్రమే గుర్తించామని, తర్వాత గాలింపులో మరిన్ని మృతదేహాలు బయటపడ్డాయని వివరించారు. భవనంలో ఇంకా ఎవరైనా చిక్కుకుపోయి ఉండే అవకాశం ఉండటంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు.. 41 మంది మృతి

**ఇజ్రాయెల్ :** ఇజ్రాయెల్ హెజ్బొల్లా మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరాయి. లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ) భీకర దాడులు నిర్వహించింది. దక్షిణ లెబనాన్ , బెకా వ్యాలీ ) లోని హెజ్‌బొల్లా స్థావరాలే లక్ష్యంగా ఈ వైమానిక దాడులు జరిగినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ దాడుల్లో 41 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. గత 24 గంటల్లోనే సుమారు 50 లక్ష్యాలపై దాడి చేశామని ఐడీఎఫ్ శనివారం ప్రకటించింది. ఈ వారాంతంలో మొత్తం 70 సైనిక నిర్మాణాలు, 50 మౌలిక సదుపాయాల సైట్‌లతో కలిపి 120 టార్గెట్లను ధ్వంసం చేసినట్లు మరో నివేదిక పేర్కొన్నది. హెజ్బొల్లాకు చెందిన కమాండ్ సెంటర్లు, ఆయుధాగారాలు, సైనిక భవనాలను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. తమ దేశ పౌరులు, సైనికులపై దాడులను అడ్డుకోవడానికే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు స్పష్టంచేసింది. ఆదివారం ఉదయం కూడా దాడులు కొనసాగాయని పేర్కొన్నది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా



హెజ్బొల్లా కూడా ఇజ్రాయెల్‌పైకి రాకెట్లు, డ్రోన్లతో దాడులు చేసింది. మరోవైపు ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 12 మంది వరకు మరణించినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. అయితే మృతుల్లో ఎంతమంది పౌరులు, ఎంతమంది మిలిటెంట్లు ఉన్నారనే స్పష్టత లేదు. దాడులకు ముందు పలు గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరికలు చేసింది. ఇరుపక్షాల దాడులు, ప్రతిదాడులతో సరిహద్దు తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.


## మా అనుమతి లేకుండా ఒక్క నౌక కూడా ఆ జలసంధి దాటదు



**హర్మూజ్ :** జలసంధి పై తమకు పూర్తి నియంత్రణ ఉందని, తమ అనుమతి లేకుండా మిత్రదేశాలు, శత్రు దేశాలకు చెందిన ఏ ఒక్క నౌక కూడా ఆ మార్గం గుండా ప్రయాణించలేదని ఇరాన్ ఆర్మీస్పష్టంచేసింది. హర్మూజ్ జలసంధిని నియంత్రించడం తమకు ఉన్న సహజమైన హక్కు అని ఇరాన్ ఆర్మీ ప్రతినిధి మహమ్మద్ అక్రమినియా అన్నారు. ప్రస్తుతం ఇరాన్ 'ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ )'.. దేశ సైన్యం సంయుక్తంగా హర్మూజ్ జలసంధిని పూర్తిస్థాయిలో నియంత్రిస్తున్నాయని మహ్మద్ అక్రమానియా తెలిపారు. తమ బలగాల అనుమతి లేకుండా ఏ నౌకకూ ప్రయాణించే హక్కు లేదని అక్రమానియా తేల్చిచెప్పారు. మరోవైపు తమ నౌకలను అనుమతించాలంటూ వివిధ దేశాలు టెలెక్స్, లేఖల ద్వారా ఇరాన్‌ను అత్యవసరంగా అభ్యర్థిస్తున్నాయని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి హమీద్ ఘన్‌బారీ చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్ హర్మూజ్ జలసంధిపై తన పట్టును బిగించింది. తమ భూభాగంపై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేసిన నేపథ్యంలో ఆ రెండు దేశాలకు చెందిన, వాటితో సంబంధం ఉన్న నౌకలపై ఇరాన్ నిషేధం విధించింది.

## ఇరాన్‌పై మళ్లీ దాడులా ట్రంప్ హెచ్చరికలు

**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌పై కఠిన వ్యాఖ్యలు చేసి అంతర్జాతీయ రాజకీయాల్లో ఉద్రిక్తతలను పెంచారు. ఇరాన్ తప్పుగా ప్రవర్తిస్తే మళ్లీ సైనిక దాడులు ప్రారంభించే అవకాశముందని ఆయన స్పష్టం చేశారు. సౌత్ ఫ్లోరిడాలో ఎయిర్ ఫోర్స్ వన్ ఎక్కే సమయంలో మీడియాతో మాట్లాడిన ట్రంప్, అవసరమైతే మిలిటరీ యాక్షన్ మళ్లీ చేపట్టడాన్ని తిరస్కరించలేమన్నారు. "ఇరాన్ ఏదైనా తప్పు చేస్తే, లేదా పరిస్థితులు అదుపు తప్పితే మళ్లీ దాడులు జరగవచ్చు. అది పూర్తిగా ఒక అవకాశమే" అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితులను పరిశీలిస్తున్నామని, వెంటనే నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. ఇరాన్‌తో జరుగుతున్న చర్చల గురించి కూడా ట్రంప్ స్పందించారు.



చర్చలు కొనసాగుతున్నప్పటికీ, తేహ్రాన్‌లో స్పష్టమైన నాయకత్వం లేకపోవడం సమస్యగా మారిందన్నారు. అదే జరిగితే మళ్లీ బలపడే అవకాశం! "ఇరాన్ ఒప్పందం చేయాలనుకుంటోంది. కానీ వారి నాయకత్వం గందరగోళంలో ఉంది. అసలు ఎవరు నాయకుడు అన్నది వారికి తెలియడం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇక ఇరాన్ సైనిక సామర్థ్యాల విషయానికొస్తే, ముఖ్యంగా క్షిపణి తయారీ వ్యవస్థను పూర్తిగా తొలగించాలని అమెరికా లక్ష్యంగా పెట్టుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. "ఆ సామర్థ్యాన్ని పూర్తిగా తొలగించాలి. అది జరిగితే, వారు మళ్లీ బలపడే అవకాశం తగ్గుతుంది" అని ఆయన చెప్పారు. ఇదే సమయంలో, ఇరాన్ తాజాగా అమెరికాకు సమర్పించిన 14 పాయింట్ల ప్రతిపాదనపై ట్రంప్ తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనను త్వరలో సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే, అది ఆమోదయోగ్యంగా ఉండకపోవచ్చని ముందుగానే సంకేతాలు ఇచ్చారు. ట్రూత్ సోషల్‌లో చేసిన పోస్టులో ట్రంప్, "ఇరాన్ చేసిన చర్యలకు ఇప్పటికీ సరిపడా మూల్యం చెల్లించలేదు. అందుకే వారి ప్రతిపాదనను అంగీకరించడం కష్టమే అనిపిస్తోంది" అని పేర్కొన్నారు. గత 47 సంవత్సరాల్లో ప్రపంచానికి ఇరాన్ కలిగించిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రణాళికపై ట్రంప్ ఇలా!మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ, ఈ 14 పాయింట్ల ప్రణాళిక పూర్తి వివరాలు ఇంకా తనకు అందలేదని ట్రంప్ చెప్పారు. "ప్రస్తుతం దాని కాన్సెప్ట్ గురించి మాత్రమే చెప్పారు. పూర్తి వివరాలు త్వరలో వస్తాయి. చూసి తర్వాత నిర్ణయం చెబుతాను" అని అన్నారు. ఇరాన్ ప్రతిపాదనలో యుద్ధాన్ని పూర్తిగా ముగించే విధంగా సమగ్ర ప్రణాళిక ఉందని సమాచారం. లెబనాన్ వంటి ప్రాంతాల్లో కూడా శాంతి నెలకొల్పే లక్ష్యంతో ఈ ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది.

# కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఈసారైనా అవకాశం ఇస్తారా

హైదరాబాద్ :మంత్రివర్గ ప్రక్షాళన, విస్తరణకు మరింత సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, ప్రత్యేకించి కేరళలో యూడీఎఫ్‌కు మెజార్టీ వస్తే ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రి ఎవరన్నది తెలిసిన తర్వాతే కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై దృష్టి చూపే అవకాశం ఉంది. సీఎం రేవంత్?రెడ్డి మాటకే ఆమోద ముద్ర వేసే అవకాశం ఉన్నప్పటికి కొందరు మంత్రుల వ్యవహారశైలిపై అధిష్ఠానం అసంతృప్తి తో ఉన్నందున వారిని మార్చాలని సూచించి వచ్చని తెలుస్తోంది.గతేడాదిలో ఖరారు చేసి ఇప్పటికి ఎంపిక జరగలేదు : మంత్రివర్గంలోకి మరో ఇద్దరిని తీసుకోవడానికి అవకాశం ఉంది. ఒక స్థానాన్ని ఎస్టీలకు కేటాయించే సౌకర్యం కూడా ఉంది. బాలూనాయక్, రామచంద్రు నాయక్ తదితరులు ఈ వర్గం నుంచి మంత్రి పదవిని ఆశిస్తున్నారు. రామచంద్రునాయక్‌ను డిప్యూటీ స్పీకర్ పోస్టుకు గత సంవత్సరంలోనే ఖరారు చేశారు. కానీ అది శాసనసభలో ఎంపిక జరగలేదు. గత అసెంబ్లీ సమావేశాల సమయంలో డిప్యూటీ స్పీకర్ కార్యాలయాన్ని కూడా అసెంబ్లీ సిద్ధం చేశారు. కానీ అది మధ్యలోనే ఆగిపోయింది. మరో స్థానం కోసం ఎవరిని ఎంపిక చేస్తారనేది ప్రశ్నార్థకంగా ఉంది.పీసీసీ అధ్యక్షుడిగా ఎక్కువ అవకాశాలు :



ఉమ్మడి నిజామాబాద్? నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేరు. మాజీ మంత్రి సీనియర్ ఎమ్మెల్యే సుదర్శన్?రెడ్డి సంక్షేమ-అభివృద్ధి పథకాల అమలుకు సలహాదారుగా క్యాబినెట్ మంత్రి హోదాలో ఉన్నారు. మంత్రివర్గ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితునిగా ఉన్నారు. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోవడానికి చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ పలు కారణాల వల్ల గతంలో అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. మళ్లీ ఆయన పేరు ముందుకు రావొచ్చు. ఇదే జిల్లాకు చెందిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌకు మంత్రి వర్గంలో భాగం కల్పిస్తారనే ప్రచారం ఉన్నా కూడా 'మా ఇద్దరి (సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్) ఆధ్వర్యంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. గతంలో వైఎస్-డీఎస్‌లాగా మా జోడి పని చేస్తుంది అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సభల్లో పేర్కొన్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే మహేశ్‌కుమార్‌గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీని ముఖ్య ఉద్దేశం ఏంటంటే : మంత్రివర్గ విస్తరణలో తనకు తప్పక అవకాశం లభిస్తుంద౯ని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అంటున్నారు. ఇప్పుడు ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రిగా ఉన్నారు. ఇద్దరికీ మంత్రివర్గంలో చోటు కల్పించడానికి రాహుల్? వ్యతిరేకత వ్యక్తం చేశారని గతంలోనే ప్రచారం జరిగింది. అయితే కోమటిరెడ్డి సోదరుల విషయంలో అధిష్ఠానమే తుది నిర్ణయం తీసుకొనే అవకాశమున్నట్లు అర్థమవుతుంది. మంత్రివర్గంలో అవకాశం కోసం ఎదురు చూస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్ం బాధ్యతలు చేపట్టలేదు. క్యాబినెట్ హోదాలో ఈయనను ఛైర్మన్‌గా నియమిస్తూ ఇంతకముందే ఉత్తర్వులిచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి, మదన్‌మోహన్‌రావు, రామ్మోహన్‌రెడ్డి మంత్రివర్గంలో చోటుకోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు మంత్రివ ర్గంలో ఉన్న వారిలో కొందరి పనితీరుపై అధిష్ఠానం అసంతృప్తితో ఉందని, ఒకరిద్దరిని మార్చే అవకాశం ఉందని కాంగ్రెస్? వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఒకవేళ మార్చితే అదే సామాజిక వర్గం నుంచి మరొకరికి అవకాశం కల్పించవచ్చు. ఈ విషయంలో కొన్ని కీలక శాఖల్లో మార్పు జరగవచ్చని కూడా ప్రచారం ఉంది. హోం శాఖను ఓ సీనియర్ మంత్రికి అప్పగించవచ్చని, ఇతరుల శాఖల్లో కొన్ని మార్పులుంటాయన్నది దాని ముఖ్య ఉద్దేశం.మంత్రివర్గం అంశంపై మరింత సమయం : ఒకరి శాఖను మార్చితే చాలా మార్పులు చేయాల్సి వస్తుందని, దీంతో మరింత గందరగోళానికి దారి తీసే అవకాశం ఉన్నందున, ఈ ప్రయత్నం జరగపోవచ్చనే అభిప్రాయాలూ ఉన్నాయి. కేరళలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీఎం పదవి కోసం ముగ్గురు నలుగురు పోటీపడవచ్చు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ కాంగ్రెస్ జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న కేసీ వేణుగోపాల్? పేరు కూడా ఇక్కడ వినిపిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్‌పై పట్టు ఉండటంతో పాటు మంత్రుల పనితీరుపై ఆయనకు సరైనా అవగాహన ఉందని, ఆయన కేరళ సీఎంగా వెళ్తే ప్రభావం ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇది జరగపోయినా అధిష్ఠానం మంత్రివర్గం అంశంపై దృష్టి సారించే సమయం పట్టే అవకాశం ఉంది.

# తెలంగాణ కాంగ్రెస్ నేతలపై బీజేపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు

సంగారెడ్డి, మే03: తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై చేవెళ్ల ఎంపీ, బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం సంగారెడ్డిలో జిల్లా బీజేపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో కలిసి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ ప్రభుత్వం బతుకుతోందన్నారు. రాష్ట్రంలో నిధుల లేవని సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో రైతు బతుకుతున్నాడంటే అందుకు కేంద్ర ప్రభుత్వమే కారణమన్నారు. కాంగ్రెస్ నేతలు చిప్ప చేతిలో పట్టుకుని నిధుల కోసం ఢిల్లీకి పోయి కేంద్ర మంత్రులను ని ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. వారే హైదరాబాద్ వచ్చి మళ్లీ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తారని పేర్కొన్నారు. మరి చిప్ప చేత పట్టుకొని ఢిల్లీకి ఎందుకు పోతున్నారో? సమాధానం చెప్పాలంటూ అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూటిగా నిలదీశారు. తెలంగాణకి ప్రధాని మోదీ ఏం చేశారని కొంత మంది విమర్శిస్తున్నారన్నారు. కాళేశ్వరం కూలిపోయిన తర్వాత తెలంగాణలో ఇంకా ఎక్కువ వరి పంట పండుతోందని వివరించారు. దేశంలోనే తెలంగాణ నుంచే అత్యధిక ధాన్యాన్ని కేంద్రం



కొనుగోలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.దేశంలోనే ఎక్కువ యూరియా తెలంగాణకు కేటాయిస్తున్నామని ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. యుద్ధ సంక్షోభం కారణంగా పెట్రోల్ ధరలు తప్పనిసరిగా పెరుగుతాయన్నారు. ప్రపంచంలో పెట్రో ధరలు పెంచని ఏకైక దేశం భారత్ మాత్రమేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మే 10వ తేదీ హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో 10 లక్షల మందితో సభ నిర్వహిస్తామన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ సారి బీజేపీ కచ్చితంగా గెలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. సోమవారం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయన్నారు. వీటితో దేశవ్యాప్తంగా సంబరాలు మార్మోగడం ఖాయమని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# హుండీ లెక్కింపు ఉద్యోగాలంటూ రూ.20 కోట్ల దోపిడీ

నల్గొండ జిల్లా, మే3 : నల్గొండ జిల్లాలో నిరుద్యోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఒక ముఠా అత్యంత నమ్మశక్యంగా భారీ మోసానికి పాల్పడింది. దేవాలయాల్లో హుండీ లెక్కింపు చేసే ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ సుమారు వెయ్యి మందికి పైగా యువతీ యువకులను బురిడీ కొట్టించింది. సుమారు రూ.20 కోట్లకు పైగా వసూలు చేసిన ఉదంతం ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనపై నల్లగొండ జిల్లా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దేవాలయాల్లో ఉద్యోగాల పేరుతో..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పులి రవి ఈ భారీ స్కామ్‌కు ఏజెన్సీ నిర్వాహకుడిగా వ్యవహరించాడని తెలిపారు. నల్గొండ జిల్లాలోని నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని, ప్రభుత్వంతో సంబంధం ఉన్న దేవాలయాల్లో పర్మనెంట్ లేదా అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. జిల్లాలోని ప్రధాన దేవాలయాల్లో హుండీ లెక్కింపు పనులు కేవలం తమ ఏజెన్సీకే దక్కాయని, అందులో పనిచేయడానికి సిబ్బంది కావాలని ప్రకటనలతో ప్రచారం చేశాడు.'శాలరీ బాక్స్' యాప్ మాయాజాలం..బాధితులకు తాము నిజంగానే ఉద్యోగంలో చేరామనే భ్రమ కల్పించడానికి పులి రవి ఒక వినూత్నమైన పంథాను అనుసరించాడు. ఇందుకోసం



సాంకేతికతను వాడుకుని నిరుద్యోగులను నమ్మించాడు. 'శాలరీ బాక్స్' అనే పేరుతో ఒక మొబైల్ అప్లికేషన్‌ను క్రియేట్ చేయించాడు. అభ్యర్థులు ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ఈ యాప్ ద్వారా అటెండెన్స్ నమోదు చేయాలని రూల్ పెట్టాడు. దీనివల్ల బాధితులు తాము నిజంగానే డ్యూటీ చేస్తున్నామని నమ్మారు. నిరుద్యోగుల అవసరాన్ని ఆసరాగా చేసుకున్న రవి, ఉద్యోగం గ్యారెంటీ అని నమ్మించడానికి భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేశాడు. ఒక్కో అభ్యర్థి నుంచి రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు వసూలు చేశాడు.ప్ఛార్జీ.విచిత్రమేమిటంటే, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని లాగిన్ అవ్వడానికి కూడా ఒక్కొక్కరి నుంచి రూ. 5,000 వసూలు చేయడం రవి తెలివితేటలకు నిదర్శనం.

# న్యాయం చేయాల్సిన పోలీసు అధికారులే అడ్డదారి ఏసీబీని ఆశ్రయిస్తున్న బాధితులు

హైదరాబాద్ : శాంతిభద్రతల పరిరక్షణే కాదు బాధితులకు అండగా ఉండాల్సిన పోలీసులు లంచగొం డులుగా మారుతున్నారు. ప్రమాదం జరిగినా ్య వచ్చినా ప్రజలు పరిగెత్తేది పోలీస్ స్టేషన్‌కే. మరి న్యాయం చేయాల్సిన పోలీసు అధికారులే అడ్డదారులు తొక్కుతూ లంచాలు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల లంచాలు తీసుకుంటూ వరుసగా ఏసీబీకి పోలీసులు చిక్కుతుండడం ఆందోళన కలిగిస్తోంది.ప్రజల ప్రాణాలను ఆస్తులను కాపాడాల్సిన రక్షక భటులు ఆ పేరుకే విరుద్ధంగా కొందరు లంచాల దందాలో మునిగి తేలుతూ ఆ శాఖ గౌరవాన్ని దిగజారుస్తున్నారు. అవినీతి నిరోధక శాఖ దాడుల్లో ఏఎస్ఐ, ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్ స్థాయిల అధికారులు లంచాలు తీసుకుంటూ పట్టుబడుతున్నారు. చిన్న చిన్న కేసుల పరిష్కారం నుంచి పెద్ద కేసుల వరకు లంచాలు డిమాండ్ చేస్తున్నారు. ఫిర్యాదు నమోదు చేయాలన్నా, కేసు ముందుకు కదలాలన్నా, నిందితుడిని విడిపించాలన్నా, ఇలా ప్రతి దానికి ఒక రేటు నిర్ణయించి మరీ వసూలు చేస్తున్నారు. చేసేది లేక బాధితులు ఏసీబీని ఆశ్రయిస్తున్నారు. జిల్లాలతో పాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్లలో కొన్ని ఠాణాల్లో




అధికారులు, సిబ్బంది ప్రతి పనికి లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల స్వయంగా డీజీపీ శివధర్‌రెడ్డి స్వయంగా లంచాలు తీసుకునే పోలీసు సిబ్బంది, అధికారులను హెచ్చరించారు. అయినప్పటికీ పరిస్థితుల్లో మార్పు రావడం లేదు.లంచం తీసుకుంటుం డగా పట్టుబడ్డ పోలీసులు : తాజాగా వికారా బాద్ మహిళా పోలీస్‌స్టేషన్‌లో మహిళ ఇన్‌స్పె క్టర్ సరోజ, ఎస్ఐ రాణి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. పెండింగ్ కేసులో నోటీసులు జారీ చేసేందుకు వీరిద్దరు రూ.60 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంట్లో రూ.20 వేలు పోలీస్‌స్టేషన్‌లోనే తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. వీరిద్దరిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. శంషాబాద్ విమానాశ్రయం అవుట్ పోస్టు ఇన్‌స్పెక్టర్ కనకయ్య, ఎస్ఐ సైదేశ్వర్ కలిసి ఓ కేసులో చార్జ్‌షీట్ దాఖలు చేయడంతో పాటు కుటుంబ సభ్యులను అరెస్టు చేయకుండా ఉండేందుకు బాధితుడి నుంచి 5 లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. ఇందులో రూ.2 లక్షల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ బృందం సిఐ కనకయ్య నివాసంలో సోదాలు చేయగా రూ.33.97 లక్షలు నగదు తో పాటు ఆస్తులకు సంబంధించి దస్త్రాలు లభించాయి. సీఐ కనకయ్య, ఎస్ఐ సైదేశ్వర్‌ను అరెస్టు చేసిన అధికారులు న్యాయస్థానంలో హాజరుపరచగా వారికి కోర్టు రిమాండ్ విధించింది. వారిద్దరని చంచల్‌గూడ జైలుకు తరలించారు.రూ.60 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్? : దొంగతనం కేసులో అరెస్టైన నిందితులు పాండు, పరుశురాంకు కేసు లేకుండా చూస్తానని చెప్పి మెదక్ జిల్లా టెక్మాల్ ఎస్ఐ రాజేష్ రూ.80 వేలు లంచం డిమాండ్ చేసి మొదట రూ.30 వేలు తీసుకున్నాడు. మరో రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో పాండు, పరుశురాం ఏసీబీని ఆశ్రయించాడు. రూ.30 వేలు తీసుకుంటుండగా ఎస్ఐ ఏసీబీ దొరికిపోయాడు. ఒక దశలో తప్పించుకోవడానికి గోడ దూకి పొలాల్లోకి పారిపోతుండగా ఏసీబీ బృందం కిలోమీటరు మేర వెంబడించి మరీ పట్టుకుంది. అతను ఏసీబీకి చిక్కడంతో ఆ గ్రామంలో ప్రజలు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారుచైతన్యపురి పోలీస్‌స్టేష్ ఏఎస్ఐ పూసల బాలయ్య ఓ కేసులో సెక్షన్లు మార్చేందుకు బాధితుడి వద్ద నుంచి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.మాదాపూర్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ గంగాధర్ నోటీసు జారీ చేసేందుకు బాధితుడి దగ్గర రూ.50 వేలు స్వీకరిస్తుండగా దాడి చేసిన ఏసీబీ అధికారులు అతన్ని పట్టుకున్నారు.కొల్లూరు ఠాణా ఎస్ఐ రమేష్ ఓ కేసులో బాధితుడి వద్ద నుంచి రూ.20 వేల రూపాయలు లంచం తీసుకుంటూ దొరికిపోయాడు.నాగర్‌కర్నూలు జిల్లా తిమ్మాజీపేట ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి ఓ కేసులో రూ.20 వేలు లంచం తీసుకుంటూ చిక్కాడు.నిర్మల్ జిల్లాలోని మహ్మదా ఠాణా ఎస్ఐ అశోక్ 20 వేల రూపాయలు ఓ వ్యక్తి వద్ద నుంచి తీసుకుంటూ పట్టుబడ్డాడు.సిద్దిపేట్ ముస్తాబాద్ పోలీస్‌స్టేష్ ఎస్ఐ వెంకటేశ్వర్లు 15 వేల

# ఓఆర్ఆర్‌పై వాహనదారులకు సీపీ సజ్జనార్ కీలక సూచనలు

హైదరాబాద్, మే3 : హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ఒక ముఖ్య గమనిక చేశారు. ఇటీవల కాలంలో ఆగి ఉన్న వాహనాలను వెనుక నుంచి వేగంగా వచ్చే వాహనాలు ఢీకొట్టడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించడానికి పలు సూచనలు చేశారు. ఈ మేరకు సజ్జనార్ ఓ ప్రకటన విడుదల చేశారు.అనవసరంగా వాహనాలు ఆపొద్దు..వాహనాల బ్రేక్ డౌన్, మెడికల్ ఎమర్జెన్సీ వంటి బలమైన కారణాలు ఉంటే తప్ప, సెల్ఫీలు దిగడానికి లేదా విశ్రాంతి తీసుకోవడానికి వాహనాలను రోడ్డు పక్కన నిలపడం చట్టరీత్యా నేరమని.. అత్యంత ప్రమాదకరమని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఒకవేళ మీ వాహనం ఆగిపోతే, తక్షణమే



14449 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వీరు మీకు తగిన సహాయం అందించడమే కాకుండా, ఇతర వాహనదారులను అప్రమత్తం చేసే ఏర్పాట్లు చేస్తారని తెలిపారు.ఎడమ వైపు మాత్రమే నిలపాలి..అత్యవసర పరిస్థితిలో వాహనాన్ని నిలపాల్సి వస్తే, వేగంగా వచ్చే ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఎడమ వైపు ఉన్న లైన్‌లో మాత్రమే నిలపాలని సీపీ సజ్జనార్ సూచించారు. వాహనం ఆపినప్పుడు, వెనుక నుంచి వచ్చే వారికి కనీసం 50 నుంచి 100 ట్రయాంగిల్స్' లేదా ఇతర హెచ్చరిక గుర్తులను ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనం ఆపి ఉన్నంత సేపు హజార్డ్ లైట్లను (నాలుగు ఇండికేటర్లు) ఆన్ చేసి ఉంచడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని అన్నారు. వాహనాల వేగ పరిమితి గంటకు 120 కిలోమీటర్ల వరకు పెంచిన నేపథ్యంలో, ఒక్క చిన్న పొరపాటు కూడా భారీ ప్రాణ నష్టానికి దారితీసే అవకాశం ఉందని తెలిపారు. ఈ పాటించి మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడాలని సీపీ సజ్జనార్ సూచించారు.

# ఐపీఎల్ టికెట్ మాఫియా గుట్టురట్టు.. పోలీసుల విచారణలో షాకింగ్ విషయాలు



హైదరాబాద్, మే 3 : హైదరాబాద్‌లో ఐపీఎల్ సందడి నెలకొన్న వేళ, టికెట్ల బ్లాక్ మార్కెట్ దందాను మల్కాజ్‌గిరి ఎస్ఓటీ పోలీసులు గుట్టురట్టు చేశారు. ఈ ఆపరేషన్‌లో వెలుగుచూసిన అంశాలు క్రికెట్ అభిమానులను, క్రీడావర్గాలను విస్మయానికి గురిచేస్తున్నాయి. ఉప్పల్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌లకు ఉన్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని, కొంతమంది అక్రమ మార్గంలో టికెట్లను విక్రయిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ఈ క్రమంలో మల్కాజ్‌గిరి ఎస్ఓటీ పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి, టికెట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్నారు.పోలీసుల విచారణలో ఈ దందా వెనుక ఉన్న నెట్‌వర్క్ చూసి అధికారులు సైతం ఆశ్చర్యపోయారు. సాధారణంగా క్రికెట్ అసోసియేషన్ నిబంధనల ప్రకారం వివిధ క్లబ్ సెక్రె టరీలకు కాంప్లిమెంటరీ కోటా కింద టికెట్లు కేటాయిస్తారు. అయితే, ఈ టికెట్లే ఇప్పుడు బ్లాక్ మార్కె ట్‌కు ప్రధాన వనరుగా మారాయని పోలీసులు గుర్తించారు. అసలు ధర కంటే రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువ ధరకు (డబల్ రేట్లకు) ఈ టికెట్లను క్రికెట్ అభిమానులకు అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు.

# కరీంనగర్‌లో కాల్పుల కలకలం




కరీంనగర్, మే 3 : కరీంనగర్ నగర నడిబొడ్డున పట్టపగలే సాయుధ దోపిడీ జరగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రముఖ పీఎంజే (గ్రావీజీ) జ్యువెలరీ షోరూమ్ లక్ష్యంగా చేసుకుని దుండగులు జరిపిన ఈ కాల్పుల ఘటన స్థానికులను భయాందోళనకు గురిచేసింది.సినీ ఫక్కీలో దోపిడకరీంనగర్‌లోని ప్రధాన రహదారిపై ఉన్న పీఎంజే జ్యువెలరీ షాపులోకి (ఆదివారం) ఉదయం 10 గంటలకు నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. కస్టమర్ల ముసుగులో వచ్చిన వీరు, లోపలికి రాగానే ఆయుధాలు తీసి సిబ్బందిని బెదిరించారు.కాల్పల కలకలం..షాపు సిబ్బంది అడ్డుకోవడానికి ప్రయత్నించగా, దొంగలు తమ వద్ద ఉన్న తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల శబ్ధంతో షోరూమ్ లోపల ఉన్నవారంతా భయంతో పరుగులు తీశారు. దుండగుల దాడిలో ఐదుగురు షోరూమ్ సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. భద్రతా సిబ్బందిని, సేల్స్ మెన్‌లను భయభ్రాంతులకు గురిచేసిన దొంగలు, షోరూమ్‌లో ప్రదర్శనకు ఉంచిన భారీ మొత్తంలో బంగారు ఆభరణాలను దోచుకుని పారిపోయారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. ఇద్దరినీ కరీంనగర్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించగా.. మరో వ్యక్తి మధుకర్‌ను హైదరాబాద్‌కు తరలించారు.పోలీసుల చర్యలు..కాల్పుల ఘటన గురించి సమాచారం అందిన వెంటనే కరీంనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు షోరూమ్‌ను తమ ఆధీనంలోకి తీసుకుని క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. జ్యోతి నగర్ గల్లీ నుంచి పారిపోయే క్రమంలో దొంగలు బైకుపై నుంచి కిందపడ్డారు. కంగారులో రెండు బులెట్స్, ఒక మ్యాగజైన్‌ను అక్కడే వదిలేశారు. పోలీసులు దానిని స్వాధీనం చేసుకున్నారు.

# హైదరాబాద్ రూ. 2,500 కోట్లతో ఫ్లై ఓవర్లు.. ఐటీ కారిడార్ ట్రాఫిక్ కష్టాలకు చెక్

హైదరాబాద్ :ఐటీ కారిడార్‌లో వాహనదారుల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు సైబరాబాద్ నగరపాలక సంస్థ నడుం బిగించింది. 'హెచ్-సిటీ' ప్రాజెక్టులో భాగంగా రూ. 2,500 కోట్ల భారీ బడ్జెట్‌తో చేపట్టిన ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, రోడ్ల విస్తరణ పనుల పురోగతిని సీఎంసీ కమిషనర్ జి.సృజన శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సాఫీగా సాగేలా ప్రణాళికాబద్ధంగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. గడువులోగా వీటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ధీమా వ్యక్తం చేశారు.ప్రాజెక్టు కాలపరిమితిని వివరిస్తూ.. అమీన్‌పూర్ రోడ్డు విస్తరణ పనులను ఈ ఏడాది సెప్టెంబరు నాటికి పూర్తి చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. గచ్చిబౌలి ప్రాంతంలో అత్యంత కీలకమైన ట్రిపుల్ ఐటీ కూడలి, ఖాజాగూడ కూడలి వద్ద నిర్మిస్తున్న పైవంతెనలు



వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. కూకట్‌పల్లి ఐడీఎల్ చౌరస్తాలో ఇటీవల ప్రారంభమైన ఫ్లైఓవర్ నిర్మాణంతో పాటు కొండాపూర్ అంజయ్యనగర్ రోడ్డు విస్తరణ పనులు కూడా వేగంగా జరుగుతున్నా యని. వీటిని నిత్యం పర్యవేక్షిస్తున్నామని ఆమె పేర్కొన్నారుమౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు నగర పారిశుధ్యంపై కమిషనర్ కఠిన వ్యాఖ్యలు చేశారు. ఐటీ కారిడార్ పరిధిలోని రోడ్డు పక్కన వ్యాపారాలు చేసే వారు, బండ్లు, దుకాణాల వద్ద ఖచ్చితంగా చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశిం చారు. నగరపాలక సంస్థ సిబ్బంది వ్యాపారు లకు కూలీలు కాదని.. వారికి కనీస గౌరవం ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు. వ్యాపారులు తమ దుకాణాల వద్ద వెలువడే వ్యర్థాలను చెత్త డబ్బాల్లోనే వేయాలని, సిబ్బంది వచ్చి వాటిని సేకరిస్తారని తెలిపారు. ఒకవేళ రోడ్లపై చెత్త వేసినట్లు గుర్తిస్తే భారీ జరిమానాలు విధిస్తామని గట్టిగా హెచ్చరించారు.హెచ్-సిటీ ప్రాజెక్టు పూర్తయితే హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాని ్షయల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాల్లో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. సీఎంసీ పరిధిలో మౌలిక వసతుల కల్పనతో పాటు స్వచ్ఛతకు పెద్దపీట వేస్తున్నామని.. ఈ విషయంలో ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కమిషనర్ కోరారు. అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని, అధికారులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఇక హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ రోడ్ల టెండర్లపై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తీవ్రంగా ఖండించారు. టెండర్ల ప్రక్రియ ఇంకా పూర్తికాకముందే అసత్య ప్రచారాలు చేయడం సరికాదని ఆమె హితవు పలికారు. ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా అత్యంత పారదర్శకంగా, జాతీయ రహదారుల సంస్థ నిబంధనల ప్రకారమే టెండర్లు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. రూ.6,250 కోట్లతో చేపట్టనున్న 7,450 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం రాష్ట్ర గ్రామీ మార్చబోతోందని సీతక్క ధీమా వ్యక్తం చేశారు.

# విష్ణు 'జయ విజయు'లకు శాపం ఇచ్చిన సనకసనందనాదులు ఎవరు? వారి చరిత్రలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు ఇవే!



శ్రీ మహావిష్ణువు నివసించే వైకుంఠానికి ద్వార పాలకులుగా ఉన్న జయ విజయులు ఒకానొక సమయంలో కొందరు మహర్షులను వైకుంఠం లోనికి రానివ్వకుండా అడ్డుకుంటారు. అందుకు శిక్షగా వారు రాక్షసులుగా భూలోకం మీద జన్మించాలన్న శాపాన్ని పొందుతారు. వీరిని సంహరించేందుకు శ్రీ మహా విష్ణువు నరసింహునిగా, రామునిగా, కృష్ణునిగా అవతారాలను స్వీకరించాడు. ఇంతకీ ఆ జయ విజయులకు శాపం ఇచ్చి, పరోక్షంగా లోకకళ్యాణానికి కారణమైన వారు మరెవరో కాదు.. సనకసనందనాదులు! ఇంతకీ ఎవరీ సనకసనందనాదులు? వారి చరిత్ర ఏమిటో తెలుసుకుందాం.

**ఎవరీ సనకసనందనాదులు?**

చాలామంది సనకసనందనాదులు ఇద్దరనుకుంటారు. నిజానికి వీరు నలుగురు అన్నదమ్ములు. వారి పేర్లు సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతుడు. కొన్ని చోట్ల సనత్సుజాతుని పేరు బదులుగా సనాతన అన్న పేరు కనిపిస్తుంది. ఈ నలుగురు అన్నదమ్ములు బ్రహ్మ మానస పుత్రులు. ప్రాణులను సృష్టించే పనిని ప్రారంభించిన బ్రహ్మదేవుడు, తన పనిలో తోడుగా ఉంటారని తలంచి ఈ నలుగురినీ సృష్టించాడంట!

**బాల్యంలోనే బ్రహ్మజ్ఞానం**

బ్రహ్మదేవుని మానసం నుంచి పూర్తి సత్వగుణంతో ఆవిర్భవించిన సనకసనందనాదులు తమ జీవితాలను వైరాగ్యంలోనే గడిపేందుకు సిద్ధపడ్డారు. సనకసనందనాదులు బాల్యంలోనే వేదాలను ఔపోసన పట్టేశారు. బ్రహ్మజ్ఞానం లోని లోతులను దాటేశారు. బ్రహ్మచారులై లోక సంచారం చేస్తూ, తమకు తెలిసిన జ్ఞానాన్ని పంచుతూ ఉండేవారట. నిష్కల్మషమైన మనసు కలిగిన వారు కావడం చేత వీరి శరీరాలు ఎప్పుడూ బాల్యావస్థలో ఉండేవి. అంటే వారు ఎప్పుడూ కౌమార ప్రాయంలోనే ఉండేవారు. కానీ వృద్ధులైన వారికి సైతం ఆధ్యాత్మిక రహస్యాలు అందించగల జ్ఞాన వృద్ధులుగా పేరొందారు. నారదుడు, మార్కండేయుడు వంటి మహారుషులు సైతం వీరి నుంచి బోధను గ్రహించినవారే. పురాణ పురుషులుగా!రామాయ , భారత భాగవతంలో సనకసన ందనాదుల ప్రస్తావన ఉంటుంది. భాగవత పురాణం ప్రకారం వీరు భగవంతుని లీలావతారాలలో భాగం. రామాయణంలోని ఉత్తరకాండ లో సనకసనందనాదులు రాముని కలుసుకునే సన్నివేశం కనిపిస్తుంది. మహాభారతంలో అయితే జ్ఞాన బోధకులుగా వీరు పలుమార్లు కనిపిస్తారు. ఇలా సనకసనందనాదులు గురించి పురాణాలలో ఏవో ఒక ప్రస్తావనలు కనిపిస్తూనే ఉంటాయి. శివునికి పరీక్ష పెట్టిన సనకసనందనాదులుఅటు విష్ణు సంబంధమైన సాహిత్యంలోనూ, ఇటు శైవ సాహిత్యంలోనూ వీరి గురించి ఏవో ఒక గాథలు వినిపిస్తూనే ఉంటాయి. శివుడు దక్షిణామూర్తి గా అవతరించినప్పుడు, ఆయన జ్ఞానాన్ని పరీక్షించ దలచిన సనకసనందనాదులు అనేక క్లిష్టమైన ప్రశ్నలు వేశారట. కానీ పరమేశ్వరుడు వాటన్నింటినీ అలవోకగా జవాబు నివ్వడంతో సనకసనందాదులు వినమ్రతగా తమ ఓటమిని అంగీకరించారట.

**పుణ్య క్షేత్రాలతో ముడిపడిన వైనం**

మన దేశంలో పుణ్యక్షేత్రాలకు సంబంధించిన స్థల పురాణాలలో కూడా సనకసనందనాదుల తో ముడిపడిన కథలు ఎన్నో కనిపిస్తాయి. సనకసనందనాదులు పరమేశ్వరునికి పూజలు నిర్వహించుకునేందుకు వీలుగా వారి తండ్రి బ్రహ్మదేవుడు మానస సరోవరాన్ని సృష్టించాడని ఓ గాథ ప్రచారంలో ఉంది. అలాగే వీరు కొన్నాళ్లు తిరుమలలో తపస్సు చేసుకున్నారని, వారు తపస్సు ఆచరించిన ప్రదేశం సనకసనంద తీర్థంగా ప్రసిద్ధి చెందినదని తెలుస్తోంది. భక్తి భావానికి ప్రతీఇలా సనకసనందనాదుల ప్రస్తావనలు హైందవ ధర్మంలో అడుగడుగునా కనిపిస్తాయి. అన్నదమ్ముల అనుబంధానికి, భక్తితో కూడిన జ్ఞానానికి, వైరాగ్య భావనలకు, నిష్కల్మష జీవితానికీ ప్రతీకగా నిలిచే సనకసనందనాదుల గురించి ప్రతి నిత్యం స్మరించుకోవడం వలన అన్నదమ్ముల మధ్య సఖ్యత పెరుగుతుందని, సత్ప్రవర్తన, భగవద్ భక్తి వృద్ధి చెందుతాయని విశ్వాసం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.విష్ణు 'జయ విజయు'లకు శాపం ఇచ్చిన సనకసనందనాదులు ఎవరు? వారి చరిత్రలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు ఇవే!శ్రీ మహావిష్ణువు నివసించే వైకుంఠానికి ద్వార పాలకులుగా ఉన్న జయ విజయులు ఒకానొక సమయంలో కొందరు మహర్షులను వైకుంఠం లోనికి రానివ్వకుండా అడ్డుకుంటారు. అందుకు శిక్షగా వారు రాక్షసులుగా భూలోకం మీద జన్మించాలన్న శాపాన్ని పొందుతారు. వీరిని సంహరించేందుకు శ్రీ మహా విష్ణువు నరసింహునిగా, రామునిగా, కృష్ణునిగా అవతారాలను స్వీకరించాడు. ఇంతకీ ఆ జయ విజయులకు శాపం ఇచ్చి, పరోక్షంగా లోకకళ్యాణానికి కారణమైన వారు మరెవరో కాదు.. సనకసనందనాదులు! ఇంతకీ ఎవరీ సనకసనందనాదులు? వారి చరిత్ర ఏమిటో తెలుసుకుందాం.

**ఎవరీ సనకసనందనాదులు?**

చాలామంది సనకసనందనాదులు ఇద్దరనుకుంటారు. నిజానికి వీరు నలుగురు అన్నదమ్ములు. వారి పేర్లు సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతుడు. కొన్ని చోట్ల సనత్సుజాతుని పేరు బదులుగా సనాతన అన్న పేరు కనిపిస్తుంది. ఈ నలుగురు అన్నదమ్ములు బ్రహ్మ మానస పుత్రులు. ప్రాణులను సృష్టించే పనిని ప్రారంభించిన బ్రహ్మదేవుడు, తన పనిలో తోడుగా ఉంటారని తలంచి ఈ నలుగురినీ సృష్టించాడంట!

**బాల్యంలోనే బ్రహ్మజ్ఞానం**

బ్రహ్మదేవుని మానసం నుంచి పూర్తి సత్వగుణంతో ఆవిర్భవించిన సనకసనందనాదులు తమ జీవితాలను వైరాగ్యంలోనే గడిపేందుకు సిద్ధపడ్డారు. సనకసనందనాదులు బాల్యంలోనే వేదాలను ఔపోసన పట్టేశారు. బ్రహ్మజ్ఞానం లోని లోతులను దాటేశారు. బ్రహ్మచారులై లోక సంచారం చేస్తూ, తమకు తెలిసిన జ్ఞానాన్ని పంచుతూ ఉండేవారట. నిష్కల్మషమైన మనసు కలిగిన వారు కావడం చేత వీరి శరీరాలు ఎప్పుడూ బాల్యావస్థలో ఉండేవి. అంటే వారు ఎప్పుడూ కౌమార ప్రాయంలోనే ఉండేవారు. కానీ వృద్ధులైన వారికి సైతం ఆధ్యాత్మిక రహస్యాలు అందించగల జ్ఞాన వృద్ధులుగా పేరొందారు. నారదుడు, మార్కండేయుడు వంటి మహారుషులు సైతం వీరి నుంచి బోధను గ్రహించినవారే. పురాణ పురుషులుగా! రామాయణ, భారత భాగవతంలో సనకసనందనాదుల ప్రస్తావన ఉంటుంది. భాగవత పురాణం ప్రకారం వీరు భగవంతుని లీలావతారాలలో భాగం. రామాయణంలోని ఉత్తరకాండ లో సనకసనందనాదులు రాముని కలుసుకునే సన్నివేశం కనిపిస్తుంది. మహాభారతంలో అయితే జ్ఞాన బోధకులుగా వీరు పలుమార్లు కనిపిస్తారు. ఇలా సనకసనందనాదులు గురించి పురాణాలలో ఏవో ఒక ప్రస్తావనలు కనిపిస్తూనే ఉంటాయి. శివునికి పరీక్ష పెట్టిన సనకసనందనాదులుఅటు విష్ణు సంబంధమైన సాహిత్యంలోనూ, ఇటు శైవ సాహిత్యంలోనూ వీరి గురించి ఏవో ఒక గాథలు వినిపిస్తూనే ఉంటాయి. శివుడు దక్షిణామూర్తి గా అవతరించినప్పుడు, ఆయన జ్ఞానాన్ని పరీక్షించ దలచిన సనకసనందనాదులు అనేక క్లిష్టమైన ప్రశ్నలు వేశారట. కానీ పరమేశ్వరుడు వాటన్నింటినీ అలవోకగా జవాబు నివ్వడంతో సనకసనందాదులు వినమ్రతగా తమ ఓటమిని అంగీకరించారట.

పుణ్య క్షేత్రాలతో ముడిపడిన వైనం

మన దేశంలో పుణ్యక్షేత్రాలకు సంబంధించిన స్థల పురాణాలలో కూడా సనకసనందనాదుల తో ముడిపడిన కథలు ఎన్నో కనిపిస్తాయి. సనకసనందనాదులు పరమేశ్వరునికి పూజలు నిర్వహించుకునేందుకు వీలుగా వారి తండ్రి బ్రహ్మదేవుడు మానస సరోవరాన్ని సృష్టించాడని ఓ గాథ ప్రచారంలో ఉంది. అలాగే వీరు కొన్నాళ్లు తిరుమలలో తపస్సు చేసుకున్నారని, వారు తపస్సు ఆచరించిన ప్రదేశం

# రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి కొత్త మోడల్? వస్తోంది- కంపెనీ వదిలిన టీజర్ చూశారా?





మోటార్‌సైకిల్ తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ తన అప్డేటెడ్ "2026 రాయల్ ఎన్‌ఫీల్డ్ గెరిల్లా 450" మోడల్‌ను మార్చి 27న భారత మార్కెట్లో విడుదల చేయనుంది. ఈ అప్డేటెడ్ మోటార్‌సైకిల్‌లో కొత్త ఎలక్ట్రానిక్ ఫీచర్లను పొందుపరుస్తారని, ఇది దాని ప్రజాదరణను మరింత పెంచడంలో సహాయపడుతుందని భావిస్తున్నారు.ఫీచర్ల పరంగా చూస్తే, కంపెనీ క్రూయిజ్ కంట్రోల్ అండ్ ట్రాక్షన్ కంట్రోల్ వంటి ఎలిమెంట్?లను కూడా చేర్చవచ్చు. తద్వారా ఈ రోడ్‌స్టర్ సుదూర ప్రయాణాలకు మరింత సామర్థ్యాన్ని జోడించవచ్చు. ఇంకా ఈ మోటార్‌సైకిల్‌లో క్విక్‌షిఫ్టర్‌ను కూడా అమర్చవచ్చు. ఇది క్లచ్ లేకుండా గేర్లు మార్చడానికి వీలు కల్పిస్తూ, రోజువారీ ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తుంది.

ప్రయాణ సౌకర్యంపై ప్రత్యేక దృష్టి: మోటార్‌సైకిల్ వెనుక సస్పెన్షన్‌కు చేసే మార్పులు, ముఖ్యంగా గరుకుగా లేదా ఎగుడుదిగుడుగా ఉన్న రోడ్లపై, ప్రయాణ నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా మరింత కచ్చితమైన హ్యాండ్లింగ్, మెరుగైన ఫీడ్‌బ్యాక్‌ను అందించే లక్ష్యంతో, అప్డేటెడ్ హ్యాండిల్‌బార్లు లేదా అప్‌సైడ్-డౌన్ ఫోర్క్‌లను చేర్చడం ద్వారా ముందు సస్పెన్షన్ సెటప్‌లో కూడా సర్దుబాట్లు చేయవచ్చుఈ మోటార్‌సైకిల్ మొత్తం హార్డ్‌వేర్ లేఅవుట్ మారకుండా ఉంటుందని అంచనా. అయినప్పటికీ, దీనికి మరింత రోడ్-ఫోకస్డ్ టైర్లను అమర్చవచ్చు. ఈ బైక్ 17-అంగుళాల అల్లాయ్ వీల్స్‌ను ఉపయోగించడం -పర్పస్ సెటప్‌తో పోలిస్తే కొత్త టైర్లు తారు రోడ్లపై మెరుగైన పట్టు, స్థిరత్వాన్ని అందించగలవు.

ఇంజిన్, హార్డ్‌వేర్: యాంత్రికంగా, 2026 రాయల్ ఎన్‌ఫీల్డ్ గెరిల్లా 450లో ఎలాంటి మార్పులు ఉండవు. ఇది అదే 452సీసీ, సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌ను ఉపయోగిస్తుంది. ఈ ఇంజిన్ 8,000 ఆర్‌పీఎం వద్ద 39.5 హెచ్‌పీ శక్తిని, 5,500 ఆర్‌పీఎం వద్ద 40 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. ఇది 6-స్పీడ్ గేర్‌బాక్స్?తో వస్తుంది.ఈ ఇంజిన్?ను స్టీల్ ట్విన్-స్పార్ ఫ్రేమ్‌లో అమరి ఉంటుంది, దీనికి ముందువైపు టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుకవైపు ప్రీలోడ్-అడ్జస్టబుల్ మోనోషాక్ సపోర్ట్‌గా ఉంటాయి. బ్రేకింగ్ కోసం, రెండు చక్రాలపై డిస్క్ బ్రేకులు ఉంటాయి. ఈ రెండింటికీ డ్యూయల్-ఛానల్ ఏబీఎస్ సపోర్ట్ ఉంటుంది.

ధర ఎంత ఉండొచ్చు?: ధర విషయానికి వస్తే, ఈ రోడ్‌స్టర్ బైక్ అధికారిక ధర దాని ఆవిష్కరణ సమయంలోనే వెల్లడికానుంది. అయితే, ప్రస్తుత మోడల్ ఎక్స్-షోరూమ్ ధరరూ. 2.56 లక్షలతో పోలిస్తే, ఈ అప్డేటెడ్ మోడల్ ధర సుమారు రూ. 5,000 నుంచి రూ. 7,000 వరకు అధికంగా ఉండవచ్చు.

# తీర్థయాత్రలు వయసు మళ్లిన వారే చేయాలా అసలు పురాణాలు చెప్పే నిజం ఏంటి?




హిందూ సంప్రదాయంలో పూజలకు, వ్రతాలకు ఎంత గొప్ప స్థానం ఉందో తీర్థయాత్రలకు కూడా అంతే గొప్ప స్థానముంది. తీర్థయాత్రల వల్ల పుణ్యం, పురుషార్థం దక్కుతాయి. ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు తీర్థయాత్రలు చేయాలని పురాణాలు చెబుతున్నాయి. పురాణ పురుషులెందరో తీర్థయాత్రల వలన ముక్తి పొందారని తెలుస్తోంది. ఈ సందర్భంగా తీర్థయాత్రలు ఎందుకు చేయాలి? తీర్థయాత్రలు వయసు మళ్లిన వారే చేయాలా? అనే ఆసక్తికరమైన విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**తీర్థయాత్రలు ఎవరు చేయాలి?**

సాధారణంగా క్షేత్ర దర్శనం అనేది వయసుమళ్లిన వాళ్లు మాత్రమే చేయాలని అనుకుంటూ ఉంటారు. నిజానికి పుణ్య తీర్థాలు వయసులో ఉండగానే దర్శించాలి. ఆ జ్ఞాపకాలు పంచే అనుభూతిని వయసుమళ్లిన తరువాత అనుభవించాలి. వయసు మళ్లిన తరువాత కావాల్సినంత సమయం ఉంటుంది కానీ శరీరం సహకరించకపోవచ్చు. ఒంట్లో సత్తువ ఉన్నప్పుడు దివ్య క్షేత్రాలు దర్శిస్తూ పుణ్యం సంపాదించుకోవాలి.

**తీర్థయాత్రలు ఆవశ్యకత**

సర్వాంతర్యామి అయిన భగవంతుని వెదుక్కుంటూ అంతంత దూరాలు వెళ్లడం అవసరమా? అనుకునేవారు లేకపోలేదు. దేవుడు అడుగడుగునా వున్నాడు నిజమే కానీ పుణ్య క్షేత్రాలకు స్థల మహాత్మ్యం ఉంటుంది. దేవతలు, ఋషులు, మహా పురుషుల పాద ధూళితో ఆ ప్రదేశాలు మరింత పవిత్రమమై ఉంటాయి. అక్కడి నీరు ఎన్నో ఔషధ గుణాలు సంతరించుకుని ఉంటుంది. అందుకే పుణ్యక్షేత్రాల సందర్శనకు భారతీయ సంప్రదాయం పెద్ద పీట వేసింది.

**పురాణ పురుషులు చేసిన తీర్థయాత్రలు**

వనవాసం సమయంలో పాండవులు శ్రీకృష్ణుని ఆదేశం మేరకు అనేక పుణ్యక్షేత్రాలు సందర్శించినట్లుగా మహా భారతంలో వివరించి ఉంది. అలాగే పరశురాముడు, ఇతర పురాణ పురుషులు, మహర్షులు ఎందరో తీర్థయాత్రలు చేసి ముక్తిని పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీరాముడు కూడా రావణ సంహారం తరువాత బ్రహ్మహత్యా దోషం పోగొట్టుకోవడానికి అనేక తీర్థయాత్రలు చేసినట్లుగా తెలుస్తోంది. సాక్షాత్తు పరమశివుడే బ్రహ్మ శిరస్సు ఖండించిన పాపాన్ని పోగొట్టుకోవడానికి బ్రహ్మ కపాలం చేత ధరించి అనేక పుణ్యక్షేత్రాలు దర్శించినట్లుగా శివపురాణంలో వివరించి ఉంది. మహాభారతంలో కురుక్షేత్ర యుద్ధానికి ముందు బలరాముడు కూడా తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా వివరించి ఉంది.

**చరిత్ర చెప్పిన సత్యం**

ఇలా మన పురాణాలు, ఇతిహాసాల్లో తీర్థయాత్రలు చేస్తూ మోక్షాన్ని పొందిన వారు అనేకమంది కనిపిస్తారు. రామాయణంలో అంధులైన తన తల్లిదండ్రులను కావడిలో మోసుకుని వెళ్తూ తీర్థయాత్రలు చేయించిన శ్రవణ కుమారుని కథ మనందరికీ తెలిసిందే! అలాగే మనుచరిత్రలో సిద్ధుడు తీర్థయాత్రలు చేసి కేదారేశుని, హింగులాంబిక దేవిని దర్శించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఇలా తీర్థయాత్రలతో ముక్తి పొందిన వారి గురించి మన పురాణేతిహాసాలు వివరిస్తున్నాయి.

**పుణ్యం - పురుషార్థం**

ఆధ్యాత్మిక చింతన పెంచే తీర్థయాత్రలు పుణ్యపురుషార్థాల సాధనకు సోపానాలు. యాత్రల ద్వారా పుణ్యం లభిస్తుందన్న విషయం తెలిసిందే! అయితే పురుషార్థం అంటే ఏమిటి? వివిధ ప్రాంతాలను సందర్శించడం ద్వారా ఆయా ప్రాంతాల ప్రజల జీవన విధానాలు, ఆ ప్రాంతాల సామాజిక ఆర్థిక పరిస్థితులపై అవగాహన కలుగుతుంది. అంతేకాదు తీర్థయాత్రలు చేసే సమయంలో ఇతర యాత్రికులతో కలిసిమెలిసి ఉండడం వలన సామాజిక సంబంధాలు కూడా మెరుగు పడతాయి. దీనినే పురుషార్థం అంటారు.

**పఠనం, శ్రవణం కూడా మోక్ష కారకము!**

తీర్థక్షేత్రాలను దర్శించడం మాత్రమే కాదు వాటి గురించిన విశేషాలు చదవడం, ఇతరులకు ఆ వివరాలు వివరించి చెప్పడం, ఇతరుల ద్వారా క్షేత్ర మహత్యాన్ని వినడం వంటివి కూడా మోక్ష కారకలే అని శాస్త్రం చెబుతోంది.

**దర్శనీయ స్థలాలు**

ఇక మన దేశంలో తీర్థయాత్రలు గా భావించే పుణ్య ప్రదేశాలు అనేకం ఉన్నాయి. అలాంటి దర్శనీయ స్థలాల్లో ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, పంచారామాలు, చార్ ధామ్, పంచభూత క్షేత్రాలు మొదలైనవి ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా హిందువుగా జన్మించిన ప్రతి ఒక్కరు సప్త మోక్ష ధామాలుగా ప్రసిద్ధి చెందిన అయోధ్య, మథుర, కంచి, మాయ, అవంతి, కాశీ, ద్వారకా అనే సప్త మోక్ష క్షేత్రాలను తప్పకుండా దర్శించాలని అంటారు.

**తీర్థయాత్రల్లో ఎలా మెలగాలి?**

పుణ్యం కోసం చేసే తీర్థయాత్రలలో ఎలా నడుచుకోవాలో మన ధర్మశాస్త్రం చెప్పింది. తీర్థయాత్రలు చేసే సమయంలో అసూయ, ద్వేషం, అసత్యం అనే దుర్గుణాలను విడిచి పెట్టాలి. శక్తికొద్దీ దానధర్మాలు లభిస్తాయి. అదే ముక్తిమార్గం.

**శుభం భూయాత్!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. న్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# పవర్‌ఫుల్ కషాయం మావ.. ఉదయాన్నే తాగితే ఆ సమస్యలన్నీ మటుమాయమే..

జామ చెట్టు భారతీయ సంస్కృతిలో ఒక అమృత ఫలంగా ప్రసిద్ధి చెందింది. దీనిని సంస్కృతంలో అమృత ఫలం అని కూడా పిలుస్తారు. జామ మొక్క ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. కేవలం పండ్లు మాత్రమే కాకుండా, దీని ఆకులు, బెరడు, వేర్లు కూడా ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. జామను బొటానికల్‌గా సిడియం గ్వాజావా అని అంటారు. ఇది మెర్టేసి కుటుంబానికి చెందిన వృక్షం. జామ ఆకుల్లోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషజామ ఆకులు గా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోయం వంటి పోషకాలతో నిండిన సహజ ఔషధం ఎన్నో సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తాయి. ఇవి మధుమేహాన్ని నియంత్రించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, అతిసారం (డయేరియా) తగ్గించడంలో, కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడంలో.. రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..జామ -- ఆరోగ్యానికి చిరునామా అని చెప్పొచ్చుంటున్నారు. జామ చెట్లు భారతదేశంలో ముఖ్యంగా ఉష్ణమండల, ఉప ఉష్ణమండల ప్రాంతాలలో పెరుగుతాయి. ఇప్పుడు.. అన్ని ప్రాంతాల్లోనూ ఏడాది పొడువునా తక్కువ ధరకే లభిస్తున్నాయి.. జామ ఉపయోగించి.. ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు..ముఖ్యంగా జామ ఆకులు విరేచనాలు, దంత నొప్పులు వంటి సమస్యలకు ఆయుర్వేదం ప్రకారం, జామ ఆకులు శోధనివారణిగా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోని ఇన్ఫెక్షన్లను తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. విరేచనాలను తగ్గించేందుకు ఒక పిడికెడు జామ ఆకులను 100 మిల్లీలీటర్ల నీటిలో వేసి 25 మిల్లీలీటర్ల వరకు మరిగించి కషాయం చేసుకుని తజామ ఆకులు శోధనివారణిగా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోగవచ్చు.దంత నొప్పికి కొన్ని జామ ఆకులను నమిలి, ఆ పేస్ట్‌ను నొప్పి ఉన్న పంటిపై ఉంచడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల్లోని యాంటీ ప్లేక్ గుణాలు నోటి ఆరోగ్యానికి తోడ్పడతాయి.జామ ఆకులకి యాంటీ ప్లేక్ లక్షణాలు.. ఇది నోట్లో ఉండే హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేసి, దంతాల మీద పేరుకుపోయే ప్లేక్‌ను తగ్గిస్తుంది. దీనితో దంత నొప్పి, నోటి సంబంధిత సమస్యలు తగ్గుతాయి.జామాకుల కాషాయం.. మధుమేహంలో మంచిగా పనిచేస్తుం ది. షుగర్ ను కంట్రోల్ ఉంచుత ుంది. అంతేకాకుండా.. కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో.. రోగనిరోధక శక్తిని పెంచడంలో పనిచేస్తుంది.ఈ అద్భుమైన జామ మొక్క ఆకులను మనం ఉపయోగించుకుని ప్రయోజనాలను పొందవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. దీనికోసం ఉదయాన్నే పరగడుపున ఆకుల కాషాయాన్ని తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు. అయితే.. ఏమైనా సమస్యలతో బాధపడుత ుంటే.. జామాకుల కాషాయం ఉపయోగించే ముందు వైద్య నిపుణులను సంప్రదించండి..

# దొంగతనాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు

- సీఐ చరమందరాజ సరికొత్త ప్రయోగం...
పొలాలకు సోలార్ నిఘా....
- పంట పొలాల్లో సోలార్ నిఘా ..
దొంగతనాలకు ఇకపై సైనర్ దెబ్బ.,....




గరిడేపల్లి : మే 03, :పంట పొలాల్లో దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు హుజూర్నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. ఆదివారం మండలంలోని అప్పన్నపేట గ్రామంలో కీతవారిగూడెం శివారులో ఉన్న బృందావన్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఇటీవల కీతవారిగూడెం అప్పన్నపేట గ్రామంలో శివారులో పంట పొలాల్లో రైతులకు సంబంధించిన మోటర్లు, కేబుల్ వైర్లు దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టే భాగంలో ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రాత్రి వేళ పంట పొలాల్లో యంత్ర పరికరాలు, మోటార్లు, స్టార్టర్ల దొంగతనాలతో బెంబేలెత్తిపోతున్న అన్నదాతలకు సాంకేతికత అండగా నిలిచింది. వరుస దొంగతనాలను అరికట్టేందుకు నేతృత్వంలో పోలీసులు సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. వ్యవసాయ క్షేత్రాల్లో సొంత ఖర్చులతో ప్రత్యేక సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రైతులకు భరోసా కల్పించారు.వ్యవసాయ క్షేత్రాల్లో ఈ వ్యవస్థ పనితీరును సీఐ స్వయంగా రైతులకు వివరించారు. దొంగతనాల భయంతో రాత్రంతా పొలాల వద్దే జాగారం చేయాల్సిన అవసరం ఇకపై ఉండదని ఆయన పేర్కొన్నారు. పోలీసుల చొరవతో ఏర్పాటు చేసిన ఈ సాంకేతిక నిఘాపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇతర ప్రాంతాల్లోని రైతులు కూడా తమ పొలాల్లో ఇలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆస్తి నష్టాన్ని నివారించుకోవచ్చని ఈ సీసీ కెమెరాలు సోలార్ ద్వారా పనిచేసే విధంగా ఏర్పాటు చేసినట్లు సీఐ రైతులకు వివరించారు. వ్యవసాయానికి సంబంధించిన మోటర్లు, కేబుల్ వైర్, ట్రాక్టర్ వీల్స్, ట్రాక్టర్ కు సంబంధించిన గొర్రు, కల్టివేటర్లు లాంటి వస్తువులకు భద్రత కల్పించేందుకుగాను ఈ సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ఆయన వివరించారు. స్థానికుల సహకారంతో దొంగతనాలను అరికట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్,, పోలీస్ సిబ్బంది, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర చిన్న తిరుపతి లో అపచారంపై భక్తుల ఆందోళన




పార్వతిపురం మన్యం జిల్లా, సాలూరు, మే 3,
గరుగుబిల్లి మండలం లో "ఉత్తరాంధ్ర చిన్న తిరుపతి" గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి లో స్వయంభువు గా వెలసిన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అపచారం జరిగింది. 52 ఏళ్లుగా విశేష పూజలు అందుకున్న శ్రీ తోటపల్లి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ఆర్ అండ్ బి రోడ్డున ఒక షెడ్డులో తాళాలు వేసి బంధించిన వైనం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది. విగ్రహాన్ని తిరిగి గర్భగుడిలో ప్రతిష్ట చేయాలని శనివారం స్వామివారి భక్తులు ఆందోళన ప్రకటించారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు చర్యలు తీసుకోవాలని వారఫ్ రెడ్డి శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో పలు హిందూ సంఘాల వారు భక్తులు పాల్గొన్నారు.

# వైద్య పరీక్షలను ఏడాదికి ఒకసారి చేయించుకుంటే సరిపోదా..



ప్రస్తుత జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు వేగంగా పెరుగు తున్నాయి. ఈ నేపథ్యంలో కేవలం సంవత్సరానికి ఒకసారి చేసే హెల్త్ చెకప్‌లపై మాత్రమే ఆధారపడడం సరిపోదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో ఏదైనా అసహజ లక్షణం కనిపించినప్పుడు లేదా ఏదో తేడాగా ఉంది అనే భావన కలిగినప్పుడు, తదుపరి వార్షిక పరీక్ష వరకు వేచి ఉండకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని వారు సూచిస్తున్నారు. ప్రత్యేకంగా కుటుంబంలో ఇప్పటికే వ్యాధుల చరిత్ర ఉన్నవారు లేదా మధుమేహం, రక్తపోటు వంటి రిస్క్ ఫ్యాక్టర్స్ ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి వారికి వైద్యులు ప్రతి 3 నుంచి 6 నెలలకు ఒకసారి పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఇది వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రించడానికి సహాయం౦దుతుంది .ప్రివెంటివ్ అవేర్‌నెస్..అదే విధంగా ప్రివెంటివ్ అవేర్‌నెస్ అంటే కేవలం టెస్టులు చేయించుకోవడం మాత్రమే కాదు, శరీరాన్ని అర్థం చేసుకోవడం, చిన్న మార్పులను గుర్తించడం, సమయానికి చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమైనవి. జీవనశైలి సంబంధిత వ్యాధులను తొలిదశలో గుర్తిస్తే, వాటిని నియంత్రించడం లేదా కొన్ని సందర్భాల్లో పూర్తిగా తగ్గించడం కూడా సాధ్యమవుతుంది.
ప్రతి ఏడాది చేయించుకోవాలి..వార్షిక హెల్త్ చెకలు ఆరోగ్య స్థితి గురించి ఒక సమగ్ర దృశ్యాన్ని ఇస్తాయి. కానీ అవి ఒక్కటే సరిపోవు. నిజమైన ఆరోగ్య సంరక్షణ రోజువారీ జీవనశైలిలో తీసుకునే నిర్ణయాలు, అలవాట్లు, శరీరంలో మార్పులను గమనించే శ్రద్ధలో ఉంటుంది.కాబట్టి ప్రతి ఏడాది హెల్త్ చెకప్ చేయించుకోవడం మంచిదే. అయితే అదే ఒక్కటిపై ఆధారపడకుండా, ఏడాది పొడవునా శరీర సంకేతాలను గమనిస్తూ, అవసరమైనప్పుడు వెంటనే స్పందించడం ఎంతో ముఖ్యం. ఎందుకంటే జీవనశైలి వ్యాధుల విషయంలో అప్రమత్తతే ఆరోగ్యానికి నిజమైన రక్షణగా నిలుస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

# లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే వేయాల్సిన యోగాసనాలు ఇవి..



ఆధునిక జీవనశైలిలో కాలుష్యం, అసమయ భోజనం, కూర్చుని పనులు చేయడం వల్ల కాలేయం (లివర్) ఆరోగ్యం దెబ్బతింటోంది. సాధారణంగా లివర్ ఆరోగ్యం గురించి మాట్లాడినప్పుడు ఆహారంపై ఎక్కువ దృష్టి పెడతారు. అయితే నిత్య జీవితంలో చేసే చిన్న వ్యాయామం కూడా లివర్‌ను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. లివర్ శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ఇది విషపదార్థాలను తొలగించడం, పోషకాలను ప్రాసెస్ చేయడం, మెటబాలిజాన్ని నియంత్రించడం, జీర్ణక్రియకు సహాయం చేయడం వంటి అనేక పనులు చేస్తుంది. కానీ ఎక్కువసేపు కూర్చోవడం, శారీరక శ్రమ లేకపోవడం, అధిక కేలరీల ఆహారం తీసుకోవడం వల్ల నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు యువతలో కూడా పెరుగుతున్నాయి.వారానికి 150 నుంచి 200 నిమిషాలు..నిపుణుల ప్రకారం, వారానికి కనీసం 150-200 నిమిషాల మోస్తరు వ్యాయామం చేయడం లివర్ ఆరోగ్యానికి అవసరం. అయితే గంటల పాటు జిమ్‌లో గడపాల్సిన అవసరం లేదు. ప్రతిరోజూ కేవలం 5-10 నిమిషాల చిన్న వ్యాయామం కూడా మంచి ఫలితాలు ఇస్తుంది. ఈ క్రమంలో సులభంగా చేయగల చిన్న వ్యాయామాల రొటీన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మొదటగా 2-3 నిమిషాల పాటు వేగంగా నడవడం (బ్రిస్క్ వాకింగ్) చేయాలి. ఇది రక్తప్రసరణను మెరుగుపరచి మెటబాలిజాన్ని ప్రారంభిస్తుంది. దీని వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం తగ్గుతుంది. తర్వాత 1-2 నిమిషాల పాటు కపాలభాతి ప్రాణాయామం చేయాలి. వేగంగా శ్వాసను బయటకు వదిలే ఈ శ్వాస వ్యాయామం పొట్టలోని అవయవాలను ఉత్తేజపరుస్తుంది. దీని వల్ల జీర్ణక్రియ మెరగవడం, డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు సహాయం జరుగుతుంది. అయితే హై బీపీ వంటి సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకుని మాత్రమే చేయాలి.భుజంగాసనం..అనంతరం భుజంగాసనం చేయడం మంచిది. పొట్టపై పడుకుని పై భాగాన్ని పైకి ఎత్తే ఈ యోగాసనం లివర్ ప్రాంతానికి రక్తప్రసరణను పెంచుతుంది. అలాగే పవన ముక్తాసనం చేయడం ద్వారా జీర్ణక్రియ మెరుగవుతుంది, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. ఇవి పరోక్షంగా లివర్ ఆరోగ్యానికి సహాయపడతాయి. ఈ చిన్న వ్యాయామాల వల్ల శరీరంలో ఇన్సులిన్ స్పందన మెరుగవుతుంది, కొవ్వు నిల్వ తగ్గుతుంది, రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుంది. ఇవన్నీ లివర్ సంబంధిత వ్యాధులను నివారించడంలో కీలకమైన అంశాలు.నిరంతరత ముఖ్యం. .ముఖ్యమైన విషయం తీవ్రత కాదు, నిరంతరత. రోజూ కొద్దిసేపు చేసే వ్యాయామం, వారానికి ఒకసారి చేసిన కఠిన వ్యాయామం కంటే ఎక్కువ ప్రయోజనం ఇస్తుంది. క్రమంగా చేయడం ద్వారా మాత్రమే దీని ఫలితాలు కనిపిస్తాయి. ఇక ఈ వ్యాయామాలతోపాటు కొన్ని చిన్న అలవాట్లు పాటించడం కూడా అవసరం. తగినంత నీరు తాగడం, ఫైబర్, ప్రోటీన్ ఉన్న ఆహారం తీసుకోవడం, ప్రాసెస్ చేసిన మెరుగుపరుస్తాయి.

# పోత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 2006-2007 బ్యాచ్ ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



ఓదెల :మే 03 : పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 2006-07 విద్యాసంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఒకే వేదికపై కలుసుకున్నారు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకొని చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాల రోజుల అనుభవాలు, గురువుల బోధన, ఆటలు, స్నేహ బంధాలు గురించి చర్చించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. సందర్భంగా తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైన సహకారం అందించేందుకు ముందుకు రావాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. సమ్మేళనం పాత స్నేహాలను మళ్లీ వెలిగించి, బంధాలను మరింత బలపరి చింది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు





గుర్రంపోడు , మే 3 :గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో ఎంఈసి , సీఈసి గ్రూపుల్లో అడ్మిషన్లు ప్రారంభ మయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారూక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ఎస్సెస్సీలో ఉత్తీర్ణులైన ముస్లిం, బౌద్ధ, క్రిస్టియన్, సిక్కు, విద్యార్థులు ఓసీ- 2, ఎస్సీ-2, ఎస్టీ-2, బీసీ- 5 నాన్ మైనారిటీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మైనారిటీలకు ఎంఈసీ, సీయిసి గ్రూప్ లలో సీట్లు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9985808900, 8464850954 ఫోన్ నంబర్లో సంప్రదించాలని సూచించారు.

# అగరగూడ లో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

- పోలీస్ పత్రిక బృందం ఆధ్వర్యంలో....





కొమరంభీమ్ ఆసిఫాబాద్ :మే 03: కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలం అగర్ గూడ గ్రామంలో పోలీస్ శాఖ,పత్రిక బృందం ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ మ్యాచ్‌కు కాగజనగర్ రూరల్ సీఐ కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై ఆటలో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహి ంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్-- ప్రజల మధ్య స్నేహపూర్వక వాతా వరణం పెంపొందించేందుకుఇలాంటి కార్య కమాలు దోహదపడతాయని తెలిపారు. క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా పరస్పర ఐక్యతను పెంచుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనిల్ కుమార్, పాత్రికేయ మిత్రులు, గ్రామ సర్పంచులు, స్థానిక నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొని మ్యాచ్‌ను ఆసక్తిగా వీక్షించారు. క్రీడాకారులు ఉత్సాహంగా ఆడుతూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి: సాలూరు టౌన్ సిఐ బొమ్మిడి అప్పలనాయుడు



పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మే 3,
సాలూరు టౌన్ ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వద్ద ఆదివారం హెల్మెట్ ధరించే ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన వారిపై కేసులు నమోదు చేసి, గరిష్టంగా రూ.1,035/- వరకు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. హెల్మెట్ ధరించిన వారిని ప్రోత్సహిస్తూ కూల్ డ్రింక్స్ అందజేశారు.
జనవరి 2026 నుండి ఇప్పటివరకు 23 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా, వారికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించబడింది. కొంతమందిని జైలుకు పంపించడమైంది . ఇప్పటి వరకు పట్టణ పరిధి లో 65 ఓపెన్ డ్రింకింగ్, 13 ఓవర్ లోడ్, 250 టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేయబడ్డాయి.
ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సాలూరు టౌన్ పోలీసులు సూచించారు.?

# సాలూరు వయా విశాఖపట్నం రైలు కోసం వినతిపత్రం



పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మే 3, :కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుని శ్రీకాకుళంలో వారి గృహంలో కలిసి సాలూరు విశాఖపట్నం రైలు గురించి వినతి పత్రం సమర్పించడం జరిగింది. సాలూరు హైందవ ధర్మసేన సభ్యుడిగా వెంకట రమణా రావు విక్రమ ఈ లేఖను ఇచ్చి సాలూరు హైందవ ధర్మసేన యాక్టివిటీస్ గురించి కూడా వివరించారు. మినిస్టర్ వైజాగ్ సాలూరు రైలు విషయంలో సానుకూలంగా స్పందించి వెంటనే ఫాలోఅప్ చేయవలసిందిగా వారి సిబ్బందికి సూచించారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# అకాల వర్షం-రైతన్న అతలాకుతలం

**-తడిసి ముద్దయిన ధాన్యరాశులు,**
**-నేలరాలిన మామిడికాయలు,**
**-లబోదిబోమంటున్న రైతన్నలు**



పెద్ద వంగర, : అకాల వర్షానికి రైతన్నలు అతలాకుతలమయ్యారు. మండల ంలోని వడ్డెకొత్తపల్లి,పోచారం గ్రామాలతోటి పాటు మరికొన్ని గ్రామాలలో ఆదివారం ఉద యం నుంచి బీభత్సమైన ఎండ కొడుతూనే మ ధ్యాహ్న సమయంలో ఉరుములు మెరు పులతో గాలి దుమారం నడుమ బీభత్సమైన వర్షం కురిసింది గాలి దుమాన దుమారానికి మామిడి తోటలో కాయలు రాలిపోయాయి చేతి కంది పంట నేలపాలు కావడానికి చూసి రైతులు తలలు పట్టుకుంటున్నారు. అదేవిధంగా ఆకారణంగా వచ్చిన వర్షానికి కొనుగోలు కేంద్రాలలో ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడం వల్లనే ధాన్యం నీళ్ల పాలయిందని ఇప్పటికైనా ప్రభుత్వం రైతన్నల పట్ల దయతలిచి కొనుగోలు వేగవంతం చేయాలని కోరుకున్నారు. తడిసి ముద్దయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు

# తెలంగాణ ప్రగతికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- మే 10న ప్రధాని మోడీ బహిరంగ సభ**
**- వాల్ రెంటింగ్స్ ప్రారంభించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**




వరంగల్ , :మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ మే 10, 2026న తెలంగాణలో పర్యటించనున్న నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు ప్రాంతంలో ఈరోజు బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గోడలపై రాతల ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని మోడీ గారి ఈ పర్యటనలో దాదాపు ?7,823 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఇందులో కాజీపేట-విజయవాడ మూడో రైల్వే లైన్, జాతీయ రహదారి ప్రాజెక్టులు (మహబూబ్ నగర్ ప్రాంతంలో), ఎయిమ్స్ బీబీనగర్, మరియు మల్లపూర్ పెట్రోలియం టెర్మినల్, జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ పార్క్ వరంగల్‌లో పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్ నిమ్స్ అభివృద్ధి, హాఫీజ్ పేట్, జోగులాంబ రైల్వే స్టేషన్ల అభివృద్ధి, వీటితో పాటు భవిష్యత్తులో వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, ఎయిర్‌పోర్టుల పనులు కూడా పూర్తి కానున్నాయని గంట రవికుమార్ తెలిపారు.
ఈ పర్యటనను విజయవంతం చేయడానికి బీజేపీ జిల్లా నాయకత్వం వివిధ మండలాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

# సీతారామాంజనేయ స్వామి వారి ఆలయ శంకుస్థాపన



పెద్దపల్లి జిల్లా : ఓదెల మండలం, జీలకుంట గ్రామంలోని నూతనంగా నిర్మించబోయే శ్రీశ్రీశ్రీ. సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం సుదర్శన యాగ మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు  చింతకుంట విజయరమణ రావు. అనంతరం పెద్దపల్లి మండలం,కనగర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన భూలక్ష్మి,మాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్టపన మహోత్సవంలో మరియు పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ముందుగా పలు గ్రామాల సర్పంచ్లు మరియు గ్రామ ప్రజలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు,ఉపసర్పంచ్లు , వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం




తొర్రూరు, :తొర్రూరు పట్టణ కేంద్రంలో హిందూ సమ్మేళన సమితి తొర్రూర్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రాత్రి హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గండిపేట మహాదేవ్ ధర్మ పీఠం గురూజీ సద్గురు మహాదేవ్ స్వామీజీ తమయొక్క విశిష్టమైన సందేశాన్ని పట్టణ ప్రజలకు అందించారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాంతానికి చెందిన పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు కుందూరు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు

# అడ్వకేట్స్ కి ఆరోగ్య బీమా కల్పించండి

**- న్యాయవాదులందరికీ బీమా ప్రయోజనాలు కల్పించాలి.**
**- సర్కారుకి తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ విజ్ఞప్తి.**




హైదరాబాద్ :  తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కోర్టులు, హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్స్ అందరికీ ఆరోగ్య బీమా పథకాన్ని కల్పించాలని, కొత్తగా ఎన్నికైన తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 2019 తర్వాత చేరి, ప్రస్తుతం ఈ పథకం పరిధిలోకి రాని వారితో సహా, న్యాయవాదులందరికీ ఆరోగ్య బీమా ప్రయోజనాలను అందించాలని కోరుతూ సంఘం నాయకులు న్యాయ కార్యదర్శి పాపిరెడ్డికి ఒక వినతిపత్రాన్ని ఆదివారం సమర్పించారు. పేదలు, అన్యాయానికి గురైన పక్షాలకు సేవ చేసే న్యాయ వ్యవస్థలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తారని గుర్తు చేశారు. అటువంటి న్యాయవాదులకు ఆరోగ్య భద్రత విషయంలో ప్రభుత్వం నుంచి ప్రత్యేక చొరవ అవసరమని గుర్తించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రాక్టీసు చేస్తున్న యువ న్యాయవాదులకు సంక్షేమ మద్దతు అవసరమని హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ బలంగా అభిప్రాయపడింది. ప్రాక్టీస్ ప్రారంభ సంవత్సరాల్లో జూనియర్ న్యాయవాదులకు మద్దతుగా స్టైఫండ్ ప్రవేశపెట్టాలని అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. దాంతోపాటు, తెలంగాణ హైకోర్టు అసోసియేషన్ కు రావలసిన పెండింగ్ గ్రాంట్లను వీలైనంత త్వరగా విడుదల చేయాలని అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, న్యాయవాద వృత్తికి సంక్షేమ ఆధారిత నిర్ణయాలు తీసుకుంటుందని అడ్వకేట్ అసోసియేషన్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, ఈ వినతిపత్రాన్ని తెలంగాణ లా సెక్రటరీ పాపిరెడ్డికి అందజేసిన వారిలో హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు డి.ఎల్. పాండు, కార్యదర్శులు పి. శ్రవణ్ కుమార్ గౌడ్, నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ముట్టుకుంటే మూడినట్లే

**- గతంలో ఈ పథకాన్ని ఎత్తివేయాలని ముగ్గురు సీఎంల యత్నం**
**- రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి కెసిఆర్ ల నుంచే కాలేదు**
**- విద్యార్థుల వద్ద పీజులు వసూలు చేసుకోవాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్ కు వెళ్లాలి**
**- జీవో నెం. 07 ను ఉపసంహరించుకోవాలి.. పాత పద్ధతి కొనసాగించాలి**
**- ఫీజు బకాయిలు రూ.8 వేల కోట్లు వెంటనే చెల్లించాలి**
**- సీఎం రేవంత్ రెడ్డికి బీసీ నేత ఎంపీ ఆర్ కృష్ణయ్య లేఖ**





హైదరాబాద్ : ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడినట్లేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. జీవో నెంబర్ 7 ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి బీసీ నేత ఆర్ కృష్ణయ్య బహిరంగ లేఖ రాశారు.
 ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జ్ ఒక తీర్పులో విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసుకోవాలని తీర్పు చెప్పింది. ఆ తరువాత అటు ప్రభుత్వం మంజూరు చేసిన తర్వాత వాపస్ ఇవ్వాలని తీర్పు చెప్పింది. కోర్టు తీర్పు ప్రకారం చాలా కాలేజీలు విద్యార్థులను పీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. పీజులు వసూలు చేస్తున్నారు. కోర్టు తీర్పు ప్రభావం వలన శ్రీ ఇందు కాలేజీ యాజమాన్యం ఒత్తిడి వలన ప్రణీత్ అనే బిటిక్ 3 సంవత్సరాల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నారు. ఇది పరిస్థితి అన్ని కాలేజీలలో ఉన్నది. ఇది యిలా యుండగా కేసు కోర్టులో నడుస్తుంది. ఇంకొకవైపు ప్రభుత్వం జీవో.నెం . 07ను ఏప్రిల్ 30న జారీ చేసింది. ఈ జీవో చూడడానికి బాగానే యుంది. కాని పేద వర్గాల చదువుకోకుండ చేస్తే కుట్ర ఇందులో యుంది. ఈ జీవో ప్రకారం ఫీజులు/స్కాలర్ షిప్ విద్యార్థుల ఖాతాలో వేయాలని యుంది. విద్యార్థుల ఖాతాలో పీజులు వేస్తే కాలేజి యాజమాన్యాలు అడ్మిషన్లు ఇవ్వడానికి కాలేజీ యాజమాన్యాలు ఎందుకు అంగీకరిస్తారు? వారి పీజులు ఎవరు చెల్లిస్తారు? ఇంకొక వైపు కాలేజి యాజమాన్యాలు విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేయరాదని అదేచించాడు. ఇది ఆచరణ సాధ్యామా! ఇది పరస్పర విరుద్ధంగా యుంది. కావున జీవో ను పూర్తిగా ఉపసంహరించుకోవాలి. గతంలో మాదిరిగానే ఈ స్కీమును అమలు చేయాలి. ఫీజులు కట్టి సోమతా ఉంటే ఈ స్కీమును ప్రభుత్వం ఎందుకు పడుతుంది. పైగా ఈ స్కీము పెట్టిన తర్వాత పెదవారు ఉన్నత విద్య సాంకేతిక విద్య చదువుకోవడానికి ముందుకు వస్తున్నారు. ఈ స్కీము పెట్టిన తర్వాత సమాజంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. కానీ అందుకు విరుద్ధంగా హైకోర్టు సింగిల్ బడ్డ ఇలా తీర్పు ఇవ్వడం అన్యాయం దీనితో పేద కులాల వారు చదువు కోవడం ఇబ్బందిగా తయారైంది. దీనితో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అడ్మిషన్లు సమయంలో కాలేజీలతో చదువుతున్నప్పుడు కాని లేదా కోర్సు పూర్తయిన తర్వాత టీ సి తీసి సమయంలో విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేయరాదని ప్రభుత్వం జీవో 18 మరియు 50 అలాగే ఇతర అనేక జీవో లతో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఉన్నవి. అఖిల భారత సాంకేతిక విజ్ఞాన సంస్థ, అలాగే యూజీసీ దేశాలు యున్నవి. సుప్రీంకోర్టు- హైకోర్టు ఉత్తర్వులు ఉన్నవి. ఫీజులు కట్టి సోమత లేని వారి కోసం పేదవారు చదువుకోవాలని ఉద్దేశంతో ఈ స్కీము పెట్టడం జరిగింది.కోర్టులో విద్యార్థుల వద్ద ఫీజులు వాసులు చేసుకోవాలని తీర్పు రాగానే, కాలేజి యాజమాన్యాలు ఫీజులు కట్టాలని విద్యార్థులను వేదిస్తున్నారు. పైగా విద్యార్థులు ఫీజులు కట్టి స్తోమత లేకనే ఈ స్కీమును పెట్టిందాం, దీనిపై ఆధారపడి ఉచిత విద్య లభిస్తుందని చదువుకోవడానికి లక్షలాది మంది ముందుకు వస్తున్నారు. ఈ స్కీము పెట్టిన తర్వాత సమాజంలో చాలా మార్పు వచ్చింది. గత 18 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ స్ర్కీము వలన రెండు తెలుగు రాష్ట్రాలలో 2కోట్ల కుటుంబాలు బాగుపడ్డాయి. గ్రామాలలో సర్వే చేస్తే 80 శాతం ఇళ్లలలో మగ పిల్లలు, ఆడపిల్లలు ఉన్నత విద్య చదివిన వారు చదువుతున్న వారు ఉన్నారు. ఇది సమాజంలో గొప్ప మార్పు తెచ్చింది. ఈ స్కీం పెట్టిన తర్వాత సమాజంలో విప్లమాత్మకమైన మార్పు వచ్చింది. ఈరోజు రోడ్లు వేసి దగ్గర, ఇండ్లు కట్టి దగ్గర మన లేబర్ వాడు దొరకడం లేదు. బీహార్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్గడ్, ఒరిస్సా, బీహార్ నుంచి వచ్చిన లేబర్ ను వచ్చి పనిచేస్తున్నారు. ఇది కండ్ల ముందు కనిపిస్తున్న సత్యం. ఈ పీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. పరీక్షా సమయంలో హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉన్నత చదువులు ఆపిస్తున్నారు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక పెళ్లలేకపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థుల వద్ద ఫీజుల వసూలు చేయరాదని కాలేజీలకు గట్టి ఆదేశాలు జారీ చేయాలి. హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పుపై ఫుల్ బెంచ్ కు అప్పీల్ చేయాలి. పెండింగు ఫీజుల బకాయిలు 8 వేల కోట్లు వెంటనే చెల్లించాలి. కొత్తగా జారీచేసిన జి వో నెం. 7ను ఉపసంహరించుకోవాలి అని కృష్ణయ్య సీఎం రేవంత్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# కరీంనగర్ కాల్పుల కేసు విచారణ వేగం పెంపు



కరీంనగర్,   :కరీంనగర్ లో సంచలనం సృష్టించిన కాల్పుల కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతమైంది. ఈ ఘటనలో ఐదుగురు నిందితులు పాల్గొన్నట్లు అధికారులు నిర్ధారించారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితులు దోపిడీ లక్ష్యంతో కాల్పులకు పాల్పడ్డారు. రెండు బైకులపై వచ్చిన ఐదుగురు ఘటన అనంతరం పరారయ్యారు. వీరంతా పాత నేరస్తులేనని పోలీసులు గుర్తించారు. నిందితుల కోసం ప్రత్యేకంగా 12 దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా గాలింపు చేపట్టారు. ఇదిలా ఉండగా, నిందితులు ఉపయోగించిన తుపాకీలు, బుల్లెట్లు డ్రైనేజీలో లభ్యమయ్యాయి. ఘటనాస్థలమైన జ్యువెలరీ షాప్‌లో కూడా కొన్ని బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించేందుకు పోలీసులు మరింత కట్టుదిట్టంగా
చర్యలు చేపడుతున్నారు.

# హన్మకొండలో ట్రాఫిక్ పోలీసుల సమయస్ఫూర్తి



**- విద్యార్థినికి అండగా నిలిచిన సిబ్బంది**

హనుమకొండ, :హన్మకొండ నక్కలగుట్టలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో (కేజీ బీవి) పరీక్ష రాయడానికి వచ్చిన ఒక విద్యార్థిని తన హాల్ టికెట్ పోగొట్టుకోవడంతో ఆందో ళనకు గురైంది. జనగామ జిల్లా ఒక గ్రామానికి చెందిన ఆమె పరిస్థితిని గమనించిన కాజీపేట ట్రాఫిక్ పెట్రోలింగ్ సిబ్బంది పిసి రాజేందర్ (1415), హెచ్‌జి సతీష్ (321) వెంటనే స్పందించారు. పరీక్షకు కేవలం 15 నిమిషాల సమయం మాత్రమే ఉండటంతో, మొబైల్ ద్వారా హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసి, సమీపంలోని జిరాక్స్ సెంటర్‌లో ప్రింట్ తీసి సకాలంలో విద్యార్థినికి అందజేశారు. వారి సమయస్ఫూర్తి వల్ల విద్యార్థిని ఏడాది కష్టం వృథా కాకుండా కాపాడబడింది. ఈ ఘటనపై స్థానికులు పోలీసుల మానవత్వాన్ని ప్రశంసించారు.

## మల్కాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




**చౌటుప్పల్, మే 03,;**దివ్యచక్ర చారిటబుల్ ట్రస్ట్ మరియు సప్తగిరి హాస్పిటల్, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో మల్కాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని గురుమాతా దివ్యశ్రీరమణ చక్రవర్తుల జ్యోతిష్య దైవజ్ఞు,రత్న జ్యోతిష్య బ్రహ్మజ్ఞాని, లక్ష్మీనారాయణ ఉపాసకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరం డా. శివ ప్రసాద్ జనరల్ సర్జన్ ఇఇ ఎన్ టి నిపుణుడు,డా. ప్రవీణ్ కుమార్ రెడ్డ ఆర్థోపెడిక్ నిపుణుడు,డా. రాజ ప్రసాద్ జనరల్ మెడిసిన్,డా. భాగ్య సింగ్ వీరి ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఉచితంగా క్రింది వైద్య సేవలు అందించబడ్డాయిసాధారణ వైద్య పరీక్షలు, ఇ ఎన్ టి చెక్-అప్ ,రక్త పరీక్షలు,షుగర్ పరీక్షలు,ఉచిత మందులు,అనంతరం గురుమాతా దివ్యశ్రీరమణ చక్రవర్తుల డాక్టర్లను గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు అని గ్రామ సర్పంచ్ గిర్కంటి నిరంజన్ గౌడ్ తెలిపారు

## ట్రైబల్ మ్యూజియం సందర్శించిన కేయూ ప్రొఫెసర్స్ బృందం...



**భద్రాద్రి కొత్తగూడెం :**భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో పొందుపరిచిన కళాఖండాలు చాలా అద్భుత ఉన్నాయని, గిరిజన అభివృద్ధి కొరకు పాటుపడడమే కాక వారి సంస్కృతిని ప్రతిబింబించేలా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ పిఓ బి. రాహుల్ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు మదర్ తెరిస్సా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం నాడు కాకతీయ యూనివర్సిటీ జంతు శాస్త్రం విభాగం ప్రొఫెసర్ నారాయణ, ప్రొఫెసర్ వెంకయ్య, బోటనీ విభాగము డాక్టర్ కరుణాకర్ రావు మరియు డాక్టర్ ఆశీర్వాదం మ్యూజియంను సందర్శించారు. మ్యూజియంలోని ఆదివాసీలకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలను మరియు కళాకృతులను పరిశీలించినారు. మారుమూల ఆదివాసి గిరిజనుల యొక్క పురాతన వస్తువులను సేకరించి ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు భావితరాలకు తెలిసే విధంగా మ్యూజియంలో పొందుపరచడం చాలా బాగుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆహార సేకరణకు ఉపయోగించే వస్తువులు మరియు నీళ్లకు ఉపయోగించే సొరకాయతో చేసినటువంటి సొరకాయ బుర్రలు బాగున్నాయని, ఆదివాసులు ఆధునిక పోకడలకు పోకుండా పర్యావరణాన్ని కాపాడే వస్తువులను నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని, ప్లాస్టిక్ వస్తువులను నిరోధించి పర్యావరణాన్ని కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇన్చార్జి వీరాస్వామి, సిబ్బంది మాధవి తదితరులు పాల్గొన్నారు.


## బీటీపీఎస్ యాజమాన్యం బూడిద, పొల్యూషన్ నివారణ చర్యలు చేపట్టాలి

**– సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం :** బి టి పి ఎస్ యాజమాన్యం బూడిద, పొల్యూషన్ నివారణ చర్యలు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి బీటీపీఎస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఒకపక్క పొల్యూషన్ తోటే ప్రజలు ఇబ్బంది పడుతుంటే, గాలి వీచినప్పుడల్లా బూడిద చెరువులోని బూడిద మొత్తం గ్రామాలను నింపుతుందన్నారు. ఇట్టి విషయాన్ని గతంలో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పుడు వాటర్ స్ప్రే చేసి బూడిద లేవకుండా గ్రామాలకు ఇబ్బంది లేకుండా చూస్తానని హామీ ఇచ్చినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదన్నారు. ఆదివారం వీచిన గాలులకు బూడిద మొత్తం గ్రామాలను కమ్మేసింది అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం దీనిపై దృష్టి పెట్టి బూడిద, పొల్యూషన్ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రజా ఆందోళన తప్పదన్నారు.

## పెండ్లి వేడుకల్లో బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ నాయకులు..



**గండిపేట్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదర్ షాకోట్, బండ్లగూడ, కిస్మత్పూర్, డివిజన్ల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పూలపల్లి కృష్ణారెడ్డి, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, తలారి ప్రేమ్ కుమార్, భోగాల శ్రీనివాస్, కాంతి కుమార్, వివాహ వేడుకల్లో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించి'శుభాకాంక్షలు తెలియజేశారు.

# షాద్ నగర్ తాలూకా ఉద్యోగ సంఘాల జె.ఎ.సి.కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది

- **జె.ఎ.సి చెర్మెన్ జక్కుల జె.శ్రీనివాస్ హెల్త్ ఎడ్యుకేటర్ టీఎన్జీవో ప్రెసిడెంట్**
- **సెక్రటరీ జనరల్ నాయిని నర్సింలుగౌడ్ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి**
- **వైస్ ఛైర్మన్ ఏ.శ్రీధర్ రెడ్డి పి ఆర్ టి యుప్రెసిడెంట్**
- **వి.తౌర్య టి జి యు ఎస్ జిల్లా ప్రెసిడెంట్**







**షాద్ నగర్ మే03:**షాద్ నగర్ తాలూకా అన్ని ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తాలూకాలోని అన్ని ఉద్యోగ సంఘాలు కలిసి కొత్త కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. భవిష్యత్తులో ఉద్యోగ ,ఉపాధ్యాయ,పెన్షనర్ల సంఘాల యొక్క సమస్యల పరిస్కారం కోసం ఉద్యోగస్తులకు ప్రభుత్వం నుండి రావలసిన బెన్ ఫీట్లని, ఉద్యోగస్తుల యొక్క హెల్త్ కార్డుల విషయంలో మరియు రిటైర్ అయిన వాళ్ళకి రావలసిన యొక్క బెనిఫిట్ ల గురించి , కొత్త పిఆర్సి గురించి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి ఒక దృఢమైన సంఘము ఉండాలని ఉద్దేశంతో, అన్ని సంఘాలు కలిసి చర్చించి షాద్నగర్ తాలూకా జేఏసీ చైర్ మెన్ గా జక్కుల శ్రీనివాస్ టీఎన్జీవో ప్రెసిడెంట్ ను అన్ని సంఘాలు కలసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జేఏసీ సెక్రటరీ జనరల్ గా నాయిని నర్సింలు గౌడ్ టి ఎస్ యూ టి ఎఫ్ జిల్లా కార్యదర్శి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ, వైస్ చైర్మన్ గా ఏ.శ్రీధర్ రెడ్డి పి.ఆర్.టి.యు ప్రెసిడెంట్ నీ , వి.వితౌర్య టి.జి.యు.ఎస్ ప్రెసిడెంట్ ని, వి.రామారావు రిటైర్ ఎమ్మార్వోను, రఘురాం వార్డెన్ నీ , పద్మ నళిని జి హెచ్ ఎమ్ ను మరియు విజయ ఐసిడిఎస్ సూపర్వైజర్ ని ఎన్నుకోవడం జరిగింది అని జె.శ్రీనివాసులు తెలియజేశారు. ట్రెజరర్ గా శ్రీహరి రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి ఎన్నుకోవడం జరిగింది. డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా ఆనంద్ సింగ్ డిప్యూటీ తాసిల్దార్ నీ, మహేష్ ఎస్ టి ఓ . ని, జె.లక్ష్మీదేవమ్మ టీచర్ నీ , సురేష్ రిటైర్ టీచర్ నీ , నాగేష్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కొత్తూరు వారిని ఎన్నుకోవడం జరిగిందని జె .శ్రీనివాసులు చెప్పారు. జే.ఏ.సీ కో చైర్మన్ గా బిజిలి.సత్యం టీచర్ ని, జి.శ్రీనివాసరాజు లైబ్రేరియన్ కొత్తూరు వారిని, నాజర్ అలీ టీచర్ ని, జనార్ధన్ రిటైర్ టీచర్ నీ, రమేష్ సీనియర్ అసిస్టెంట్ మునిసిపల్ ఆఫీస్ వారిని, కే వెంకటయ్య మరియు జె.సి వెంకటయ్య టీచర్లని, కృష్ణయ్య రిటైర్ టీచర్లని ఎన్నుకోవడం జరిగిందని జె .శ్రీనివాసులు చెప్పారు. మరియు సోషల్ మీడియా కన్వీనర్ గా ఏ.వినీత్ బాబు టీచర్ కేశంపేట వారిని, ఆర్గనైజ్ సెక్రెటరీలుగా సతీష్ కుమార్ వి.ఆర్.ఓ కేశంపేట వారిని, ఫరీద్ ఆఫీస్ సబార్డినేట్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ ని, అన్ని సంఘాలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని జె .శ్రీనివాసులు తెలియజేశారు. షాద్నగర్ తాలూకా జే.ఏ.సీ చైర్మన్ గా ఎన్నికైన తర్వాత జె.శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ అన్ని ఉద్యోగస్తుల సంఘాల వారిలో ఏ ఉద్యోగస్తులకు ప్రాబ్లం వచ్చిన, అన్ని సంఘాలు కలిసికట్టుగా ముందుకొచ్చి పని చేద్దామని, మన సమస్యలను పరిష్కరించుకోవడానికి, అందరము కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దామని. జే.ఏ.సీ చైర్మన్ గా ఏ ప్రాబ్లం వచ్చిన మన సంఘాల అందరికీ తెలియజేసినప్పుడు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని అన్ని సంఘాలను ఈ సందర్భంగా జె.శ్రీనివాసులు కోరడం జరుగుతుంది.

# ఏకలవ్యలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కుంజా నోక్షిత

- **గన్నవరంకు చెందిన నోక్షితకు ప్రత్యేక అభినందనలు**
- **చింతూరు ఐటీడీఏ పీవో శుభం నోఖ్వాల్**



**ఎటపాక , మే 03, :** ఇటీవల జరిగిన ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ 6వ తరగతి రాష్ట్ర స్థాయి ఎంట్రెన్స్ టెస్ట్ లో ప్రథమ ర్యాంక్ సాధించిన పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎటపాక మండల పరిధిలోని గన్నవరం గ్రామానికి చెందిన కుంజా నోక్షితను శనివారం నాడు చింతూరు ఐటిడిఏ పిఓ శుభం నోఖ్వాల్ ఐటీడీఏ కార్యాలయంలోని తన చాంబర్లో ప్రత్యేకంగా అభినందించారు. ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ నాయకులు మడివి నెహ్రూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక గన్నవరం కాలనీ ఎంపీపీ స్కూల్లో 5వ తరగతి చదువుతూ ఈ ఘనత సాధించిన చిన్నారిని పిఓ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ చదువులో ఇలాగే ఉన్నతంగా రాణించాలని, మున్ముందు కూడా ఇలానే మరెన్నో విజయాలతో గొప్ప స్థాయికి ఎదిగి దేశానికి మన ప్రాంతానికి, మీ తల్లిదండ్రులకు గొప్ప పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశీర్వదించారు. అలానే చిన్నారిని చదువులో ప్రోత్సాహిస్తున్న తల్లిదండ్రులైన కుంజా శ్రీనివాస్, సమ్మక్క దంపతులను సైతం పిఓ అభినందించారు. చిన్నారి చదువు పట్ల మీ ప్రోత్సాహం ఇలానే కొనసాగించాలని సూచించారు. ఎక్కడ చదివిస్తున్నారనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆదివాసి నాయకులు మడివి నెహ్రూ మాట్లాడుతూ మన ప్రాంతం నుండి ఈ చిన్నారి చదువులో గొప్ప విజయంతో తన ప్రతిభ చాటిందని మన ప్రాంతానికి ఆదర్శంగా, గర్వకారణంగా నిలిచిందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు నూప పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను అణచివేస్తున్న ప్రభుత్వాలు



**-సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండి వీరన్న**

**మరిపెడ :**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాల రాసు న్నాయని, వాటికి.పోరాడి. సాధించుకోవాలని సి ఐ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు దండి వీరన్న అన్నారు. ఆదివారం మరిపెడ మండ లంలోని ఉల్లెపల్లి లో భవన నిర్మాణం కార్మిక సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికా రంలోకి వచ్చినంక కార్మిక హక్కులను కాల రాస్తూ కార్మిక చట్టాలను రద్దు చేసిందని విమర్శి ంచారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ కిస్కురావడం వలన కోట్లాదిమంది కార్మికులకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విధానాలను కార్మి కులు ఐక్యంగా ఉండి పోరాడి సాధిం చుకోవాలన్నారు. అంతేగాక భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల నిధిని ఇతర సంస్థలకు దారి మళ్లించి కార్మికుల శ్రమలు ప్రభుత్వాలు. దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. సిఐటియు పోరాటాల వల్ల అనేక రకాలుగా కార్మిక సౌకర్యాల కోసం రావాల్సిన హక్కులను సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు జినక సైదులు, సీనియర్ నాయకులు నవిల నెంబర్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

**-నూతన కమిటీ ఎన్నిక**

మండలంలోని ఉల్లపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా సంద్ర బిక్షం కార్యదర్శిగా ఎర్ర నారాయణ కోశాధికారిగా ఉల్లోజు వేమన ఉపాధ్యక్షులుగా నవిలే రాంబాబు తదితరులు ఉన్నారు.

## దళితరత్న అవార్డు గ్రహీతకు శేఖర్ ముదిరాజ్ సన్మానం



**గండిపేట్:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ కిస్మత్పూర్ 122 డివిజన్‌లో దళితరత్న అవార్డు గ్రహీత శ్రీ కమె ్మట అంతయ్య ని కిస్మత్ పూర్ మాజీ ఉపస ర్పంచ్ రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ, కిస్మత్పూర్ ప్రాంతానికి చెందిన వ్యక్తికి దళితరత్న అవార్డు రావడం ఎంతో గర్వకారణమని, ఇది మొత్తం ప్రాంతానికి గౌరవాన్ని తీసుకొచ్చిందన్నారు. అంబేద్కర్ సంఘాల నిర్మాణానికి, మహనీయుల విగ్రహాల ప్రతిష్టాపనకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.
అంతయ్య సేవలను కొనియాడుతూ ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.
ఈ సన్మాన కార్యక్రమం ఉద్యోగుల సంఘం నాయకులు రాజు అధ్యక్షతన నిర్వహించబడగా, ఉత్సవ కమిటీ నిర్వాహకులు భగవాన్ దాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, అంతయ్య కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరానరసింహ , శంకర్ రావు, పోతురాజు, యాదయ్య, గంగని మహేందర్, సూర్యం , మాజీ కార్పొరేటర్ నిఖిల సంగారెడ్డి, మాజీ వార్డు సభ్యులు మన్నె సురేష్ ముదిరాజ్, ఏ. యాదగిరి గౌడ్, ఎలుగని ప్రవీణ్ గౌడ్, బీజేపీ నాయకులు వెంకటేష్, బస్తీవాసులు మనోజ్ కుమార్, రాములు, గోపి, అంతయ్య గారి శ్రీమతి లక్ష్మి, కుమారులు విగ్నేష్, విజయ్ కుమార్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు జగదీష్, విశ్రాంతి ఉద్యోగ నాయకులు సత్తయ్య గౌడ్ తదితరులు మరియు కిస్మత్పూర్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐపీఎల్ 2026లో అదరగొట్టిన యువకులు.



ఐపీఎల్ రెండు వేల ఇరవై ఆరు సీజన్ సరికొత్త ప్రతిభను వెలికితీస్తోంది. అద్భుతమైన ప్రదర్శనతో భారత జాతీయ జట్టు తలుపు తడుతున్న ఐదుగురు యువ ఆటగాళ్లు ఈ ఏడాదే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టే అవకాశం ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో వీరు సృష్టిస్తున్న విధ్వంసం సెలక్టర్లను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

1. వైభవ్ సూర్యవంశీ: చిన్న వయసులోనే సంచలనం: 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2026లో టీమ్ ఇండియాలోకి రావడం దాదాపు ఖాయమైంది. జూన్‌లో ఐర్లాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌కు ఇతడు ఎంపికయ్యే అవకాశం ఉంది. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ కుర్రాడు 8 మ్యాచ్‌ల్లోనే 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీలతో 357 పరుగులు చేశాడు. 234.86 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేసే దిశగా దూసుకుపోతున్నాడు.

1. వైభవ్ సూర్యవంశీ: చిన్న వయసులోనే సంచలనం: 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2026లో టీమ్ ఇండియాలోకి రావడం దాదాపు ఖాయమైంది. జూన్‌లో ఐర్లాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌కు ఇతడు ఎంపికయ్యే అవకాశం ఉంది. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ కుర్రాడు 8 మ్యాచ్‌ల్లోనే 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీలతో 357 పరుగులు చేశాడు. 234.86 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేసే దిశగా దూసుకుపోతున్నాడు.

2. ప్రియాంశ్ ఆర్య: సిక్సర్ల వీరుడు: పంజాబ్ కింగ్స్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న ప్రియాంశ్ ఆర్య తన దూకుడుతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ప్రస్తుత సీజన్‌లో 6 మ్యాచ్‌ల్లోనే 254 పరుగులు సాధించాడు. ముఖ్యంగా 249.02 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తుండటం ఇతని ప్రత్యేకత. ఇతని బ్యాటింగ్ తీరు చూస్తుంటే టీమ్ ఇండియా టీ20 జట్టులో చోటు తథ్యమనిపిస్తోంది.

2. ప్రియాంశ్ ఆర్య: సిక్సర్ల వీరుడు: పంజాబ్ కింగ్స్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న ప్రియాంశ్ ఆర్య తన దూకుడుతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ప్రస్తుత సీజన్‌లో 6 మ్యాచ్‌ల్లోనే 254 పరుగులు సాధించాడు. ముఖ్యంగా 249.02 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తుండటం ఇతని ప్రత్యేకత. ఇతని బ్యాటింగ్ తీరు చూస్తుంటే టీమ్ ఇండియా టీ20 జట్టులో చోటు తథ్యమనిపిస్తోంది.

3. ప్రభ్‌సిమ్రాన్ సింగ్: నిలకడైన ప్రదర్శన: పంజాబ్ కింగ్స్ వికెట్ కీపర్ బ్యాటర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ గత మూడేళ్లుగా నిలకడగా రాణిస్తున్నాడు. ఈ సీజన్‌లో 7 మ్యాచ్‌ల్లో 247 పరుగులు చేసి జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా అత్యధిక పరుగులు (1983) చేసిన రికార్డు ఇతని పేరిటే ఉంది. ఓపెనర్‌గా ఇతని

## బంగారం కొనాలనుకుంటున్నారా..?





బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. .ఆ తర్వాత క్రమంగా దిగివస్తున్నాయి.. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధంతో బంగారం, వెండి ధరలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగాయి. అయితే.. ఇటీవల ధరలు తగ్గుతూ వస్తున్నాయి. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. ఆదివారం (మే 3, 2026 ) ఉదయం ఆరు గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,50,930గా ఉంది.

22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ. 1,38,350 గా ఉంది.వెండి కిలో ధర రూ. 2,65,000 లు గా ఉంది.

అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..

హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,50,930, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,38,350 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,70,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర



రూ. 1,50,930, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ. 1,38,350 ఉంది. వెండి కిలో ధర రూ. 2,70,000 ఉందిఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 1,51,230, 22 క్యారెట్ల ధర రూ. 1,38,500 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,65,000 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 1,50,930, 22 క్యారెట్ల ధర రూ. 1,38,350 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,65,000 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 1,52,730, 22 క్యారెట్ల ధర రూ. 1,40,000 ఉంది. వెండి కిలో ధర రూ. 2,70,000 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,50,930, 22 క్యారెట్ల ధర రూ. 1,38,350 ఉంది. వెండి కిలో ధర రూ. 2,65,000 లుగా ఉంది.

కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.



## జర ఉంటే చచ్చిపోతుంటిని మామ.. వికెట్లకు కాకుండా బ్యాటర్ తలకు బంతి గురి పెట్టిన బౌలర్

: ఐపీఎల్ అంటేనే ఉత్కంఠకు కేరాఫ్ అడ్రస్. అందులోనూ దశాబ్దాల ప్రత్యర్థులు చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ తలపడుతున్నాయంటే ఆ మైదానంలో వాతావరణం ఎలా ఉంటుందో ఊహించవచ్చు. శనివారం చెపాక్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఒక విచిత్రమైన సంఘటన చోటుచేసుకుంది. ముంబై బ్యాటర్ తలకి బంతి బలంగా తగిలి పెను ప్రమాదం తృటిలో తప్పింది. అయితే ఈ సీరియస్ ఘటన చూసి వికెట్ కీపర్ సంజు శాంసన్ నవ్వు ఆపుకోలేకపోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేస్తోంది.

అసలేం జరిగిందంటే?ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్ 20వ ఓవర్ చివరి బంతి వద్ద ఈ డ్రామా జరిగింది. చెన్నై బౌలర్ అన్షుల్ కాంబోజ్ వేసిన బంతిని బ్యాటర్ కృష్ భగత్ సరిగ్గా షాట్ ఆడలేకపోయాడు. అయితే అది చివరి బంతి కావడంతో ఒక పరుగు కోసం బ్యాటర్లు ఇద్దరూ పరుగు లంకించుకున్నారు. వికెట్ కీపర్ సంజు శాంసన్ వెంటనే బంతిని అందుకొని బౌలర్ అన్షుల్ వైపు విసిరాడు. అన్షుల్ ఆ బంతిని అందుకుని నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న స్టంప్స్‌ను పడగొట్టేందుకు గట్టిగా విసిరాడు. సరిగ్గా అదే సమయంలో కృష్ భగత్ క్రీజులోకి పరుగెత్తుకుంటూ వస్తున్నాడు.తృటిలో తప్పిన ముప్పుఅన్షుల్ విసిరిన బంతి స్టంప్స్‌కు తగలకుండా కేవలం 2-3 మీటర్ల దూరం నుంచి కృష్ భగత్ తల వెనుక భాగానికి బలంగా తగిలింది. ఆ వేగానికి బంతి నేరుగా తగిలి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగేది. కానీ కృష్ హెల్మెట్ ధరించి ఉండటంతో పెను ముప్పు తప్పింది. బంతి హెల్మెట్‌కు తగలడంతో అతను సురక్షితంగా బయటపడ్డాడు. ఆ పరుగు కూడా పూర్తయ్యింది. అయితే ఈ దృశ్యాన్ని చూసిన సంజు శాంసన్ తన నవ్వును ఆపుకోలేకపోయాడు. మైదానంలోనే పడిపడి నవ్వడం కెమెరాల్లో రికార్డ్ అయ్యింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది.ఈ ఒక పరుగుతో ముంబై ఇండియన్స్ స్కోరు 159 పరుగులకు చేరుకుంది. నిజానికి ముంబై ఇన్నింగ్స్ మొదట్లో చాలా వేగంగా సాగింది. ఓపెనర్ రాయన్ రికల్టన్ (37), నమన్ ధీర్ (57) కలిసి 58 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్ కూడా కొన్ని మెరుపులు మెరిపించాడు. కానీ మధ్య ఓవర్లలో చెన్నై బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో రన్ రేట్ పడిపోయింది. ముఖ్యంగా కెప్టెన్ హార్దిక్ పాండ్యా 23 బంతుల్లో కేవలం 18 పరుగులు మాత్రమే చేయడంతో ముంబై భారీ స్కోరు సాధించలేకపోయింది.

బౌలర్ల ఆధిపత్యంచెన్నై బౌలర్లలో అన్షుల్ కాంబోజ్ అద్భుతంగా రాణించాడు. కేవలం 32 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. స్పిన్నర్ నూర్ అహ్మద్ కూడా 26 పరుగులకే 2 వికెట్లు తీసి ముంబైని దెబ్బతీశాడు. జేమీ ఓవర్టన్ తన వంంతి హెల్మెట్‌కు తగలడంతో అతను సురక్షితంగా బయటపడ్డాడు. ఆ పరుగు కూడా పూర్తయ్యింది. అయితే ఈ దృశ్యాన్ని చూసిన సంజు శాంసన్ తన నవ్వును ఆపుకోలేకపోయాడు. మైదానంలోనే పడిపడి నవ్వడం కెమెరాల్లో రికార్డ్ అయ్యింది. దీనికి సంబంధించిన వీడియోతుగా ఒక వికెట్ తీసి కట్టుదిట్టమైన స్పెల్ వేశాడు. ఫీల్డింగ్‌లో కూడా చెన్నై ఆటగాళ్లు చురుగ్గా కదిలారు. మొత్తానికి ఒకవైపు సీరియస్ మ్యాచ్ సాగుతుండగా, మరోవైపు ఈ ఫన్నీ అండ్ డేంజరస్ ఇన్సిడెంట్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది.

## ఇంటర్నెట్ వాడే వారికి షాకింగ్ న్యూస్ పెరగనున్న ధరలు




ఇంటర్నెట్ వినియోగంపై పన్ను విధించడం గురించిన చర్చలు మరోసారి తీవ్రమయ్యాయి. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఆదాయాన్ని పెంచుకోవడానికి అనేక దేశాల ప్రభుత్వాలు డిజిటల్ సేవలపై పన్ను విధించాలని యోచిస్తున్నాయి. ఇంటర్నెట్ లేదా డిజిటల్ సేవలపై అదనపు పన్నులు విధిస్తే, అది వినియోగదారులపై నేరుగా ప్రభావం చూపుతుంది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో వంటి వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌ల సబ్‌స్క్రిప్షన్‌లు మరింత ఖరీదైనవిగా మారవచ్చు. అంతేకాకుండా మొబైల్ డేటా, బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ ధరలపై కూడా ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అయితే, ప్రభుత్వాలు సాధారణ వినియోగదారులపై భారం పడకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాయని, తరచుగా పన్నులను పెద్ద టెక్ కంపెనీలపైనే కేంద్రీకరిస్తాయని నిపుణులు అంటున్నారు. అందువల్ల మొత్తం మీద ఇంటర్నెట్ మరింత ఖరీదైనదిగా మారుతుందా లేదా అనేది ప్రభుత్వ తుది విధానాలు, నిబంధనలపై ఆధారపడి ఉంటుంది.అయితే భారతదేశంలో మొబైల్ డేటా వినియోగంపై కొత్త పన్ను విధించే ప్రతిపాదనపై ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన టెలికాం రంగ సమీక్షా సమావేశంలో ఈ కీలక అంశం చర్చకు వచ్చింది. ఆర్థిక సంవత్సరం 2025లో దేశంలో దాదాపు 29 బిలియన్ జీబీ డేటా వినియోగం జరిగిందని డేటా గణాంకాలు చెబుతున్నాయి. ఒకవేళ ప్రతి జీబీపై రూ. 1 పన్ను విధించినట్లయితే ప్రభుత్వం దాదాపు రూ.న22,900 కోట్ల వేస్తున్నారు.ప్రస్తుతం మొబైల్ రీఛార్జిలపై 18% జీఎస్టీ అమలులో ఉంది. డేటా వినియోగంపై పన్ను విధిస్తే ఇది వినియోగదారులకు "రెట్టింపు దెబ్బ" అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పన్ను ప్రతిపాదన వెనుక రెండు ప్రధాన లక్ష్యాలు ఉన్నాయి: ఒకటి ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచడం, మరొకటి యువత, పిల్లలలో పెరుగుతున్న స్క్రీన్ అడిక్షన్ సమస్యను నియంత్రించడం. అయితే, డేటా వినియోగంపై పన్ను విధించడం సాంకేతికంగా పెద్ద సవాలు అని, దీనిని అమలు చేయడం కష్టమని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, స్టార్టప్‌లు కూడా దెబ్బతినే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (ఋూ)కు సెప్టెంబర్ 30 నాటికి ఈ అంశంపై పూర్తి నివేదిక సమర్పించమని ఆదేశాలు జారీ అయ్యాయి.

## రోహిత్, కోహ్లీలను వెనక్కి నెట్టేసిన జిగిరీ దోస్త్.



రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్ కేఎల్ రాహుల్ విశ్వరూపం ప్రదర్శించాడు. 226 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఏమాత్రం తడబడకుండా కేవలం 40 బంతుల్లోనే 75 పరుగులు సాధించాడు. తన ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలోనే ఆయన ఐపీఎల్ చరిత్రలో ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు.సిక్సర్ల వీరుడిగా సరికొత్త చరిత్ర.ఈ మ్యాచ్‌లో బాదిన 5 సిక్సర్ల ద్వారా కేఎల్ రాహుల్ ఐపీఎల్ చరిత్రలో ఓపెనర్‌గా 200 సిక్సర్ల మైలురాయిని అధిగమించాడు. ఈ ఘనత సాధించిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా ఆయన చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు భారత్ నుంచి మరే ఓపెనర్ కూడా ఈ ఫీట్ సాధించలేదు. అంతర్జాతీయ స్థాయిలో క్రిస్ గేల్ (326), డేవిడ్ వార్నర్ (210) మాత్రమే రాహుల్ కంటే ముందున్నాడు. ప్రస్తుతం 203 సిక్సర్లతో రాహుల్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.ఓపెనర్‌గా తిరుగులేని గణాంకాలు..భారత క్రికెట్‌లో అత్యంత నమ్మదగ్గ ఆటగాడిగా గుర్తింపు పొందిన రాహుల్, ఓపెనర్‌గా తనదైన ముద్ర వేశాడు. ఇప్పటివరకు ఐపీఎల్‌లో ఓపెనర్‌గా 112 మ్యాచ్‌లు ఆడి 50.1 సగటుతో 4851 పరుగులు సాధించాడు. ఇందులో 6 శతకాలు, 39 అర్ధ శతకాలు ఉండటం విశేషం. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ 192 సిక్సర్లతో రాహుల్ వెనుక ఉండగా, రోహిత్ శర్మ కనీసం మొదటి ఐదు స్థానాల్లో కూడా లేకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.2026 సీజన్‌లో పరుగుల వరద..

ప్రస్తుత సీజన్ ఆరంభంలో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమైనప్పటికీ, ఆ తర్వాత రాహుల్ తన ఫామ్‌ను అందిపుచ్చుకున్నాడు. ఢిల్లీ తరపున 9 ఇన్నింగ్స్‌ల్లో 185.83 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 433 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా పంజాబ్ కింగ్స్‌పై ఆయన చేసిన 152 పరుగుల నాటౌట్ ఇన్నింగ్స్ ఐపీఎల్ చరిత్రలోనే మూడవ అత్యధిక వ్యక్తిగత స్కోరుగా నిలిచింది. తన విలువేంటో మరోసారి నిరూపిస్తూ రాహుల్ పరుగుల యంత్రంలా దూసుకుపోతున్నాడు.

## అతి తక్కువ ధరలు భారత నుంచి చైనాకు ఆ వస్తువుల భారీ ఎగుమతి!

భారతదేశం నుంచి చైనాకు ఆయిల్‌మీల్ ఎగుమతులు ఈ ఆర్థిక సంవత్సరం తొలి 11 నెలల్లో గణనీయంగా పెరిగాయి. ఈ ఎగు మతులు గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 20 రెట్లకు పైగా పెరిగి సుమారు 7,79,000 టన్నులకు చేరుకున్నాయి. గత సంవత్సరం ఇదే కాలంలో కేవలం 38,240 టన్నులే ఎగుమతి కాగా, ఈసారి అది 7,79,016 టన్నులకు పెరిగింది. ఇందులో అధిక భాగం రేప్‌సీడ్ మీల్. తక్కువ ధరలే ఈ పెరుగుదలకు ప్రధాన కారణమని ఎస్ఈఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.వి. మెహతా తెలిపారు. భారతదేశంలో రేప్‌సీడ్ మీల్ ధర టన్నుకు సుమారు 225 డాలర్లు ఉండటం, ఐరోపాతో పోలిస్తే చౌకగా ఉండటంతో చైనా దిగుమతులు పెరిగాయి. 2025 మార్చిలో చైనా, కెనడా ఎలక్ట్రిక్ వాహనాలపై విధించిన పన్నుకు ప్రతిస్పందనగా, కెనడియన్ రేప్‌సీడ్ మీల్, నూనెపై 100 శాతం సుంకాన్ని విధించింది.




దీంతో కెనడియన్ సరుకులు ఖరీదైనవిగా మారడంతో, చైనా ప్రత్యామ్నాయంగా భారతదేశం వైపు మొగ్గు చూపింది. అయితే 2026 మార్చి 1 నుంచి డిసెంబర్ 31 వరకు చైనా ఈ 100 శాతం సుంకాన్ని ఎత్తివేయడంతో, భారత ఎగుమతిదారులకు మళ్లీ కెనడా నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. దిలా ఉండగా 2026 ఫిబ్రవరిలో భారతదేశపు మొత్తం ఆయిల్‌మీల్ ఎగుమతులు 22 శాతం తగ్గి సుమారు 25.7 లక్షల టన్నులకు పడిపోయాయి. మొత్తం 11 నెలల కాలంలో ఎగుమతులు 11 శాతం తగ్గి 34.93 మిలియన్ టన్నులకు చేరాయి. హోర్ముజ్ జలసంధి, ఎర్ర సముద్ర ప్రాంతాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతలు కూడా ఎగుమతులపై ప్రభావం చూపుతున్నాయి. భారతదేశం నుంచి దాదాపు 20 శాతం ఎగుమతులు పశ్చిమ ఆసియాకు, 15 శాతం ఐరోపాకు వెళుతుండటంతో, ఈ మార్గాల్లో రవాణా అంతరాయాలు పెరిగాయి. ఓడలు ఇప్పుడు కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గాన్ని ఉపయోగించాల్సి రావడంతో ప్రయాణ సమయం 10--15 రోజులు పెరుగుతోంది. దీనివల్ల రవాణా ఖర్చులు పెరగడం, కంటైనర్ కొరత వంటి సమస్యలు తీవ్రతరమవుతున్నాయి.



# ఆ సినిమా తీసి తప్పు చేశాను.

ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు మరోసారి వైరలవుతున్నాయి. అందులో తన సినిమా ప్రస్థానం, చిత్రాల పట్ల తన ఆలోచనలపై కీలక విషయాలు వెల్లడించారు. ముఖ్యంగా లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ చిత్రంపై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. లీడర్ తర్వాత వచ్చిన లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, అనామిక చిత్రాల పట్ల ఆయన జడ్జిమెంట్‌పై వచ్చిన విమర్శలను శేఖర్ కమ్ముల తోసిపుచ్చారు. తాను ఒక కథకుడు, చిత్రనిర్మాతగా ఎప్పటికీ తన అంతరాత్మ ప్రబోధం మేరకే సినిమాలు చేస్తానని స్పష్టం చేశారు. కేవలం ఆర్థిక లాభాల కోసమో, ఈఎంఐలు కట్టడానికో సినిమాలు తీయనని చెప్పారులైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ ఒక పొరపాటు అని అంగీకరించినప్పటికీ, అది తన జడ్జిమెంట్ లోపం కాదని, సినిమా నిర్మాణం అనేది కేవలం ఒక నిర్ణయం కాదని వివరించారు. కొంత గందరగోళం ఉన్నప్పుడు అటువంటి చిత్రాలు వస్తాయని పేర్కొన్నారు. అనామిక చిత్రం విషయానికి వస్తే, నిర్భయ ఘటనతో మహిళా సమస్యలపై తాను ప్రేరణ పొంది, ఆ చిత్రానికి శ్రీకారం చుట్టానని ఫుల్ ఒక పొరపాటు అని అంగీకరించినప్పటికీ, అది తన జడ్జిమెంట్ లోపం కాదని, సినిమా నిర్మాణం అనేది కేవలం ఒక నిర్ణయం కాదని వివరించారు. కొంత గందరగోళం ఉన్నప్పుడు అటువంటి చిత్రాలు వస్తాయని పేర్కొన్నారు. అనామిక చిత్రం విషయానికి వస్తే, నిర్భయ ఘటనతో మహిళా సమస్యలపై తాను ప్రేరణ పొంది, ఆ చిత్రానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. తెలుంచగలనని, ఆనంద్, గోదావరి, హ్యాపీ డేస్ వంటి చిత్రాలు అందుకు నిదర్శనమని అన్నారు. ప్రతి ఒక్కరూ తనను లవర్ బాయ్ దర్శకుడని పిలవడం ఇష్టం లేకపోయినా, ఈ ఫిదా కథ తనక ఉన్నాయని తెలిపారు.

శేఖర్ కమ్ముల తన తదుపరి చిత్రం ఫిదాపై పూర్తి నమ్మకంబాయిబాగా నచ్చిందని శేఖర్ కమ్ముల వెల్లడించారు. అయితే, డేట్స్ సమస్యల కారణంగా, ఎక్కువ కాలం వేచి ఉండాల్సి విజయం, బడ్జెట్, జానర్ వంటి అనేక అంశాలు వారి నిర్ణయాలపై ప్రభావం చూపుతాయని శేఖర్ కమ్ముల పేర్కొన్నారు. గతంలో సమంత-మహేష్ బాబు బ్యాక్‌గ్రౌండ్‌పై తాను చేసిన వ్యాఖ్యల కారణంగా మహేష్ బాబును కలిసేటప్పుడు కొంత భయపడ్డానని, అయితే మహేష్ బాబు చాలా కూల్‌గా, దాన్ని పెద్ద విషయంగా భావించకుండా తనను స్వాగతించారని ఆయన గుర్తు చేసుకున్నారు.తన జానర్‌కు చెందిన సినిమాలను ఒక స్టార్ అంగీకరించడం పెద్ద విషయం అని, మహేష్ బాబు నిర్ణయాన్ని చెప్పుకొచ్చారు. లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సినిమా 2012లో విడుదలైంది. 'హ్యాపీ డేస్' వంటి భారీ విజయం తర్వాత వచ్చిన సినిమా కావడంతో ఈ మూవీపై మంచి అంచనాలు ఉండేవి. కానీ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఇందులో అమల, శ్రియా కీలకపాత్రలు పోషించగా.. కొత్త తరం తారలతో తెరకెక్కించారు. . దాదాపు లక్ష మందిని స్క్రీనింగ్ చేసి కొత్తవారిని ఎంపిక చేయడం ఒక పెద్ద సవాల్ అని ఆయన వెల్లడించారు. ఈ సినిమా ఆశించిన స్థాయిలో కమర్షియల్ విజయం సాధించలేదని ఆయన నిజాయితీగా ఒప్పుకున్నారు.



బిగ్‌బాస్ ఫేమ్ నైనిక ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తిపరమైన ప్రయాణం గురించి కీలక విషయాలను పంచుకున్నారు. హైదరాబాద్‌లో లగ్జరీ సెలూన్ ఏర్పాటు, సినీ పరిశ్రమలో ఆమె ఎదుర్కొన్న అనుభవాలు, భవిష్యత్ ఆకాంక్షలు ఈ చర్చలో ప్రధానాంశాలుగా నిలిచాయి. నైనిక హైదరాబాద్‌లో ఒక సెలూన్‌ను ప్రారంభించడం వెనుక తన తల్లి ప్రేరణ ఉందని తెలిపింది. తాను హైదరాబాద్‌కు షిఫ్ట్ అయినప్పుడు తన తల్లి కూడా తనతో ఉండాలని అనుకున్నారని, ఆర్థికంగా నిలబడటం కోసం తన తల్లికి కూడా ఒక పని అవసరమని భావించి ఈ ఆలోచనకు శ్రీకారం చుట్టారని నైనిక తెలిపారు. ఒక ఫ్రాంచైజీ కోసం దరఖాస్తు చేయగా, అనుకోకుండా తాను హైదరాబాద్‌కు మారిన సమయంలోనే అది ఆమోదం పొందిందని వివరించారు.ఈ సెలూన్ ఏర్పాటుకు సుమారు 70-80 లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టారని, ఈ మొత్తం కోసం తన తల్లి ఒడిశాలో ఉన్న ఇంటిని అమ్మి సహాయం చేశారని ఆమె పేర్కొన్నారు. ఇది తమకు చాలా పెద్ద విషయం అని, హైదరాబాద్‌లో లగ్జరీ సెలూన్ తెరవడం సవాలుతో కూడుకున్నదని నైనిక అన్నారు. ప్రస్తుత వ్యాపారంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, హైదరాబాద్ తనకు మంచి మద్దతు ఇస్తుందని, భవిష్యత్తులో 3 దీఎఖ ఫ్లాట్ కొనుగోలు చేయాలని తెలిపింది. నైనిక సినీ రంగంలో అవకాశాల గురించి మాట్లాడుతూ, క్లీన్ ప్రాజెక్టులు తనకు రాలేదని వెల్లడించారు.ఈ సెలూన్ ఏర్పాటుకు సుమారు 70-80 లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టారని, ఈ మొత్తం కోసం తన తల్లి ఒడిశాలో ఉన్న ఇంటిని అమ్మి సహాయం చేశారని ఆమె పేర్కొన్నారు. ఇది తమకు చాలా పెద్ద విషయం అని, హైదరాబాద్‌లో లగ్జరీ సెలూన్ తెరవడం సవాలుతో కూడుకున్నదని నైనిక అన్నారు. ప్రస్తుత వ్యాపారంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, హైదరాబాద్ తనకు మంచి మద్దతు ఇస్తుందని, భవిష్యత్తులో 3 దీఎఖ ఫ్లాట్ కొనుగోలు చేయాలని తెలిపింది. నైనిక సినీ రంగంలో అవకాశాల గురించి మాట్లాడుతూ, క్లీన్ ప్రాజెక్టులు తనకు రాలేదని వెల్లడించారు.కొన్ని నిర్మాణ సంస్థలు నేరుగా కాకపోయినా, కాస్టింగ్ చూసుకునే వ్యక్తుల ద్వారా "కాంప్రమైజ్" కావడానికి సిద్ధమా అనే ఆప్షన్‌ను వాట్స్ అప్ సందేశాల ద్వారా పంపేవారని తెలిపారు. రెడీ టు కాంప్రమైజ్, ఎస్ ఆర్ నో వంటి ప్రశ్నలు చాలా సాధారణం అయిపోయాయని, ఇది తమకు షాకింగ్‌గా అనిపించినా, వాటిని విస్మరించి "క్లీన్ ప్రతద్వారా "కాంప్రమైజ్" కావడానికి సిద్ధమా అనే ఆప్షన్‌ను వాట్స్ అప్ సందేశాల ద్వారా పంపేవారని తెలిపారు. రెడీ టు కాంప్రమైజ్, ఎస్ ఆర్ నో వంటి ప్రశ్నలు చాలా సాధారణం అయిపోయాయని, ఇది తమకు షాకింగ్‌గా అనిపించినా, వాటిని విస్మరించి "క్లీన్ ప్రాజెక్టులు" కోసం ఎదురు చూస్తున్నానని నైనిక స్పష్టం చేశారు. సినిమాను సీరియస్‌గా తీసుకునే నిజమైన, ప్రొఫెషనల్ నిర్మాణ సంస్థలు మాత్రమే "క్లీన్" ప్రాజెక్టులను అందిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు.

# హీరోల్లో ఆయనంటే హ్యూజ్ క్రష్



# అసలు ఎవరీ మంగ్లీ.. ఆమె బ్యాగ్రౌండ్ ఏంటి

ప్రముఖ గాయని మంగ్లీ.. ఈ పేరు వినగానే ఉత్సాహభరితమైన పల్లె పాటలు గుర్తుకొస్తాయి. తాండలో పుట్టి, కష్టాలతో ఎదిగి, ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గాయని మంగ్లీ ప్రస్థానం నిజంగా స్ఫూర్తిదాయకం. మంగ్లీ అసలు పేరు సత్యవతి రాథోడ్. అనంతపురం జిల్లాలోని గుత్తి మండలం బచ్చినేపల్లి తాండలో ఒక నిరుపేద బంజార కుటుంబంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే సంగీతంపై ఆసక్తి పెంచుకున్న ఆమె, ప్రాథమిక విద్యను తన తాండలోనే ఐదవ తరగతి వరకు పూర్తి చేశారు. ఆ తర్వాత ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు బాలికల ఉన్నత పాఠశాలలో చదివారు. ఈ సమయంలోనే ఆమె ప్రతిభను గుర్తించిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందించింది.ఆర్థిక సహాయంతో మంగ్లీ తిరుపతిలో కర్ణాటక సంగీతాన్ని అభ్యసించారు. పదవ తరగతి సంగీతంపై పట్టు సాధించాలనే లక్ష్యంతో, తిరుపతిలోని సంగీత విద్యాలయంలో కూడా లోతైన శిక్షణ పొందారు. ఈ దశలోనే ఆమె గాత్రం మరింత మెరుగుపడింది. మంగ్లీ ప్రస్థానంలో కీలక మలుపు "తీన్మార్" ఫోక్ ప్రోగ్రామ్. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఆమె టీవీ ప్రేక్షకులకు సుపరిచితమయ్యారు. పల్లె పాటలకు కొత్త ఉత్సాహాన్ని జోడిస్తూ, ఆమె గాత్రం త్వరగానే ప్రజల్లోకి వెళ్లింది. జానపద గీతాలతో ప్రారంభమైన ఆమె ప్రయాణం.. తర్వాత సినీ రంగంలోకి దారి తీసింది. పండుగ పాటలు, బతుకమ్మ గీతాలు, భక్తి గీతాలతో మంగ్లీ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఆమె పాడిన పాటలు యూట్యూబ్ వంటి డిజిటల్ వేదికలపై కోట్ల వ్యూస్ సాధించి, ఆమెను మరింత ప్రజాదరణ పొందేలా చేశాయి.

# జయం సినిమాకు నాకు ఇచ్చిన రెమ్యునరేషన్ అంతే




నటుడు గోపీచంద్ సినిమాలకు ఉండే ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. తొలి వలపు సినిమాతో హీరోగా పరిచయమైన ఆయన.. ఆతర్వాత విలన్ పాత్రలలోనూ కనిపించారు. సూపర్ హిట్ జయం సినిమాతోపాటు నిజం చిత్రంలోనూ విలన్ పాత్రలో కనిపించి అందరిని ఆశ్చర్యపరిచారు. ఆ తర్వత యజ్ఞం మూవీతో హీరోగా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఈ సినిమా తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఇప్పటికీ హీరోగా వరుస సినిమాలతో అలరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలి నాళ్ళ అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా, ఆయన సినీ ప్రస్థానంలో తన తొలి చిత్రమైన జయం కోసం అందుకున్న పారితోషికం గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. జయం సినిమాకు గాను తనకు 11,000 రూపాయలు రెమ్యూనరేషన్ లభించిందని గోపీచంద్ పేర్కొన్నారు.ఈ మొత్తం గురించి ప్రస్తావించినప్పుడు, మొదట తనకు 11,000 రూపాయలు ఎందుకో అర్థం కాలేదని, ఏం చేయాలో తెలియలేదని అన్నారు. అయితే, తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని హీరో గోపిచంద్. మొదట్లో విలన్ పాత్రలతో అదరగొట్టిన ఆయన.. ప్రస్తుతం హీరోగా తనదైన ముద్ర వేశారు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టూ బ్యక్ చిత్రాలతో అలరిస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో జయం సినిమాకు తన పారితోషికం గురించి వెల్లడించారు. ఆ మొత్తాన్ని ఎలా ఖర్చు చేశాను అనే విషయాన్ని వెల్లడించారు.అది దర్శకుడు తేజ అదృష్ట సంఖ్య కావడంతో ఆ పారితోషికం లభించిందని తర్వాత తెలిసిందని గోపీచంద్ వివరించారు. అప్పుడు ఆ పక్కన ఇంకో సున్నా ఉండొచ్చు కదా అనిపించిందని సరదాగా గుర్తు చేసుకున్నారు. తన మొదటి సంపాదన కాబట్టి, ఆ డబ్బును తీసుకువెళ్లి ఇంట్లో జాగ్రత్తగా పెట్టుకున్నానని ఆయన తెలిపారు.డైరెక్టర్ తేజ దర్శకత్వంలో 2002లో విడుదలైన 'జయం' సినిమా టాలీవుడ్‌లో ఒక సంచలనం. ఈ సినిమాతోనే నితిన్ హీరోగా పరిచయం కాగా, గోపిచంద్ విలన్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఈ సినిమాలో గోపిచంద్ పోషించిన 'రఘు' పాత్ర ఆయన కెరీర్‌ను మలుపు తిప్పింది. అంతకుముందు 'తొలివలపు' సినిమాతో హీరోగా పరిచయమైనా అది ఆశించిన విజయం సాధించలేదు. దీంతో దర్శకుడు తేజ అడిగిన వెంటనే, రెమ్యునరేషన్ గురించి పెద్దగా ఆలోచించకుండా గోపిచంద్ ఈ ప్రాజెక్ట్‌కు సైన్ చేశారు. డబ్బు కంటే కూడా ఆ పాత్ర తెచ్చిన గుర్తింపే ఆయనకు పెద్ద ఆస్తిగా మారింది.

# ఆ సినిమాకు అప్పుడే 4 కోట్ల కలెక్షన్స్



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు దర్శకుడు కె. రాఘవేంద్ర రావు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌లో అత్యంత కీలకమైన అడవి రాముడు చిత్రం గురించి, ఆనాటి సినీ వాతావరణం గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. జ్యోతి వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రాల తర్వాత, మాస్ కమర్షియల్ చిత్రం తీయాలనే ఆలోచనతో అడవి రాముడు వైపు మొగ్గు చూపినట్లు తెలిపారు. ఆ సినిమా అప్పట్లో వివరించారు. ఎన్టీఆర్ వంటి లెజెండరీ నటుడిని ఒక మాస్ పాత్రలో చూపించడానికి తానెలా ఆలోచించాడో రాఘవేంద్ర రావు వివరించారు. ఎన్టీఆర్ కనిపించగానే పూలు, హారతులు వేసే అభిమానుల మధ్య, ఏనుగుపై వస్తే ఎలా ఉంటుందనే ఆలోచనతో గజారోహణ సన్నివేశం రూపుదిద్దుకుందని చెప్పారు.అటవీ అధికారిగా కాకుండా, మొదట సాధారణ మనిషిగా వచ్చి అడవిలోని గిరిజనులతో కలిసి వారి గొప్పదనాన్ని తెలుసుకునే పాత్రను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. "కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు" అనే పాట సృష్టించి, తద్వారా గిరిజనుల ఆత్మవిశ్వాసాన్ని

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888